ಗ್ರಂಥಾಲಯ ವರ್ಷ 1972



D20
ORA

world book fair
international book year

C

AOVA10333 138

గ్రంథాలయ దర్శిని

1972

5 వ, సంవత్సర ప్రచురణ

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11378

సంపాదకుడు

వెలగా వెంకటప్పయ్య

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11378

ప్రచురణ

గ్రంథాలయ ధర్మనిధి

25-10-23 ఎన్ ఆర్ పేట, ఏలూరు-3

GRANTHALAYA DARSINI 1972
Library Directory and Year Book in Telugu

020
GRD

Editor
VELAGA VENKATAPPAIAH


Mg Editor
M RAJENDRA

MEMORIAL
LIBRARY

For Copies
SANCHALANA SAHITI
23B-4-63 R R Pet, Eluru - 2

Price : Rs 5
January 1972
Manjuvani Press, Eluru - 1

3



శ్రీ ఎ మ ద న్ మో హ న్

పౌర గ్రంథాలయ శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

మనవి

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ చట్టం అమలులోకి వచ్చాక గ్రంథాలయోద్యమంలో నూతనశకం ఏర్పడింది. గ్రంథాలయాల సంఖ్యలో అభివృద్ధిలో పెరుగుదల గణనీయంగా ఉంది. గ్రంథాలయ వికాసానికి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమ కార్యకర్తలు అనేక విధాల కృషి చేస్తున్నారు. ఇదేవిధంగా అనేక సభలు, సమావేశాలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రణాళికలు తయారుచేస్తున్నారు. భారతదేశంలో యితర ప్రాంతాలలోకూడ నింతవరకు కృషి జరుగుతోంది. కాని యీ కృషి వివరాలు అందరికీ తెలియడంలేదు. తెలియజేయడానికి ఉన్న సాధనాలుగూడ సంతృప్తికరంగా లేవు. ఈలోపాన్ని తీర్చడానికి యీ "గ్రంథాలయ దర్శిని" లో నింతవరకు ప్రయత్నించబడింది.

ఈ దర్శిని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం, దాని ప్రగతి, గ్రంథాలయ సంఘాల పాత్ర, గ్రంథాలయ శిక్షణ, వయోజన విద్య, ప్రణాళికలు, తెలుగు పుస్తకాల ప్రచురణ మొదలయిన విషయాలు ఆంధ్రప్రదేశ్ కు సంబంధించినంతవరకు ఉన్నాయి. గ్రంథాలయాల అభివృద్ధి 1970-71 ఆర్థిక సంవత్సరానికి సంబంధించినది మాత్రం యిందు వివరించబడినది. ఉద్యోగులు, ఉద్యోగాల వివరాలు 1972 జనవరిలో లభ్యమవుతున్నవి మాత్రం వివరించబడినవి. 1971 జనవరినుంచి డిశంబరు వరకు అచ్చయిన గ్రంథాల వివరాలు ఆంధ్ర గ్రంథ సూచి 1972 పేర ప్రచురింపబడ్డాయి.

ఈ దర్శిని ప్రస్తుతం పౌర గ్రంథాలయాలకు మాత్రం పరిమితం చేయబడింది. దీనిని ముందు ముందు విద్యాలయ, ప్రత్యేక గ్రంథాలయాలకుకూడ విస్తరించే ఆలోచన ఉంది. గ్రంథాలయాల పరంగా యిలాటి దర్శిని ప్రచురణ భారతీయ భాషలలో తొలి ప్రయత్నం. దీని విధాన నిర్ణయంలో సమాచార సేకరణలో ఏవైన లోపాలు జరిగినవేమో చెప్పలేం. అలాటివి ఏవైనా ఉన్నట్లయితే వాటిని తెలియపరచిన మలి సంవత్సరంలో సవరించుకొనగలం. ఇందు అదనంగా చేర్చవలసిన విషయాలనుగూడ తెలియపరచిన కృతజ్ఞతతో స్వీకరించగలం.

ఈ దర్శిని రూపొందించడంలో గ్రంథాలయోద్యమ అభిమానులు ఉద్యమ కార్యకర్తలు ఎంతో సహకరించారు. దర్శిని తయారీపై అనుభవమున్న ప్రజ్ఞావంతులు ఎం వి ఆర్ రావు, బి సుబ్బరాయన్ గారలు ఎంతో చేయూతనిచ్చారు. ఈ దర్శినికి సమాచారం అందజేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయ శాఖవారు ఎంతగానో సహకరించారు. వారికి హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు.

ఈ దర్శిని ఏటేటా జనవరి మాసంలో ప్రచురించాలనే సంకల్పంతో ఉన్నాం. ఇందుకు సోదర గ్రంథాలయ పాలకులు, ఉద్యమ అభిమానులు సర్వవిధాల సహకరిస్తారనీ, ఆదరిస్తారనీ, దీనిని మెరుగు పరచడానికి, మరింత ఉపయోగవంతం చేయడానికి తోడ్పడతారని ఆశిస్తాం.

సెలవు

సంక్రాంతి
1972

గ్రంథాలయ సేవలో
మీ
సంపాదకుడు

విషయసూచిక


1	ఆంధ్రప్రదేశ్ ముందంజ	17
2	మన గ్రంథాలయ విధానం	24
3	మన గ్రంథాలయ ప్రగతి	32బి
4	గ్రంథాలయ సంఘాలు : సదస్సులు	59
5	గ్రంథాలయ శిక్షణ : సాహిత్యం	83
6	పుస్తకాల, ప్రచురణ	89
7	అభిసందనలు	101
8	శ్రద్ధాంజలి	105
9	ముఖ్య అంశాలు	109
10	ఉద్యోగులు : ఉద్యోగాలు	115
11	గ్రంథాలయ సమాచారం	121
12	ఆంధ్ర గ్రంథసూచి 1971	135
13	మరికొన్ని విషయాలు	169

గ్రంథాలయ దర్శిని
1972

జనవరి 31	ఫిబ్రవరి 29	మార్చి 31	ఏప్రిల్ 30	మే 31	జూన్ 30		జూలై 31	ఆగష్టు 31	సెప్టెంబర్ 30	అక్టోబర్ 31	నవంబర్ 30	డిసెంబర్ 31
శ	మం	బు	శ	సో	గు	1	శ	మం	శు	ఆ	బు	శు
ఆ	బు	గు	ఆ	మం	శు	2	ఆ	బు	శ	సో	గు	శ
సో	గు	శు	సో	బు	శ	3	సో	గు	ఆ	మం	శు	ఆ
మం	శు	శ	మం	గు	ఆ	4	మం	శు	సో	బు	శ	సో
బు	శ	ఆ	బు	శు	సో	5	బు	శ	మం	గు	ఆ	మం
గు	ఆ	సో	గు	శ	మం	6	గు	ఆ	బు	శు	సో	బు
శు	సో	మం	శు	ఆ	బు	7	శు	సో	గు	శ	మం	గు
						8						
						9						
						10						
						11						
						12						
						13						
						14						
						15						
						16						
						17						
						18						
						19						
						20						
						21						
						22						
						23						
						24						
						25						
						26						
						27						
						28						
						29						
						30						
						31						

కూర్పు : (శ్రీ) ఎ రాజయ్య - గ్రంథపాలకుడు, శాఖాగ్రంథాలయం, ఎల్లారెడ్డి. (నిజామాబాదు జిల్లా)

అంతర్జాతీయ గ్రంథ సంవత్సరం



మానవులలో నవచైతన్యం కలిగించడానికి, నవోత్సాహం పెంపొందించడానికి పుస్తకాలను మించిన సాధనాలు మరిలేవు. మానవులు విజ్ఞాన వంతులు కావడానికి, నవసమాజ నిర్మాణానికి గ్రంథాలే కారణ భూతాలని చరిత్ర ఋజువు చేస్తూంది. ముఖ్యంగా యిటీవలి కాలంలో జనాభా పెరుగుదల, విద్యావకాశాల పెంపుదల, పారిశ్రామికీకరణం వల్ల వచ్చిన తీరిక, గ్రంథాలయాల స్థాపనతో పుస్తకాల గిరాకి పెరిగింది. అంతేగాక రేడియో, టెలివిజన్, సినిమా మొదలైనవి పుస్తకాల వినియోగాన్ని మరింతగా యినుమడింప జేశాయి. ఇది సర్వసమగ్రంగాదు. సర్వమానవ ప్రగతికి యీ రంగంలో యింకా ఎంతో కృషి జరగవలసి ఉంది.

సమాజంలో పుస్తకాలు నిర్వహించవలసిన పాత్రను విస్పష్టం చేసేందుకు యునెస్కో పూనుకొంది. యునెస్కో 16 వ సమావేశంలో 1972 ను అంతర్జాతీయ గ్రంథ సంవత్సరంగా జరపాలని నిర్ణయించింది.

ప్రపంచ వ్యాప్తంగా దీన్ని ప్రచారం చేయడానికి ఫూనుకుంది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో ప్రాంతీయ సమావేశాలు జరిపి పుస్తకాల ప్రచురణకు, వినియోగాన్ని ప్రోత్సహించడానికి నిర్ణయించింది. ప్రపంచ వ్యాప్తంగాగల ప్రభుత్వ, ప్రభుత్వేతర సంఘాల సహకారాన్ని అర్థిస్తున్నది.

ఆశయాలు :

ఈ పుస్తక సంవత్సరం జరపడంలో యీ దిగువ ఆశయాలను దృష్టిలో పెట్టుకొన్నది. ఇవి ఒకదాని కొకటి పరస్పర సంబంధం కలవి.

1 రచయితలను ప్రోత్సహించుట. అనువాదాలను అభివృద్ధి పరచుట. కాపీరైట్ హక్కులను పరిరక్షించుట.

2 అభివృద్ధి పొందిన దేశాలతోసహా పుస్తకాల ప్రచురణ, విడుదలను ప్రోత్సహించుట. పుస్తకాల రంగంలో శిక్షణ తరగతులు నిర్వహించుట. గ్రంథాలయాలను అభివృద్ధి పరచుట. గ్రంథసూచులు తయారు చేయించుట. కొత్తగా అక్షరాస్యులకు గ్రంథాల ప్రచురణ. అభివృద్ధి పొందుచున్న దేశాలకు తగినంత కాగితం యితర పరికరాలు తయారు చేయుట.

3 చదివే అలవాటు పెంపొందించుట. జాతీయ స్థాయిలో శాలసాహిత్యాన్ని ప్రోత్సహించుట. పాఠశాల గ్రంథాలయాలకు, సంస్కృతీ కేంద్రాలకు వనరులను, కార్యకలాపాలను పెంచుట. పఠనావకాశాలకు పరిశీలించుట.

4 విద్యాప్రచారంలో, అంతర్జాతీయ అవగాహనలో, శాంతి సహకారాలలో పుస్తకాల ప్రయోజనాలను పెంపొందించుట. సాధ్య

మైసంతవరకు ఉచితంగా పుస్తకాలు, వాటిని తయారు చేయడానికి ముడి సరకులు సరళమైన రీతిలో అందజేయుట. జానపద సాహిత్యాన్ని ప్రచురించుట. శాస్త్ర సాంకేతిక విషయాలు, రిఫరెన్స్ గ్రంథాలను ప్రోత్సహించుట. అందరికీ అందుబాటులో ఉండేట్లుగా చేయుట.

మొత్తంమీద "అందరికీ పుస్తకాలు" అందే విధంగా చేయ నలసిన ప్రయత్నాలన్నీ చేయుట యీ సంవత్సరంలో చేయదగిన కృషి. ఇందుకోసం తయారు చేయబడిన చిహ్నం ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నది.

కార్యకలాపాలు :

ఈ సందర్భంలో ప్రభుత్వాలు, జాతీయ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు నిర్వహించ నలసిన కార్యకలాపాలు, యీ దిగున వినరించ బడ్డాయి. ఈ కార్యకలాపాలు సమగ్రమైనవికాదు. ఈ ఆశయాలను మేరకు అవకాశమున్నంతవరకు ఏ పనులన్నైనా చేపట్టవచ్చు. ఈ సంవత్సరం జరిగే వేడుకలన్నీ ఈ సందర్భంలో ముడిపెట్టి చేయడం సముచితంగా ఉంటుంది.

ప్రభుత్వాలు : జాతీయ సంస్థలు :

సభ్యదేశాలు, జాతీయ సంస్థలు (నేషనల్ కమిషన్స్), తదితర సంస్థలు 1972 అంతర్జాతీయ గ్రంథ సంవత్సరంలో యీ దిగువ కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసి ఉంది. ప్రభుత్వాలు యీ సంవత్సరాన్ని జాతీయ గ్రంథ సంవత్సరంగా, పఠన సంవత్సరంగా గుర్తించవలసి ఉంది. ప్రత్యేకంగా పోస్టల్ బిళ్ళలు ముద్రించాలి. యునెస్కో బుక్ కూపన్ల ఉపయోగాన్ని ప్రోత్సహించాలి.

పుస్తకాల ప్రచురణను జాతీయాభివృద్ధి ప్రణాళికలలో చేర్చాలి. పాఠ్య పుస్తకాల ప్రచురణను ప్రోత్సహించి, ఈ పుస్తకాలను పాఠశాలల్లో ఉచితంగా యిచ్చే ఏర్పాట్లు చేయాలి. సభలు, సమావేశాలు సదస్సులు జాతీయ గ్రంథ సంవత్సరంతో ముడిపడేట్లుగా నిర్వహించాలి. పుస్తకాలకు సంబంధించిన జాతీయ సంస్థలు స్థాపించాలి. ఈ సంస్థలు గ్రంథాలయ ప్రచురణకు దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేయాలి.

పుస్తకాలపైగల పన్నులను తగ్గించాలి. పుస్తకాలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని సేకరించాలి.

గ్రంథాలయ విధానాలను అమలు పరచడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. పాఠశాల గ్రంథాలయాలు, సాంస్కృతిక కేంద్రాలు, నయోజన విద్యా కేంద్రాలపై ఎక్కువ కృషి జరపాలి. ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి తగిన ఆర్థిక వనరులను కల్పించాలి. పత్రికలు, రేడియో, టెలివిజన్ యీ కార్యక్రమాలకు విశేష ప్రచారాన్నివ్వాలి. గ్రంథ సమీక్షలు, పుస్తకాల పోటీలను ప్రోత్సహించాలి. జాతీయ స్థాయిలో, ప్రాంతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో గ్రంథ దర్శనలను ఏర్పాటు చేయాలి.

ప్రభుత్వేతర సంస్థలు :

ప్రచురణ కర్తలు, పుస్తక విక్రేతల సంఘాలు, రచయితల సంఘాలు గ్రంథాలయ సంఘాలు ప్రభుత్వేతర సంస్థల కోవలోకి వస్తాయి. ఈ సంస్థలు సామూహికంగా నిర్వహించవలసిన కార్యక్రమాలు యీ దిగువ వివరింపబడు చున్నవి. గ్రంథాల స్థాయికి సంబంధించిన ఒక చార్టర్‌ను అనుసరించుట.

కెయిరో, ఫ్రాంక్‌ఫుర్ట్, జెరూసలమ్, న్యూఢిల్లీ, వార్సా మొదలైన నగరాలలో అంతర్జాతీయ గ్రంథ ప్రదర్శనలు ఏర్పాటు చేయుట. ఈ మేరకు యీ సంవత్సరం మార్చి 18 న తేదీ నుండి ఏప్రిల్ 2 న, తేదీ నరకు ప్రపంచ గ్రంథ ప్రదర్శన న్యూఢిల్లీలో జరుగ నున్నది. పుస్తకాల రంగంలో కృషి చేసే పెద్దలకు షెలో షిప్పుల నివ్వాలి. ప్రత్యేకమైన పుస్తకాలు, పోస్టర్లు, క్యాలండర్లు, ద్వారా గ్రంథాల ప్రచురణకు ప్రోత్సహించాలి. ఇవిగాక ప్రచురణ కర్తలు, పుస్తక విక్రేతలు, రచయితలు మొదలైన వారు నిర్వహింప నలసిన కార్యక్రమాలు యీ దిగువ వివరింప బడుతున్నవి.

ప్రచురణ కర్తలు :

ఈ ఏడాదిలో ప్రచురణ కర్తలు అంతర్జాతీయ గ్రంథ సంవత్సర బహుమతుల ఏర్పాటు చేయాలి. అనువాదాలను విస్తృతంచేయాలి. సహకార ప్రచురణకు ప్రోత్సహించాలి. అభివృద్ధి పొందుతున్న దేశాలకు కాపీరైట్ హక్కుల విషయంలో చాలవరకు రాయితీ చూపాలి, చౌకధర పుస్తకాలను బాగా ప్రచారం చేయాలి. పుస్తకాల ధరను తగ్గించడానికి కృషి చేయాలి. యువ రచయితలను ప్రోత్సహించాలి.

పుస్తక విక్రేతలు :

పుస్తక విక్రేతలు పుస్తకాల అమ్మకం విషయంలో ప్రత్యేక శిక్షణను యివ్వాలి. ఆధునిక అమ్మకాల విధానంలో పరిశోధనలు జరపాలి. అమ్మకాల విధానాలను వివరించే ప్రత్యేక ప్రచురణలను తీసుకు రావాలి. మాదిరి పుస్తక విక్రయశాలను స్థాపించాలి. జాతీయ పుస్తక వారోత్సవాలను నిర్వహించాలి. పుస్తకాల అమ్మకాలపై సర్వే నిర్వహించాలి.

రచయితలు :

పుస్తకాల పోటీలు విరివిగా నిర్వహించాలి. రచయితల హక్కుల పరిరక్షణలో కాపీరైట్ ప్రాధాన్యాన్ని వివరించాలి. విశ్వ విద్యాలయాలలో, యితర సంస్థలలో పుస్తకాల ప్రాధాన్యతపై ప్రత్యేక ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలి. రచయితలు పాఠకు నుకలుసుకోడానికి అవకాశాలు కల్పించాలి నిరక్షరాస్యులలో వాగ్రూపంలో మాత్రం నిలచిఉన్న జానపద సాహిత్యాన్ని గ్రంథస్థం చేయాలి. రచయితల స్థాయి, రచయితల శిక్షణాలయాలపై సదస్సులు ఏర్పాటు చేయాలి.

గ్రంథపాలకులు :

చదువరులు గ్రంథాలయాలను విరివిగా ఉపయోగించడానికి ప్రయత్నాలు చేయాలి. మధ్యస్థాయిలో మాదిరి గ్రంథాలయాన్ని రూపొందించాలి, 'పౌర గ్రంథాలయం విద్యా ప్రచారానికి జీవనది' అనే కరపత్రాన్ని ప్రాంతీయ భాషలలో ప్రచురించాలి. ఆధునిక నాగరికతపై గ్రంథాల ప్రభావాన్ని వివరించాలి. పుస్తకాల విశిష్టతను ఎల్లరకు తెలియపరచాలి. సామాజిక కేంద్రాలలో పుస్తకాల ఉపయోగాన్ని పెంపొందించాలి. గ్రంథాలయ వారోత్సవాలు, పుస్తకాల ప్రదర్శనలు వీలైనన్ని ఎక్కువగా నిర్వహించాలి. జాతీయ గ్రంథాలయాలు, విశ్వ విద్యాలయ గ్రంథాలయాలు తమ సేవా విధానాలను పెంపొందించు కోవడంలో మార్పిడి పద్ధతులను అనుసరించాలి.

చిత్రకారులు, డిజైనర్లు :

అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన పుస్తక డిజైన్ సంస్థలు వివిధ దేశాలలో యీ కళపై ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలి.

ప్రదర్శనలు నిర్వహించాలి. పుస్తకాలు ఆకర్షణీయంగా ఉండడానికి చక్కని డిజైను ఉండవలసిన అవసరాన్ని వివరించాలి. పుస్తకాలను అందంగాను, ఆకర్షణీయమైన పద్ధతిలోనూ తీసుకురావడానికి రచయితలు, డిజైనర్లు, ప్రచురణకర్తలు, ముద్రాపకులు కలసి మెలసి పనిచేయడానికి వీలైన కార్యక్రమాలు రూపొందించాలి. ఒక ప్రాంతంలో వేసిన డిజైన్ అనేక ప్రాంతాలవారు ఉపయోగించుకోవడానికి అవకాశాలను కల్పించాలి. కొత్తరకం డిజైన్లు రూపొందించిన వారికి బహుమతులు ఏర్పాటు చేయాలి. తగిన విధంగా ప్రోత్సహించాలి. అభివృద్ధి పొందుతున్న దేశాలకు తగినంత వేపరు సరఫరా చేసేందుకు వసతులు కల్పించాలి. పుస్తకాలు ప్రచురణ, అందమైన అచ్చు మొదలైన విషయాలలో పరిశోధనలు నిర్వహించాలి.

యునెస్కో:

ఈ సంవత్సర కాలంలో అంతర్జాతీయ ఖ్యాతి వహించిన యునెస్కో యీ దిగువ కార్యక్రమాలను నిర్వహించ బూనుకున్నది. ప్రపంచ వ్యాప్తంగా యీ సంవత్సరాన్ని నిర్వహించే నిమిత్తం 1971 లో ప్రభుత్వ ప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పుస్తకాలు అందరికీ అందుబాటులో ఉండేందుకు తీసుకొనవలసిన విధానాలపై సదస్సును నిర్వహించ బూనుకున్నది. ప్రపంచ వ్యాప్తంగా పుస్తకాల పరిస్థితిని తెలిపే గ్రంథాన్ని ప్రచురింప బూనుకున్నది. పుస్తక రంగంలో అనేక కోణాలనుంచి పరిశీలింప బూనుకున్నది. ఈ సంవత్సరానికి సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రత్యేక కేంద్రాలను స్థాపించింది. యునెస్కో కొరియర్, యునెస్కో ఫీచర్ పత్రికలు ప్రత్యేక సంచికలు ప్రచురించడానికి పూనుకొంది. ఈ సందర్భంలో రచన, ప్రచురణ, విడుదల మొదలైన

విషయాలపై డాక్యుమెంటరీ ఫిల్మ్ తయారు చేస్తుంది. ఈ కార్య కలాపాలను వివరించే ఒక న్యూస్ లెటర్‌ను కూడా ప్రచురిస్తుంది.

ప్ర భా వం :

ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ గ్రంథ సంవత్స రంగా గుర్తించే అనేకానేక కార్యక్రమాలు కానవస్తున్నాయి. సమాజ వికాసానికి గ్రంథాలయ ప్రయోజనం మరింత విస్పష్టంగా తెలియజేయబడుతుంది. గ్రంథాలయాలు మరింతగా వినియోగించడానికి అనేకానేక పథకాలు కల్పించ బడతాయి. యునెస్కో సూచించిన విషయాలు ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు ఆచరించినట్లయితే మరింత ప్రయోజనం పొంద డానికి వీలున్నది.

భారత ప్రభుత్వం కూడా అంతర్జాతీయ గ్రంథ సంవత్సరం నిర్వహింప పూనుకున్నది. భారత విద్యామంత్రి సిద్ధార్థ శంకర్ రాయ్ గారి అధ్యక్షతన ఒక సంఘం ఏర్పడింది. ఈ సంఘానికి విద్యాశాఖలో పుస్తకాలకు సంబంధించిన ప్రత్యేక అధికారి అబుల్ హసన్ గారు కార్యదర్శిగా ఉంటారు. ఇంకా ప్రచురణ కర్తలు, పుస్తక విక్రేతలు తదితర పెద్దలు ముఖ్య సభ్యులుగా ఉంటారు. ఈ సంఘ కార్య క్రమాలు త్వరలో దేశవ్యాప్తంగా ఆచరించ బడతాయనీ, భారత దేశంలో గ్రంథాల వినియోగ విషయంలో నవశకం ఏర్పడుతుందనీ ఆశిద్దాం.

ఆంధ్రప్రదేశ్ ముందంజ

తెలుగు వర్ణమాలలో అకారానికి తొలిస్థానం ఉన్నట్లుగానే గ్రంథాలయాభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ కు మొదటిస్థానం ఉంది. కొన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ మిగతా రాష్ట్రాలకంటే వెనుకబడి పోవచ్చు. కాని గ్రంథాలయ రంగంలో మాత్రం ఒక ప్రత్యేకత, ఒక విశిష్టత సంతరించుకుంది. ఈ ఫలితం ఒక్క నాటి కృషివలన వచ్చింది కాదు. గత అయిదారు దశాబ్దాల కాలంలో సమాజ శ్రేయస్సు కోసం జీవితాల సర్పించిన మహనీయుల త్యాగ ఫలితం. తోటివారి మేలుకోరే సదాశయంగల తెలుగు ప్రజల సహకార ఫలితం.

కొన్ని ఘట్టాలు :

ఆంధ్రదేశ చరిత్రలో ఈ శతాబ్దానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ శతాబ్దంలో ప్రజలపరంగా అనేక ఉద్యమాలు వెలసి, జాతిభవితవ్యానికి తోడ్పడినవి. వాటిలో కేవలం ప్రజల ఉత్సాహంతో, ఆదరంతో ప్రారంభమైన గ్రంథాలయోద్యమం ప్రజా ఉద్యమాలలో తలమానికమైనది. ఆంధ్ర యువకులలోని ఉత్సాహానికి, సాహసానికి ప్రత్యేకంగా తెలుగునాట వెలసిన గ్రంథాలయోద్యమం తెలుగు మాగాణంలో మొలకెత్తిన అనేక ఉద్యమాలకు తుష్టిని, పుష్టిని కలిగించింది. జాతీయ వికాసానికి తోడ్పడింది. సామాన్యుడి నుండి సంపన్నుడి వరకు, అందరి మన్ననలు సంపాదించింది. అందరి శ్రేయస్సును కాంక్షించే అపూర్వమైన ఉద్యమంగా గ్రంథాలయోద్యమం తెలుగునాట రూపొందింది.

స్వయభుంవు :

సాధారణంగా దేశంలో వెలసిన ఒకో ఉద్యమానికి ఒకో వ్యక్తి కారణభూతుడవటం సహజం. ఆ వ్యక్తి నిరంతర కృషివలన, జీవితత్యాగంవలన ఆ ఉద్యమం ప్రజలలోని వ్యాపిస్తుంది. ప్రారంభించిన లక్ష్యాన్ని సాధిస్తుంది. గ్రంథాలయోద్యమ వ్యాప్తికి అయ్యంకి వెంకట రమణయ్యగార్లు వంటి పెద్దలు కారణభూతులైనప్పటికి, యీ ఉద్యమం తెలుగుదేశానికి సంబంధించి నంతవరకు ప్రజలనుంచే ప్రారంభమైంది. విజ్ఞానసాధనపై తెలుగువారికి గల తృష్ణ యీ ఉద్యమ వికాసానికి దారితీసింది.

గత శతాబ్దంలోనే మనకు పౌరగ్రంథాలయాలున్నాయి. 1882 లో గుంటూరులో స్థాపించబడిన థియోసాఫికల్ లాడ్జి గ్రంథాలయం తొలి గ్రంథాలయమని తెలుస్తూంది. ఆ తర్వాత విశాఖపట్నంలో మంథన ఆదినారాయణమూర్తిగారు సరస్వతీ గ్రంథాలయాన్ని స్థాపించారు. పిదప అనేకప్రాంతాలలో ఉత్సాహవంతులైన యువకులు పేర గ్రంథాలయాలను స్థాపించారు. స్వయంగా నిర్వహించారు.

ఈ విధంగా గ్రంథాలయాల స్థాపన ఉద్యమరూపం ధరించడానికి కొన్ని పరిస్థితులు దారి తీశాయి. ఇంగ్లీషు చదువులనల్ల స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం మొదలైన నూతన భావాలు యువతరంలో ఉద్భవించాయి. బెంగాల్ విభజన ఉద్యమం, లాల్ బాల్ పాల్ ఉపన్యాసాలు ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కలిగించాయి. కందుకూరి వీరేశలింగంగారి సంఘ సంస్కరణలు, గిడుగు రామమూర్తి పంతులుగారి వ్యవహారిక భాషావాదం ప్రజల్లో భావ చైతన్యాన్ని కలిగించాయి. ఆంధ్రపత్రిక, విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి, వేగుజుక్క గ్రంథమాలవారి ప్రచురణలు ప్రజల్లో చదివే అలవాటును పెంపొందించాయి. మొత్తంమీద యీ శతాబ్దంలో మధ్యతరగతివారి ప్రభావం పెరిగింది. వీరు ముందుకు వచ్చి

సామాన్య మానవునికోసం పౌరగ్రంథాలయాలు స్థాపించడం ప్రారంభించారు. క్రమేణ యిందొక ఉద్యమరూపం ధరించింది. ఈ విధంగా 1914 నాటికే తెలుగునాట 163 గ్రంథాలయాల వరకూ వెలిశాయి.

గ్రంథాలయ సంఘం :

కేవలం ప్రజల ప్రోత్సాహపరంగా వివిధ ప్రాంతాలలో అనేక పౌరగ్రంథాలయాలు ప్రారంభంకాగా యీ గ్రంథాలయాల నిర్వహణంలో కొన్ని సమస్యలు మొలకెత్తినవి. ఈ గ్రంథాలయాల కృషిని సమన్వయ పరచవలసిన అనసరం ఏర్పడింది. ఈ పరిస్థితి గమనించి 1914 ఏప్రిల్ 10న తేదీన అయ్యంకి వెంకటరమణయ్య, సూరి వెంకట నరసింహశాస్త్రిగారలు ఆంధ్రదేశ గ్రంథ భాండాగారుల సభను ఏర్పాటుచేశారు. వివిధజిల్లాలనుండి ఆంధ్రేతర ప్రాంతాలనుంచి 200 మంది వరకు ప్రతినిధులు వచ్చారు. ఈ సభకు కళాప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు అధ్యక్షత వహించారు. గాలి, నీరు, వెలుగువలె గ్రంథాలయసేవ అందరికీ అందుబాటులో ఉండాలని గ్రంథాలయవేదాన్ని సభాముఖంగా ప్రవచించించారు. ఈ సందర్భంలో ఆంధ్రదేశ గ్రంథభాండాగార సంఘం స్థాపించబడింది. దీనికి మోచర్ల రామచంద్రరావు పంతులుగారు అధ్యక్షులుగాను, అయ్యంకి వెంకటరమణయ్య పంతులు, నాళం కృష్ణారావుగారలు కార్యదర్శులుగానూ ఎన్నికైనారు. కొంతకాలానికి యీ సంఘం ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘంగా మార్చబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక తెలంగాణాలో పనిచేస్తున్న హైదరాబాదు గ్రంథాలయం సంఘాన్ని విలీనం చేసుకొని ఇది ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘంగా ఏర్పడి నేటికీ కొనసాగుతూ ఉంది.

గ్రంథాలయ ప్రచారం :

గ్రంథాలయ సంఘం అవతరించిన నాటినుండి గ్రంథాలయ ప్రచారానికి బాగా కృషిచేసింది. గ్రంథాలయాల ప్రయోజనాన్ని

సామాన్య ప్రజానీకంలో వ్యాప్తి చేయడానికి సలుమూలల అనేక సభలు, సమావేశాలు నిర్వహించింది. కొన్ని జిల్లాలలో గ్రంథాలయ యాత్రలు జరిపింది. ప్రోత్సాహం ఉన్నచోట గ్రంథాలయశాస్త్ర కార్యకర్తలకు బోధపరచేందుకు శిక్షణ తరగతులు నిర్వహించుతూ దేశం నలుచెరగుల గల కార్యకర్తలు ఉద్యమ విశేషాలు తెలుసుకోడానికి "గ్రంథాలయ సర్వస్వము" పత్రిక నిర్వహించింది. గ్రంథాలయ శాస్త్రానికి, వయోజన విద్యకు సంబంధించిన అనేక ప్రచురణలను తెలుగులోనికి తెచ్చినది. అంతేగాక ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమం తెలుగునాట వెలసిన అనిబీసెంట్ హోంరూల్ ఉద్యమం, వందేమాతరం ఉద్యమం, క్విట్ ఇండియా, ఆంధ్రోద్యమం, మొదలైన అనేక ఉద్యమాలకు బాసటగా నిలిచి ప్రజలలో నవోత్సాహాన్ని, నవచైతన్యాన్ని పాదుకొల్పడానికి తోడ్పడింది.

ప్రభుత్వ గుర్తింపు :

ఆంధ్రదేశంలోని గ్రంథాలయాలన్నీ ప్రజలే స్థాపించుకున్నారు. గనుక తొలికోజులలో వాటి విషయం ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. కాని రానురాను యీ సంస్థలు ప్రజలలో మార్పు తెస్తున్నాయని వీటిని ఓ కంట కనిపెట్టసాగింది. గ్రాంట్లకోసం దరఖాస్తులు పెట్టినా నిరాకరించింది. ఏమైనప్పటికీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి కృషినలన గ్రంథాలయాలను ప్రభుత్వం గుర్తించింది. 1920లో తొలిసారిగా 20 వేల రూపాయల గ్రాంటు మంజూరు చేసింది. ఈ సంఘటన గ్రంథాలయ చరిత్రలో ప్రత్యేకంగా పేరొకొన దగినది. అప్పటినుంచీ ప్రభుత్వం ఏటేటా పౌర గ్రంథాలయాలకు గ్రాంట్లు మంజూరు చేస్తూనే ఉంది.

వయోజన విద్య :

దేశంలోని ప్రజలు విద్యావంతులు కానిదే వారి అభివృద్ధికి ఉద్దేశించిన ఏ కార్యక్రమం జయప్రదంకాదు. అందుకోసం గ్రంథా

లయ సంఘం వయోజనులకు విద్య గరపడానికి అనేక ప్రయత్నాలు చేసింది. గాడిచర్ల హరిసర్వోత్తమరావు, గోపరాజు రామచంద్రరావు గార్లచే నూతనపద్ధతిలో వయోజనులకు వాచకాలు ప్రాయించి ప్రచురించింది. వయోజనులకు బోధన గరపడానికి ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు శిక్షణ యిచ్చింది. అవిభక్త మద్రాసు ప్రభుత్వం కూడ వయోజన విద్యాప్రచార విషయంలో బాగా కృషిచేసింది. స్వాతంత్ర్యా రాకపూర్వం ముమ్మరంగా సాగిన యీ ఉద్యమం. ఆ తర్వాత పూర్తిగా చల్లబడి పోయింది.

తెలంగాణా :

మా తెలంగాణ కోటిరత్నాల వీణగా కీర్తించబడిన తెలంగాణ ప్రాంతంలో 1901 లో శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం ప్రారంభంతో గ్రంథాలయోద్యమానికి నాంది జరిగింది. ముఖ్యంగా మహమ్మదీయ పాలనాకాలంలో యీ ప్రాంతంలో తెలుగు సంస్కృతి, తెలుగు భాష, తెలుగుతనం వీలైనంతవరకు మటుమాయం చేయ బడినాయి. వాటిని పరిరక్షించుకోవడం కోసం గ్రంథాలయోద్యమం బాగా ఉపయోగపడింది. 1930 లో నిజాం ప్రభుత్వం గ్రంథాలయ వార్షికోత్సవాలను, సభలను నిషేధించింది. అప్పుడు హైకోర్టు వరకు వెళ్ళి యీ నిషేధాలను రద్దుచేయించి సభలను సమావేశాలను జయప్రదంగా నిర్వహించారు. గ్రంథాలయాలంటే ప్రజలలోగల పలుకుబడిని నిరూపించారు.

గ్రంథాలయ ట్రస్టు :

గ్రంథాలయ ఉద్యమానికి సంబంధించిన కార్యక్రమాలలో ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు నిర్మాణం గమనించదగినది. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం భవనాల నిర్మాణం, దానాల స్వీకారం, పుస్తక కాల ప్రచురణ మొదలైన ఆస్తులను యీ ట్రస్టుకు అప్పగించింది. అప్పులు తాను మగుల్చుకుంది. ట్రస్టు తరఫున గ్రంథాలయ సంఘ

స్థలంలో (శ్రీ) సర్వోత్తమ భవనం విశాల ప్రాదిపదికపై నిర్మించ బడింది. ఇందులోనే గ్రంథాలయ సంఘం కార్యాలయం, పుస్తక శాల, సర్వోదయ ప్రెస్సు మొదలైన సంస్థలు పనిజేస్తున్నాయి. ఈ శాశ్వతమైన అనకాశం కల్పించిన వదాన్యులు కొమ్మా సితా రామయ్యగారినీ, తదితర దాతలను అభినందించనలసి యున్నది.

స్వర్ణోత్సవం :

యాభై సంవత్సరాలపాటు నిర్విరామంగా కృషిచేసిన ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి 1964 లో స్వర్ణోత్సవం జరుపబడింది. ఈ సందర్భంగా కొన్ని ప్రచురణలు తీసుకురావడం జరిగింది. భారత దేశంలో తొలిసారిగా స్వర్ణోత్సవం ఆనందోత్సవాలతో జరుపుకొనే గౌరవం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికే దక్కింది

గ్రంథాలయ శాసనం :

వివిధ పాలకవర్గాల యాజమాన్యాలలో నిర్వహించబడే గ్రంథా లయాలను సమన్వయపరచి వాటి నిర్వహణ క్రమబద్ధ పరచేందుకు, పటిష్టం చేసేందుకు, అధునాతన పద్ధతులలో గ్రంథాలయ విధానాన్ని రూపొందించేందుకు గ్రంథాలయ శాసన నిర్మాణం కొరకు 1930 నుండి ప్రయత్నాలు జరుగుతూ వచ్చాయి. ఎట్టకేలకు 1948 లో మద్రాసు పౌరగ్రంథాలయ చట్టం రూపొంది 1950 నుండి అమలు లోకి వచ్చింది. ఈ చట్టానికి రూపు రేఖలు దిద్దడంలో అపూర్వంగా కృషి.చేసిన డాక్టరు రంగనాధన్ ఋణం ఎవరూ తీర్చుకోలేరు. ఈ చట్టం వలన జిల్లా గ్రంథాలయ సంస్థ (లోకల్ లైబ్రరీ అథారిటీ) లు అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ప్రతిజిల్లాలో ఏర్పడినాయి. స్థానిక సంస్థ లకు తమ ప్రాంతంలో ఇంటిపన్నుపై, ఆస్తిపన్నుపై సెస్సు వసూలుచేసే అవకాశం కలిగింది. ఈ డబ్బుతోనూ, దీనికి సమానమైన ప్రభుత్వ గ్రాంటుతోను జిల్లా గ్రంథాలయ సంస్థకు వివిధప్రాంతాలలో గ్రంథా లయాలు ఒక క్రమబద్ధమైన విధానంలో ఏర్పరచడానికి అవకాశం

కలిగింది. ఈ శాసనం సంతృప్తికరంగా పనిజేయడాన్ని గమనించి నిజాం ప్రభుత్వం 1955 లో హైదరాబాదు పౌర గ్రంథాలయా చట్టాన్ని ఆమోదించింది. ఈ శాసనం పూర్తిగా అమలులోకి రాకముందే ఆంధ్రప్రదేశ్ అవతరించడం, పై రెండు శాసనాలను విలీనంచేసే ఆంధ్ర ప్రదేశ్ పౌర గంథాలయ చట్టం 1960 లో రూపొందడం, 1961 నుండి అమలులోకి రావటం జరిగింది. సమగ్రమైన యీ నూతన శాసనంవలన గ్రంథాలయ ఉద్యమం అనేక క్రొత్త పుంతలు తొక్కింది.

చట్టానికి సవరణలు :

గ్రంథాలయ చట్టం అమలోని వచ్చాక నిత్యపరిపాలనా వ్యవహారంలో కొన్ని చిక్కులు రాసాగినవి. అంచేత తొలిసారిగా 1964 లో గ్రంథాలయ చట్టానికి సవరణ జరిగింది. అప్పటికే కొన్ని మార్పులు చేయవలసిన అవసరం కలగడంతో 1969 లో మరికొన్ని సవరణలు చేయబడ్డాయి. ఈ సవరణల వలన గ్రంథాలయసీన మరింత ప్రయోజనాత్మకంగా చేయడానికి వీలుంటుంది. ఈ సవరణ చట్టం 1968 వ సంవత్సరాంతంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రవేశపెట్టబడిని ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ (సవరణ) చట్టం ఉభయ శాసనసభలు చర్చించి నిర్ణయించిన ప్రకారం 1969 జనవరి 15న తేదీ గవర్నరు ఆమోదం పొంది 1969 జనవరి 18 వ తేదీ ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో ప్రకటింప బడింది. వెంటనే అమలులోకి వచ్చింది. గ్రంథాలయోద్యమ వ్యాప్తికి దోహదం చేస్తున్నది.

వన గ్రంథాలయ విధానం

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాసనం అమలులోకి వచ్చాక రాష్ట్రంలో పౌర గ్రంథాలయ వ్యవహారాలను చూసేందుకు ప్రత్యేకంగా పౌర గ్రంథాలయశాఖ ఏర్పడింది. దీనితో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమంలో నవశకం ప్రారంభమైంది. ఈ శాఖవలన క్రమబద్ధమైన పద్ధతిలో గ్రంథాలయ విధానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధానం ప్రకారం రాష్ట్రంలో పౌర గ్రంథాలయాలు పాలక వర్గాలను బట్టి మూడు తరగతులుగా ఉంటాయి. వీటిని ప్రభుత్వ గ్రంథాలయాలు, జిల్లా గ్రంథాలయ సంస్థల గ్రంథాలయాలు, స్థానిక సంస్థల గ్రంథాలయాలు అని ఉదాహరికగా అనవచ్చును.

ప్రభుత్వ గ్రంథాలయాలు :

పూర్తిగా ప్రభుత్వ నిధులనుండి, ప్రభుత్వ బాధ్యతలో నిర్వహించే గ్రంథాలయాలను ప్రభుత్వ గ్రంథాలయాలు అంటారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడక పూర్వం హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అసఫియా రాష్ట్ర గ్రంథాలయం హైదరాబాద్‌లోనూ, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం తరపున విశాఖపట్నంలో రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ఉండేవి ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక అసఫియా గ్రంథాలయం రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంగా గుర్తించబడింది. విశాఖపట్నంలోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని గుంటూరు తరలించి దాన్ని రాష్ట్ర ప్రాంతీయ గ్రంథాలయంగా

మార్పుచేశారు. ఆ తర్వాత అనసరాన్నిబట్టి తిరుపతి, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాదులలో ప్రాంతీయ గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో బాలల గ్రంథాలయం స్థాపించబడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏలూరులో మోటరువాన్‌పై ప్రయోగాత్మకంగా సంచార గ్రంథాలయం స్థాపించబడింది. దీనివలన గ్రంథాలయం సౌకర్యంలేని మారుమూల ప్రాంతాలకు పుస్తకాలు అందజేయబడుతున్నాయి. మొత్తంమీద ప్రభుత్వ గ్రంథాలయాలు రాష్ట్రం నలుమూలలా వ్యాపించియున్నాయి. ఈ గ్రంథాలయాలు పౌర గ్రంథాలయ శాఖ అధీనంలో పనిజేస్తూ ఉంటాయి. ఇటీవల బాలల గ్రంథాలయం మాత్రం జవహర్ బాలభవన్‌గా మార్చబడి సరాసరి ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకోబడి బాగా విస్తృతపరచ బడుతున్నది.

జిల్లా గ్రంథాలయ సంస్థల గ్రంథాలయాలు :

గ్రంథాలయ శాసనం అమలులోకి వచ్చాక ప్రతి జిల్లాలోనూ గ్రంథాలయ సేవను క్రమబద్ధం జేసేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పడింది. ఈ సంస్థ పరంగా జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం, 5000 జనాభాకు మించిన పట్నాలలో, గ్రామాలలో వీలున్నంతవరకు శాఖా గ్రంథాలయాలు నెలకొల్పబడినవి వెయ్యి జనాభాకు పైబడిన గ్రామాలలో పుస్తకపంపిణీ కేంద్రాలు చాలచోట్ల ఏర్పాటు చేయబడినవి. వీటికి సమీపంలోగల గ్రంథాలయం నుండి పుస్తకాలు అందజేయబడుతున్నవి. 1970-71 ఆర్థిక సంవత్సరాంతం వరకు రాష్ట్రంలో మొత్తం 20 జిల్లా కేంద్ర గ్రంథాలయాలు ఒక నగర కేంద్ర గ్రంథాలయం, 553 శాఖా గ్రంథాలయాలు; 504 పుస్తక పంపిణీ కేంద్రాలు పనిజేస్తున్నాయి.

ఈ గ్రంథాలయ శాసనాన్ని అనుసరించి పురపాలక సంఘాలు పంచాయతీలు మొదలైన స్థానిక సంస్థలు తమ అధికార ప్రాంతంలో యింటిపన్ను ఆస్తిపన్నుపై రూకు 1 పైసల వంతున సెస్సులోపంలో వసూలుచేయగా వచ్చినదాంతో సమానమైన మొత్తాన్ని ప్రభుత్వం

గ్రాంటుగా యిస్తుంది. ఈ మొత్తాన్ని గ్రంథాలయ నిధి అంటారు. ఈ నిధినుంచే జిల్లా గ్రంథాలయ సంస్థలు తమ అధీనంలో గ్రంథాలయాలను నిర్వహిస్తూ ఉంటాయి.

ప్రయివేటు గ్రంథాలయాలు

ఆంధ్రదేశం యీ ప్రయివేటు గ్రంథాలయాలకు పుట్టినిల్లని చెప్పవచ్చును. నగరపాలక సంఘాలు, పురపాలక సంఘాలు, పంచాయతీలు మొదలైన స్థానిక స్వపరిపాలనా సంస్థలు, సహకార సంఘాలు గ్రామసంస్థలు, ప్రయివేటు సంఘాలు మొదలైన అనేక సంస్థల పరంగా వేలాది గ్రంథాలయాలు పనిజేస్తున్నాయి. స్థానిక సంస్థలు తమ నిధులనుంచి కేటాయించిన మొత్తాలు ప్రజల నుంచి విధాల రూపంలో సభ్యత్వరూపంలో వసూలుచేసిన మొత్తాలనో ప్రభుత్వం వార్షికంగా యిచ్చే గ్రాంటుక్రింద యీ గ్రంథాలయాలు పని చేస్తుంటాయి.

'ఫిరమిడ్' విధానం

ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ విధానం పైనుంచి క్రిందకు "ఫిరమిడ్"లాగా ఒక క్రమబద్ధంగా రూపొందించబడింది. ఇందు రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని స్థానిక గ్రంథాలయ సంస్థల కార్యాలయాలను గ్రంథాలయాలశాఖ డైరెక్టరుగారు తనిఖీ చేస్తారు. తెలంగాణాలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాలను, రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ పాలకుడు తనిఖీ చేస్తారు. తెలంగాణాలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాలను రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ పాలకుడు తనిఖీ చేస్తారు. ఆంధ్రపాంతంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాలను గుంటూరులోని ప్రాంతీయ గ్రంథాలయ పాలకుడు తనిఖీ చేస్తారు. శాఖా గ్రంథాలయాలను జిల్లా కేంద్ర గ్రంథాలయ పాలకుడు తనిఖీ చేస్తారు. సహాయం పొందుతున్న ప్రయివేటు గ్రంథాలయాలను శాఖా గ్రంథాలయ పాలకులు తనిఖీ చేస్తారు. ఈ తనిఖీ సందర్భంలో

గ్రంథాలయాన్ని సాంకేతికంగా వృద్ధిచేయడానికి, గ్రంథాలయ సేవ విస్తృతం చేయడానికి సూచనలు యివ్వబడతాయి ఈ విధంగా రాష్ట్రంలో గ్రంథాలయ విధానం అంచె లంచెలుగా ఉండడంవలన గ్రంథాలయసేవ క్రమబద్ధంగా జరగటానికి అవకాశం ఆంధ్ర ప్రదేశ్ లో ఏర్పడింది. ఆదర్శవంతమైన యీ విధానాన్ని రూపొందించిన అనుభవజ్ఞులైన అధికార, అనధికార పెద్దలను అభినందించక తప్పదు. ఇటీవల శాసన నిర్మాణం జరిగిన మైసూరు, మహారాష్ట్ర రాష్ట్రాలలో యిదేతీరుగా పరిపాలనా యంత్రాంగం నిర్మితమౌతున్నది. తమిళనాడులో యింకా పాతపద్ధతిలోనే కొనసాగుతూ ఉంది.

సమాచార విధానం :

గ్రంథాలయాలు ప్రధానంగా ప్రజలకు పుస్తకాలను, పత్రికలను అందజేస్తాయి. గ్రంథాలయంలోగల ఆచూకీ గ్రంథాల ద్వారా లభించినంతవరకు సమాచారం అందజేస్తాయి. ఐతే సమాచారసేవ మహోరమ్యద్రం లాంటిది. చదువరి కోరిన అనేక రకాల సమాచారాన్ని గ్రంథాలయం అందించలేకపోవచ్చును. విజ్ఞాన ప్రచారంలో తమకున్న అవధులనుబట్టి పూర్తి సమాచారాన్ని ప్రోదిచేయడానికి గ్రంథాలయాలకు అవకాశం లేకపోవచ్చును. ఇందుకోసం సమగ్రమైన సమాచారాన్ని అందజేయడానికి అన్ని హంగులతో సమాచార కేంద్రాలు ప్రభుత్వ యాజమాన్యంలోనూ, ప్రయివేటు యాజమాన్యంలోనూ రూపొందించ వలసియుంది.

ఐతే ప్రభుత్వపరంగా సమాచార పౌర సంబంధాలశాఖ పేరున ఒక పెద్ద శాఖ పనిచేస్తుంది. ప్రభుత్వ కార్యకలాపాలు ప్రజలకు విశదపరచటం, యాత్రాప్రదేశాలు, సౌకర్యాలు పెంపొందించటం, ప్రజలు కోరిన సమాచారాన్ని అందజేయడం మొదలైన అనేక కార్యక్రమాలు యీ శాఖ నిర్వహిస్తుంది. సమాచార ప్రచార విషయంలో యీ శాఖ ప్రధానంగా ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని మాత్రం విశేషంగా ఆ యా సమాచార

కేంద్రాల ద్వారా అందజేస్తుంది. ప్రభుత్వేతరమైన సమాచార కేంద్రాలుగూడ చెదురు మదురుగా లేకపోలేదు. ఐతే వాటినుండి లభించే సమాచారంగూడ చాల తక్కువ.

కేంద్రాల నిర్మాణ విధానం :

సమాచార పౌరసంబంధాలశాఖలో ప్రధానంగా సమాచార సంచలనం, యాత్రాసౌకర్యాలు. ప్రభుత్వ ప్రచారం మొదలైన భాగాలు ఉంటాయి ఈ మొత్తానికి ప్రధాన అధికారిగా సంచాలకుడు (డైరెక్టరు) ఉంటాడు సమాచార విభాగానికి సంబంధించినంతవరకు కేంద్ర కార్యాలయంలో యిద్దరు అధికారులు ఉంటారు. వీరుగాక పత్రికలకు సమాచారాన్ని అందజేయడానికి ప్రత్యేక అధికారి ఉంటాడు. వీరిని పౌరసంబంధ అధికారులు (పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లు) అంటారు. ప్రజలుకోరే సమాచారాన్ని వీరు సరాసరి అందజేస్తూ ఉంటారు.

సమాచార కేంద్రాలు :

ప్రజల సమాచారాన్ని హెచ్చుగా తెలుసుకోడానికి వీలుగా రాష్ట్రప్రభుత్వం యీ శాఖపరంగా హైదరాబాదు, విజయవాడ కేంద్రాలలో రాష్ట్రసమాచార కేంద్రాలను, జిల్లా కేంద్ర స్థానాలన్నింటిలో ఒక్కొక్కటి చొప్పున జిల్లా సమాచార కేంద్రాలకు స్థాపించింది. హైదరాబాదు, విజయవాడలలో గల కేంద్రాలలో అధిపతులుగా సహాయ సంచాలకులు (అసిస్టెంటు డైరెక్టరు) ఉంటారు. జిల్లా స్థాయిలోగల సమాచార కేంద్రాలలో జిల్లాకలెక్టరుగారి ఆంతరంగిక కార్యదర్శి ఉద్యోగరీత్యా పౌర సంబంధ అధికారి (ఎక్స్ ఆఫీషియో డిస్ట్రిక్టు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు) గా ఉంటారు. అయితే దైనిక విధుల నిర్వహణలో జిల్లా జనసంబంధాలశాఖ సహాయాధికారి (అసిస్టెంటు డిస్ట్రిక్టు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు) ఉంటారు. పంచాయతీ సమితి స్థాయిలో గల సమాచార కేంద్రాలను సమితిలోగల విద్యా విస్తరణ అధికారి నిర్వహిస్తూ ఉంటారు. వీరు యీ విషయంలో

జిల్లా కేంద్రంవారి సూచనలను అనుసరించి పనిజేస్తూ ఉంటాము. ఇంతకుముందు మనం చెప్పుకొన్న పౌరగ్రంథాలయ శాఖ అంచెలంచెలుగా పిరమిడ్ నిర్మాణమును పోలివుంది.

ఆశయం :

ప్రజాస్వామిక దేశాలలో యీ సమాచార కేంద్రాల అవసరం ఎంతో కనిపిస్తుంది. ప్రభుత్వవిధానాలు, ఆశయాలు ప్రజలకు తెలియపరచడానికి ప్రజల ఉద్దేశాలు, అభిప్రాయాలు ప్రభుత్వం గమనించడానికి యీ సంచార కేంద్రాలు అపారంగా పనిజేస్తాయి. రాజ్యపాలనా విధానాలలో మేలుబంతియైన ప్రజాస్వామ్య విధాన పరిరక్షణ యీ సమాచార కేంద్రాల నిర్వహణపైనే ఆధారపడి ఉందని అనుభవనీయులు చెబుతారు.

మిగతా రాష్ట్రాలు – తమిళనాడు :

భారతదేశంలోని తతిమ్మా రాష్ట్రాలలో గ్రంథాలయోద్యమాలు లేకపోలేదు. కాని ఆంధ్రప్రదేశ్ లో ఉన్నంత క్రమబద్ధంగా మరెచ్చటా లేదని అందరూ అంగీకరించిన విషయమే. మనతో బాటే తమిళనాడు రాష్ట్రంలో బాదాపు రెండు దశాబ్దాలనుంచీ శాసనం అమలులోఉంది. మనం అనేక సవరణలు చేసికొనడంద్వారా శాసనాన్ని మెరుగులు పరచాము. మరింత ప్రయోజనకరం చేశాము. కాని తమిళనాడు శాసనంలో ఏమీ చేర్పులు మార్పులు లేకపోవడం వలన ఒక విధంగా పరిస్థితి స్తబ్ధంగా ఉండిపోయింది. శాసనంలో మార్పులు చేయడానికి చాలకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అవి త్వరలో ఫలితానికి వస్తాయని ఆశిద్దాం.

మైసూరు :

మైసూలురాష్ట్రంలో నాలుగేళ్ళక్రితమే గ్రంథాలయ శాసనం రూపొందించబడి అమలులోకివచ్చింది. శాసనం ప్రకారం యీ సంవ

త్సరం లోనే నగర కేంద్ర గ్రంథాలయాలు, జిల్లా కేంద్ర గ్రంథాల యాలు ఏరడ్డాయి, వీటిలో నూతనంగా గ్రంథాలయసేవలో అనుభవ మున్న వారి నియామకం జరిగింది. మైసూరురాష్ట్రం నుంచి రెండు పర్యాయములు ప్రభుత్వ ప్రతినిధులు మనరాష్ట్రం వచ్చి యిచట గ్రంథాలయప్రగతిని శాసనం అమలు పరచే విధాన్ని పరిశీలించారు. నేడు యీ శాసనం ప్రకారం శాఖా గ్రంథాలయాలు సాపించబడు తున్నాయి.

కేరళ :

కేరళలో 1961 సం లోనే శాసనసభలో పెట్టడానికి కేరళ పౌర గ్రంథాలయ బిల్లు డాక్టర్ రంగనాధన్‌గారి సూచనలపై తయారుచేయబడింది. ప్రతి రాష్ట్రంలో నూ గ్రంథాలయ సంఘాలు శాసన నిర్మాణానికి ఉన్నవాటిని మెరుగుపర్చడానికి కృషిచేసుంటే కేరళలో గ్రంథాలయ సంఘం గ్రంథాలయ శాసనం రాకుండా కృషిచేస్తూన్నట్లు తెలుస్తుంది! ఇది చాల విచిత్రమైనవిషయం ఎందు చేతంటే యిప్పటివరకు పౌర గ్రంథాలయాలకు ప్రభుత్వం యిచ్చే గ్రాంట్లు కేరళ గ్రంథాలయ సంఘంద్వారా యివ్వబడుతున్నవి శాసనంలో యీ గ్రాంట్లు స్థానిక గ్రంథాలయ సంస్థలద్వారా యివ్వమని ఉంది. చేతిలో వున్న అధికారాన్ని వదలుకోవడంకాని, పదో రాజీమార్గాన్ని అనుసరించడంకాని గ్రంథాలయ సంఘానికి యిష్టంలేదు. అందుచేత శాసనం రాకుండా మొండికాలు అడ్డం పెడుతున్నది. ఈ చిక్కును విద్యావంతులైన కేరళ ప్రజలు పరిష్క రించవలసియున్నది.

మహారాష్ట్ర :

మహారాష్ట్ర దేశంలో 1967 డిశంబరు 20 తేదీన గవర్నర్ మహారాష్ట్ర పౌర గ్రంథాలయ శాసనాన్ని ఆమోదించారు. మహారాష్ట్ర గ్రంథాలయ చరిత్రలో యిది అపూర్వమైంది. ఈ

విధంగా శాసన నిర్మాణంలో మహారాష్ట్రకు నాలుగవస్థానం దక్కింది. ఇందులకు విశేషంగా కృషిచేసిన మహారాష్ట్ర రాజ్య గ్రంథాలయ సంఘ అధ్యక్షులు, మహారాష్ట్ర శాసనమండలి అధ్యక్షులను ప్రత్యేకంగా అభినందించవలసియుంది. ఇది దాదాపు మైసూరు పౌర గ్రంథాలయశాసనాన్ని పోలిఉన్నది. అయితే ఒక ప్రత్యేకంగా గమనించవలసిన మార్పు ఉంది. సెన్సు వసూలు చేయడం ద్వారా గ్రంథాలయ విధుల సమకూర్చే అవకాశం యిందులేదు. ప్రభుత్వమే గ్రంథాలయనిధికి ప్రత్యేకంగా యిచ్చే గ్రాంట్లుగాక, ఏటేటా 25 లక్షల రూపాయలకు తగ్గకుండా గ్రంథాలయనిధికి విరాళం యిస్తుంది. ఈ శాసనంనుండి స్థానిక గ్రంథాలయ సంస్థలు ఉద్యోగుల జీతభత్యాలు మినహా మిగతా ఖర్చు భరించవలసి యుంటుంది. ఉద్యోగుల జీతాలు ప్రభుత్వ నిధులనుండి యిస్తుంది. మైసూరు శాసనంలోవలె, మహారాష్ట్ర ప్రభుత్వంలో గూడ స్థానిక గ్రంథాలయ సంస్థలలోని ఉద్యోగులందరూ ప్రభుత్వోద్యోగులుగానే పరిగణింపబడతారు. ఆదర్శనంతమూ, అభివృద్ధిదాయకమూ అయిన యీ నూతన విధానాన్ని అనుసరించినందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించ వలసియున్నది. ఈ శాసనం అమలులోకి వచ్చినపుడు దీని ప్రగతిని పరిశీలించవలసియున్నది.

ఆ తర్వాత పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ మొదలైన రాష్ట్రాలలో శాసన నిర్మాణంకోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలు యీ ఏడాదిలో ఫలిస్తాయని ఆశించవచ్చును. శాసనాలు లేకపోయినప్పటికి చాల రాష్ట్రాలలో జిల్లా గ్రంథాలయాలు వాటి శాఖలు పనిజేస్తున్నాయి. ఐతే యివన్నీ క్రమబద్ధంగా పనిజేయవలెనంటే శాసనపు అవుసరం ఎంతో కనిపిస్తోంది.

ఒక మహా జ్వాలఘట్టం

మీరు మారుతున్న పరిస్థితుల గురించి విశేషాలు, సాధికార సమాచారం తెలిసికోవాలంటే ఈ పత్రికను చదవడం, అందులో ప్రకటనలను ఇవ్వడం మరచిపోకండి.

"ఆంధ్రప్రదేశ్" (సచిత్ర మాసపత్రిక)

(ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ, హిందీ భాషలలో)

సమాజంలోని అన్ని తరగతులవారు అభిమానించే అనన్యపచారం గల సచిత్ర మాసపత్రిక.

విడి పత్రిక రు 0-50 పైసలు
సాలుసరి చందా రు 6-00

ఎడ్వర్‌టయిజ్‌మెంట్ టారిఫ్

నాల్గు భాషలలోను (ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ, హిందీ) పత్రికలలో

మూడవ కవరు పేజి	రు 500/-
నాల్గవ కవరు పేజి	రు 600/-
లోపలి పేజి	రు 400/-
లోపలి అర్ధ పేజి	రు 250/-

ఆరు నెలలు ప్రచురించే కాంట్రాక్టు పద్ధతిపై 10 శాతం రిబేట్ యివ్వబడును.

ఇతర వివరములకు ఈ దిగున వారికి వ్రాయండి.

ది డైరక్టర్, ఇన్‌ఫర్‌మేషన్, పబ్లిక్ రిలేషన్స్ అండ్ టూరిజం డిపార్ట్‌మెంట్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-1

ఆంధ్రప్రదేశ్ పౌరసమాచార, టూరిజం శాఖవారిచే జారీ చేయబడింది.

గ్రంథాలయ ప్రగతి

ఇతర రాష్ట్రాలతో పోల్చుకున్నట్లయితే ఆంధ్రప్రదేశ్ కొన్ని రంగాలలో వెనుకబడి ఉందని చెప్పనచ్చు. కాని గ్రంథాలయ రంగంలో మాత్రం అన్ని రాష్ట్రాలకంటె ముందు ఉంది. అందరూ ప్రశంసించదగిన కార్యాలు యీ రంగంలో చేయబడ్డాయి. ఇంతకు ముందు అమలులోగల మద్రాస్, హైదరాబాదు శాసనాలలోని లోపాలను సర్దుబాటు చేయబడి అనేక విశిష్టలక్షణాలతో ఆంధ్ర ప్రదేశ్ పౌర గ్రంథాలయ చట్టం రూపొందించ బడింది.

ప్రత్యేక శాఖ :

1950 నుండి అమలులోగల మద్రాస్ పౌర గ్రంథాలయచట్ట ప్రకారం విద్యాశాఖ డైరెక్టరుగారి అధీనంలో గ్రంథాలయాలు పనిజేస్తుండేవి. కొంతకాలంపాటు గ్రంథాలయాల నిర్వహణ స్పెషలాఫీసరు, డిప్యూటీ డైరెక్టరు మొదలైన అధికారుల పర్యవేక్షణలో సాగుతూనే ఉండేది. ఐనప్పటికీ పూర్తి అధికారాలులేని ప్రత్యేక డైరెక్టరు లేని లోపం స్పష్టంగా కనబడుతూ వుండేది. ఈ లోటును గమనించిన గ్రంథాలయోద్యమ కార్యకర్తలు ప్రత్యేక డైరెక్టరు ఉండవలసిన అవసరాన్ని పలుమార్లు నొక్కి చెబుతూ వచ్చారు.

ఈ లోటును సరిజేయడానికి ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ చట్టంలో ప్రత్యేకంగా పౌర గ్రంథాలయ శాఖ నిర్మాణం చేయడానికీ, ప్రత్యేకంగా డైరెక్టరును నియమించడానికీ అవకాశం కల్పించబడింది. ఈ విధంగా గ్రంథాలయాలకోసం ప్రత్యేక శాఖ

తెలుగు సాహిత్యంలో ఆణిముత్యాలు

ఆరికెపూడి (కోడూరి) కాసల్యాదేవిగారి

ర చ న లు

1130/89	శంఖుతీర్థం	నవల	7-50
3914/1564	కల్యాణ మందిర్	,,	6-00
3915/1565	చక్రవాకం	,,	6-00
3916/1566	ధర్మచక్రం	,,	6-00
3917/1567	ప్రేమనగర్	,,	5-00
3918/1568	బదనిక	,,	4-00
3919/1569	భాగ్యచక్రం	,,	6-00
3920/1570	సంసార చక్రం	,,	4-00
1653/945	శాంతినికేతన్	,,	7-50
*	చక్రనేమి	,,	10-00
1889/1182	శోభకృతు	కథలు	4-00
1890/1183	సుప్రభాతం	,,	4-00

ప్రతులకు:

నవభారత్ బుక్ హౌస్

ఏలూరు రోడ్, విజయవాడ-2

ఏర్పరచడంలో ఆంధ్రప్రదేశ్ భారతదేసంలో ఎంతో ముందంజ వేసింది. ఇందువలన యీ శాఖను విశేషంగా అభివృద్ధి చేయడానికి వీలుకలిగింది. ప్రభుత్వ గ్రంథాలయాలను, స్థానిక సంస్థల గ్రంథాలయాలను విస్తృతపరచడానికి, సహాయక గ్రంథాలయాలకు జిల్లా గ్రంథాలయ సంస్థల నిధులనుండి గ్రాంటు మంజూరు చేయడానికి వీలుకలిగింది. అంతేగాక పంచవర్ష ప్రణాళికక్రింద ప్రగతిశీలమైన అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుకలిగింది. స్వతంత్రంగా అనేక పథకాలు నిర్వహించడనికి అవకాశం లభించింది.

ప్రత్యేక డైరెక్టరు :

గ్రంథాలయాల నిర్వహణ నిమిత్తం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడం జరిగిందేగాని ప్రత్యేక డైరెక్టరు నియామకం జరుగలేదు. ఇంతకు ముందువలె కార్యకలాపాలు జరిగిపోతున్నవి. ఒక శాఖకు ప్రత్యేక డైరెక్టరు లేకపోవడంవలన పరిపాలనారంగంలో అనేక చిక్కులున్నాయి. పనులు జరగటంలో జాప్యం హెచ్చుకావడానికి వీలున్నది. ఈ పరిస్థితులను గమనించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంతకు ముందుగల డిప్యూటీ డైరెక్టరు పదవిని రద్దుచేసి, డైరెక్టర్ పదవిని సృష్టించింది.

గ్రంథాలయాల అభివృద్ధి :

వివిధ యూజమాన్యాలనుబట్టి యింతకుముందు వివరించినట్లు పౌర గ్రంథాలయాలను మూడు తరగతులుగ విభజించుకోనచ్చును. ఈ మూటిలో 1970-71 లో జరిగిన అభివృద్ధిని వివరించడానికి గత మూడు సంవత్సరాలలోని ప్రగతిని తులనాత్మకంగా పరిశీలించడానికి యీ అధ్యాయంలో కొంతవరకు ప్రయత్నం జరుగుతుంది. గ్రంథాలయశాఖ అధీనంలోగల గ్రంథాలయాల సమాచారం లభించడం వలన యిచట దానికి ప్రాధాన్యం యివ్వబడింది. ప్రభుత్వంనుంచి

సహాయం పొందుతున్న, పొందని గ్రంథాలయాల విషయంలో మాత్రం విహంగావలోకనం చేయబడింది.

నూతన గ్రంథాలయాలు :

గ్రంథాలయం నిరంతరం పెరిగే సంస్థ. ఈ సంస్థను స్థాపించడం కష్టంకాదు. వానిని నిర్వహించడం, పెరుగుతోన్న అవసరానికి తగినట్లు అభివృద్ధిచేయడమే కష్టసాధ్యమైన విషయం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొనే ప్రభుత్వంగాని, స్థానిక గ్రంథాలయ సంస్థలుగాని, యితర స్థానిక స్వపరిపాలన సంస్థలుగాని, ప్రయివేటు సంస్థలుగాని, గ్రంథాలయాలను స్థాపిస్తూ ఉంటాయి. ఇటీవల దేశంలో వ్యాపించిన ఆర్థికమాద్యం వలన ఇదివరకు స్థాపించినంత వేగంగా యిప్పుడు గ్రంథాలయాలను స్థాపించడానికి అవకాశం లేకున్నది. ఐనప్పటికి వీలున్నంతవరకు గ్రంథాలయాల స్థాపన జరుగుతూనే ఉన్నది. 1970-71 ఆర్థిక సంవత్సరకాలంలో ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రంథాలయాలను స్థాపించలేదు. రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థల తరఫు 35 శాఖా గ్రంథాలయాలు, 2 పుస్తక పంపిణీ కేంద్రాలు (బుక్ డిపాజిట్ సెంటర్లు) మరికొన్ని ప్రయివేటు గ్రంథాలయాలు స్థాపించబడినవి. ఈ గత మూడు సంవత్సరాల కాలంలో నూతనంగా స్థాపించబడిన గ్రంథాలయాల ప్రగతి యిలా ఉంటుంది.

సంఖ్య	వివరం	1968-69	1969-70	1970-71
1	ప్రభుత్వ గ్రంథాలయాలు	—	—	—
2	శాఖా గ్రంథాలయాలు	48	9	35
3	పుస్తక పంపిణీ కేంద్రాలు	71	—	2
4	సహాయక గ్రంథాలయాలు	127	32	18

పెనుకటి సంవత్సరాలతో పోల్చుచున్నట్లయితే 1970-71 లో నూతన గ్రంథాలయాల స్థాపన చురుకుగా సాగలేదు. పుస్తక పంపిణీ

కేంద్రాలలో కొన్ని తగ్గిపోయాయి. కొన్ని కొత్తవి వచ్చాయి. ఇంకులకు కారణం సంస్థల ఆర్థిక లోపం ప్రధానం కావచ్చును. సంస్థల ఖర్చు పెరుగుచున్న రీతిలో ఆదాయం పెరగడంలేదు. స్థానిక సంస్థలు గ్రంథాలయ సెస్సును సకాలంలో జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించడంలేదు.

గ్రంథాలయ సేవ :

పౌర గ్రంథాలయ సేవలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. భారతదేశాని కంతటికీ ఆదర్శప్రాయమైన రీతిలో గ్రంథాలయసేవ పల్లెలలో పట్నాలలో జరుగుతూ ఉంది. సిద్ధాంత రీత్యా చూచినట్లయితే ఏ పౌర గ్రంథాలయంలోనైనా—

1 జాతి, మత, కుల, వర్ణ వివక్షత లేక అందరికీ సమానస్థాయిలో ప్రవేశముండాలి.

2 చదువరులనుండి ఏవిధమైన రుసుం (దరావతు లాంటివి తప్ప) వసూలు చేయకుండా ఉండాలి.

3 నిర్వహణ సాధ్యమైనంతవరకు పౌరనిధుల నుంచే జరుగుతుండాలి

4 పాఠశాలలకు పోయి చదువుకొనే అవకాశం లేనివారికిగాని, ఉన్న విజ్ఞానాన్ని పెంచుకోడానికిగాని అవకాశాలుండాలి. స్వయంవిద్యను ప్రోత్సహించాలి.

5 సమాజంలోని అన్ని తరగతులకు, అన్ని వృత్తులకు సంబంధించిన పుస్తకాలు ఉండాలి.

ఈ రెండు నియమాలు ఆంధ్రప్రదేశ్ లోని పుస్తకాలయాలలో చాలభాగం ఆచరణలో ఉన్నవనే చెప్పాలి.

సేవావిధానం :

రాష్ట్రంలోని పౌరగ్రంథాలయాలచే పౌరుల అభిరుచికి తగినట్లు పుస్తకాలు పత్రికలు తెప్పించబడుచున్నవి. ప్రతిగ్రంథాలయంలోనూ

పుస్తకాలను అరువిచ్చు విభాగం, సమాచార విభాగం, బాలవిభాగం, పత్రికల విభాగం మొదలైనవి వీలున్నంతవరకు ప్రతిగ్రంథాలయంలో ఏర్పాటు చేయబడుతున్నాయి. అందరికీ అందుబాటులోగల సాధారణ మొత్తాన్ని దరావత్తుగా ఉంచుకొని పుస్తకాలు అరువుగా యివ్వబడుతున్నాయి. ఈచితంగా గ్రంథాలయాలను ఉపయోగించుకోవడానికి అవకాశం కలుగుతున్నది. దరావతు చెల్లించి పుస్తకాలను యింట్లకు తీసుకు వెళ్ళేవారిని సభ్యులంటాము గత మూడు సంవత్సరాల కాలంలో మనరాష్ట్రంలో గ్రంథాలయాలను ఎలా ఉపయోగించుచున్నదీ యీ దిగువ పట్టిక నలన తెలుస్తుంది.

సంఖ్య	వివరాలు	1967–68	1968–69	1970–71
1	సంభ్యలు	1,09,880	1,00,204	1,27,061
2	గ్రంథాలయాకు వచ్చినవారు	1,53,31,000	1,50,04,242	1,51.14,331
3	గ్రంథాలయాలలో చదువుకున్న పుస్తకాలు (రోజుకు)	55,68,000	43,37,438	43,42,031
4	గ్రంథాలయానుండి అరువుగా తీసుకువెళ్ళిన పుస్తకాలు (రోజుకు)	53,80,000	43,88,407	48,97,646

పైపట్టిక చూచినట్లయితే పెరుగుదల తగినంత ఉత్సాహంగా లేదు. ఇందుకు ప్రధానంగా రెండు కారణాలున్నాయి. 1970 లో రెండు మాసాలు యన్ జి ఓల సమ్మె జరిగి కొన్ని పెద్ద గ్రంథాలయాలు మూతపడ్డాయి. తగిన నిధులు లేకపోవడం వలన జిల్లా గ్రంథాలయ సంస్థల గ్రంథాలయాలలో పెనుకటి ఉత్సాహంలేదు. గ్రంథాలయాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలుస్తూంది. త్వరలో యీ ప్రయత్నాలు ఫలితవంతం కాగలవని నమ్మకాము.

పుస్తకాలు : పత్రికలు :

గ్రంథాలయాలను పుస్తకాలు పత్రికలు ప్రాణతుల్యమైనవి. ఇవి ఎంత ఎక్కువగాఉంటే అంత మంచిది. విదేశాలలో గ్రంథాలయ

నిర్వహణకు ఖర్చుపెట్టే మొత్తంలో సగభాగం పుస్తకాలకు పత్రిక లకు ఖర్చుపెడతారు. మనం యింకా అంతకు ముందుకు పోలేదు. మనం మొత్తం ఖర్చులో 10 శాతం మాత్రం యీ పద్దుక్రింద ఖర్చు పెట్టడానికి వీలుకలుగుతుంది. గత రెండేళ్ళ కాలంలో పుస్తకాల పెరుగుదల యీ దిగువ పటికలో వివరించబడింది.

టి

సంఖ్య	వివరాలు	1969–70 లక్షలలో	1970–71 లక్షలలో
1	ప్రభుత్వ గ్రంథాలయాలు	2–66	2–75
2	జిల్లా గ్రంథాలయ సంస్థల గ్రంథాలయాలు	21–90	22–61
3	సహాయక గ్రంథాలయాలు	11–74	11–94
	మొత్తం	36–30	37–30

జిల్లా గ్రంథాలయ సంస్థలు ప్రభుత్వం తయారుచేసిన పట్టిక నుంచే పుస్తకాలు కొనాలి. మిగతావారు పుస్తకాలన్ని సమితి నిర్ణయించిన పుస్తకాలను కొనవచ్చు. 1970–71 కాలంలో ప్రభుత్వ గ్రంథాలయాలను యీ దిగువ మొత్తం పుస్తకాల కొనుగోలుకు కేటాయించబడ్డాయి.

1 రాష్ట్రకేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు రు 50,000
2 ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం, గుంటూరు రు 40,000
3 4 ప్రాంతీయ గ్రంథాలయాలకు ఒక్కొక్కదానికి రు 15,000
4 సంచార గ్రంథాలయం, ఏలూరు రు 5,000

జిల్లా గ్రంథాలయాల సంస్థలలో పుస్తకాలను కేటాయించిన సొమ్ము కనీసం పది లక్షలైనా ఉంటుంది.

సమాచార సేవ:

తెలుగులో లభించే ఆచూకీ గ్రంథాలు చాల తక్కువ. విజ్ఞాన సర్వస్వాలు, నిఘంటువులు, దర్శినులు అన్నీ కలుపుకొని ప్రపంచ

లెక్క పెట్టవచ్చు. ఈ సమాచార గ్రంథాలను (రిఫరెన్స్ బుక్స్) ను చాలభాగం గ్రంథాలయాలు సేకరించినవి. ఇతర భాషలలోని యీ తరగతి గ్రంథాలనుగూడ సేకరించినవి. ఏ యూజమాన్యం క్రింద ఉన్నప్పటికీ అన్ని తరగతుల గ్రంథాలయాలలోనూ యీ సమాచార విభాగం వీలున్నంతవరకు ప్రత్యేకంగాగాని, మిగతావాటితో కలిపిగాని ఏర్పాటు చేయబడుతుంది. ఈ విషయంలో హైదరాబాద్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలోనూ, గుంటూరు ప్రాంతీయ గ్రంథాలయంలోనూ, వేటపాలెం సారస్వత నికేతనంలోనూ గల ఆచూకీ విభాగం ప్రత్యేకంగా పేర్కొనదగింది. విశేషించి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున విజయవాడలోనూ, మచిలీపట్నంలోనూ రిఫరెన్స్ గ్రంథాలయాలే నిర్వహింపబడుతున్నవి. ఈ సంవత్సరం ఏలూరులో ప్రత్యేకంగా రిఫరెన్స్ గ్రంథాల విభాగం ప్రారంభించబడింది. ఇలాగే ప్రతి జిల్లాలోనూ ఇదే తీరుగా కనీసం జిల్లాకు ఒక కేంద్రంలోనైనా రిఫరెన్స్ గ్రంథాలయం లేదా అన్ని హంగులుగల రిఫరెన్స్ విభాగం ఏర్పరచవలసిన అవసరం ఎంతైనా కనిపిస్తోంది.

ప్రస్తుతం యీ సమాచార విభాగాలలో చదువరి కోరిన పుస్తకాన్ని మాత్రం తీసియివ్వడం జరుగుతోంది. ఇంతమాత్రంచేత గ్రంథపాలకుని విధి పూర్తైనట్లుగాదు. చదువరి కోరిన సమాచారాన్ని సంపాదించడంలో గ్రంథపాలకుడు పూర్తిగా సహకరించవలసి యుంది అవసరమైతే గ్రంథపాలకుడే అనేక గ్రంథాలను పరిశీలించి చదువరికి సమాచారాన్ని అందజేయవలసిఉంది. అప్పుడే యీ విభాగ కార్యక్రమం జయప్రదమౌతుంది. ఈ విభాగానికి సేకరించే గ్రంథాలలో ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఆ యా జిల్లాకు సంబంధించిన ప్రతి అంశంమీద సమాచారాన్ని సేకరించి ప్రత్యేకంగా ఫైల్సురూపంలో భద్రపరచవలసిన అవసరం ఎంతైనా కనిపిస్తోంది.

పాఠ్యగ్రంథాల విభాగం :

ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రతి విద్యార్థి పాఠ్య గ్రంథాలన్నిటికీ కొనడం అంత సులభమైన పనిగాదు. కళాశాలలోనూ, పాఠశాలలోనూగల గ్రంథాలయాలలో వీలైనన్ని హెచ్చు ప్రతులు సేకరించి ఉంచడానికి తగిన అవకాశాలు కనిపించటంలేదు. అంచేత పౌర గ్రంథాలయాలే తమ సేవలో ఒక భాగంగా పాఠ్య గ్రంథాలను కూడ పాఠకులకు అందజేయవలసి ఉంది. ఎంతో కాలంనుంచి రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం తరఫున పాఠ్య గ్రంథాల విభాగం ఎంతో విజయవంతంగా పనిజేస్తున్నది. ఈ విభాగం ఉదయం 8 గం నుండి అర్ధరాత్రి 12 గం వరకు .. రోజుకు 16 గంటలు పనిజేస్తున్నది. కళాశాలల, విశ్వవిద్యాలయాల స్థాయిలో విద్యార్థులకు అవసరమైన పాఠ్య గ్రంథాలు యిచట ఉపయోగింపబడుతున్నవి. దాదాపు యిదే స్థాయిలో హైదరాబాదు – సికింద్రాబాదు జంటనగాల స్థానిక గ్రంథాలయ సంస్థ తరఫున హిమాయత్ నగర్, ఖైరతాబాద్ మొదలైన ప్రాంతాలలో పాఠ్యగ్రంథాల విభాగాలు ఏర్పాటుచేయబడి అపారంగా సేన జేస్తున్నవి. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున ఏలూరులో పనిజేసే పాఠ్య గ్రంథాల విభాగం సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గం వరకు పనిజేస్తున్నది. హైదరాబాదు మినహాయించి, జిల్లాస్థాయిలో తొలిసారిగా యీ జిల్లాలోనే పాఠ్య గ్రంథాల విభాగం ప్రారంభమైంది.

బాలలకు గ్రంథాలయాలు :

నేటి బాలలకు తీర్చి దిద్దడంలోనే రేపటి దేశం ఆధారపడి ఉంటుందని అందరూ గమనించిన విషయమే. వారిలో విజ్ఞానవికాసాలను పెంపొందించడమేగాక, వారిని ఉత్తమమార్గంలో పెట్టడంలో, హేతుయుక్తమైన ఆలోచనలో పెట్టడంలో గ్రంథాలయాల పాత్ర తక్కువదికాదు. ఈ అవసరాన్ని గ్రంథాలయ పాలకవర్గాలు గమనించి

యిందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడుతున్నాయి. హైదరాబాదు, రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలోని బాలలవిభాగం యిటీవల పూర్తిగా పునర్వ్యవస్థీకరింపబడింది. బాలల వినోదకేంద్రంగా, విజ్ఞానకేంద్రంగా తీర్చిదిద్దబడింది. గ్రంథాలయశాఖ తరఫున బాలసాహిత్యం ప్రచురించే ప్రయత్నాలు చేయబడుతున్నాయి. ఇంతేగాక రాష్ట్రప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహింపబడుతూన్న 'బాలభవన్' గూడ బాలలకు చక్కని సేవజేస్తున్నది.

అంధులకు గ్రంథాలయసేవ :

దురదృష్టవశాత్తూ కనుచూపు నోచుకోలేనివారి విషయంలో ప్రభుత్వం ఉదారమైన వైఖరి వహించి వారికోసం రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో ప్రత్యేకమైన విభాగం ఏర్పాటు చేయబడినది. అంధులువచ్చి చదువుకోడానికి, పుస్తకాలను బయటకు తీసుకు వెళ్ళడానికి అవకాశం కల్పించ బడింది. ఈ ఏడాది అంధులు చదవడానికి వీలైన బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయీస్ బ్రెయిలీ సంస్మరణదినం జరుపబడింది. రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో అంధులకోసం అనేక ఏర్పాట్లు చేయబడుతున్నాయి. బ్రెయిలీ గ్రంథాలు తయారు చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.

మహిళల గ్రంథాలయాలు :

మహిళాలోకంలో విద్యావికాశం కలిగించేందుకు హైదరాబాదు, ఏలూరు, తణుకు, విశాఖపట్నం, కర్నూలు, ఖమ్మం మొదలైన పట్నాలలో ప్రత్యేక గ్రంథాలయాలు స్థాపించబడ్డాయి. ఇవిగాక అనేక శాఖా గ్రంథాలయాలలో మహిళా విభాగాలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో సాధారణ గ్రంథాలతోబాటు మహిళాలోకాని కవసరమైన గృహనిర్వహణశాస్త్రం, అల్లికలుకుట్లు, ఆరోగ్యం మొదలైన విషయాలపై గ్రంథాలు తెప్పించబడుతున్నాయి.

గ్రంథాలయ సహకారం :

వేలు లక్షల సంఖ్యలో పుస్తకాలున్నప్పటికీ ఒక్కొక్కప్పుడు చదువరి కోరిన పుస్తకాలను గ్రంథాలయం అందజేయలేని స్థితిలో ఉండవచ్చును. ఆ పరిస్థితిలో చదువరిని నిరాశ పరచడం గ్రంథాలయ విధానం కాదు. ఇతర గ్రంథాలయాల నుంచి సంపాదించైనా, చదువరికి పుస్తకాలు అందజేయనలసియుంది. దాన్నే గ్రంథాలయ సహకారం అంటాము. ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ చట్టంలో యీ సహకార విధానం అమలు పరచడానికి అవకాశముంది. దీనిని అనుసరించి ఉన్నత పాఠశాలలోగల గ్రంథాలయాలు – పౌర గ్రంథాలయాలు పుస్తకాలను పరస్పరం యిచ్చిపుచ్చుకొనే అవకాశం కల్పించబడింది. అంచెలవారీగా యీ విధానాన్ని కళాశాలలలోని గ్రంథాలయాలకు, ప్రత్యేక గ్రంథాలయాలకు వ్యాపింపజేయాలనే ప్రతిపాదన ప్రస్తుతం ఆలోచనలో ఉంది.

గ్రంథాలయ సహకారం సక్రమంగా అమలు పరచడానికి రాష్ట్రంలో ప్రసిద్ధ గ్రంథాలయాల తాలూకు సమీక్షత సూచి (యూనియన్ కేటలాగు) తయారుచేసే కార్యక్రమాన్ని యింతకు ముందే గుంటూరులోని ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం చేపట్టింది. ఎంతో శ్రద్ధాసక్తులతో ఎన్నో వేల రూపాయల వ్యయంతో తయారు చేయబడిన యీ సూచి తొలిదశ నిర్మాణం పూర్తయింది. ఈ సూచీని ముద్రించి అందరికీ అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ పని పూర్తయినప్పుడు చదువరికి గ్రంథాలయాలు కల్పవృక్షంలాగ ఉండగలవనడంలో సందేహంలేదు.

వార్తా పత్రికలు :

భారతదేశంలో వేలసంవత్సరాలనుంచి లిపి వాడుకలో ఉంది. రాళ్ళు, లోహాలు, భూర్జపత్రాలు, తాటియాకులపై వ్రాత జరుగుతూ వచ్చింది. గత మూడు నాలుగు వందల ఏళ్ళనుంచే అచ్చు ముచ్చటలు

అమలులోనికి వచ్చాయి. అయితే ఆసరికే చాలభాగం వ్రాతప్రతులు మానవాళి అజాగ్రత్తవలన పశుత్వంవలన నష్టమైపోయాయి. పోయినవి పోగా యిప్పటికీ పేలసంఖ్యలో వ్రాతప్రతులు అదృష్టవశాత్తు మిగిలి ఉన్నవి. భారతీయ సాహిత్యంలోని మేలిరత్నాలు యిప్పటికీ అనేకం అముద్రితంగానే ఉండిపోయినవి. మన సంస్కృతీ సంపన్నతను పెంపొందించుకోడానికి వీటిని భద్రపరచవలసిన అవసరం ఎంతో ఉన్నది. లభ్యమౌతున్న వ్రాతప్రతులలోని పాఠభేదాలను సమస్యయ పరచి ముద్రించవలసియున్నది. ఈ పని ఛార్లెస్‌బ్రౌన్ కాలంనుండి నేటివరకు జరుగుతున్నప్పటికీ యిప్పటికీ ముద్రణ జరగవలసిన వ్రాతప్రతులు చాల వున్నవి. మద్రాసు ప్రభుత్వం క్రింద మన తాలూకు తెలుగు వ్రాతప్రతులు తిరుపతి తరలించబడి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థలో భద్రపరచబడినవి. ఇవికాక నిజాంప్రభుత్వకాలం నుంచీ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో భద్రపరచబడిన అరబిక్, పర్షియన్, ఉర్దూ భాషలలోని వ్రాతప్రతులు సుమారు 17,500 ఉన్నవి. వీటితో బాటు దేశంలో అనేకమంది శ్రీమంతులవద్ద, పండితులవద్ద గ్రంథాలలోనూ, యితర సంస్థలలోనూ గల వ్రాతప్రతులను సేకరించి వాటికి ప్రత్యేకంగా ఒక గ్రంథాలయం స్థాపించవలెననే ఆలోచన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చాలాకాలంగా ఉంది.

ఎట్టకేలకు యీ సంవత్సరాంతానికి హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రాచ్య లిఖిత ప్రతుల భాండాగారాన్ని స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. అయితే యింతకుముందు ఊహించినట్లు యీ వ్రాతప్రతుల గ్రంథాలయాన్ని పౌరగ్రంథాలయాలశాఖ తరఫున గాక ప్రాచీనపత్ర పరిరక్షణశాఖ (డిపార్ట్‌మెంటు ఆఫ్ ఆర్కైవ్స్) ఆధ్వర్యంలో స్థాపించినది. దీనిని 1969 జూలై 25 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ విద్యామంత్రి (శ్రీ) పి వి నరసింహారావుగారు ప్రారంభించారు. ఇందు తెలుగు, పర్షియన్, సంస్కృతం, అరబ్బీ భాషలలో వ్రాత ప్రతులున్నవి. ఎవరి యూజమాన్యమైనప్పటికీ యీ వ్రాత ప్రతుల గ్రంథాలయం స్థాపించబడింది. అది ఆధునిక విధానాలపై

నిర్వహింపబడినపుడు పండితులకు, పరిశోధకులకు అది అపూర్వంగా ఉపయోగపడగల దనడంలో సందేహం లేదు.

సాంకేతిక ప్రగతి :

గ్రంథాలయసేవ శాస్త్రబద్ధంగా జరుగవలెనంటె వర్గీకరణ, సూచీకరణ మొదలైన కార్యక్రమాలు నిర్దిష్టంగా జరగాలి. పెరుగు తోన్న విజ్ఞానానికి అనుగుణంగా యివి జరగాలి. దీనిని గమనించి దాదాపు అన్ని గ్రంథాలయాలలో శిక్షణ పొందిన గ్రంథపాలకుల నియామకం జరుగుతోంది వర్గీకరణకు దశాంశ వర్గీకరణ విధానం అన్ని జిల్లాలలోనూ ప్రవేశపెట్టబడినది. సూచీకరణకు హెచ్చుభాగం ఆంగ్లో - అమెరికన్ కోడ్‌ను అనుసరించి నిఘంటు సూచీ విధానము, ఒకటి రెండు జిల్లాలలో వర్గీకృత సూచీ విధానము ప్రవేశపెట్టబడింది.

సిబ్బంది :

గ్రంథాలయసేవ ఒక ప్రత్యేకమైన ఆశయం గలది. అనాసక్త యోగ ప్రవృత్తి కలది. అందుచేత మామూలు ఉద్యోగులవలెగాక యిందు పనిజేసేవారికి కొన్ని ప్రత్యేక లక్షణాలుండాలి, సేవానిరతి, సహనం, సాహసం, ఓర్పుతో బాటుగా సాహిత్యాభిలాష, ఉద్యమమందు ఆసక్తి వున్నపుడే పని రాణింపుకు వస్తుంది. అప్పుడే గ్రంథాలయోద్యమం జయప్రదమౌతుంది. దాదాపు డెబ్బయి సంవత్సరాలుగా ఆంధ్రదేశంలో గ్రంథాలయాలున్నప్పటికీ శాసనం వచ్చాకనే ఉద్యోగుల అవసరం, అందునూ గ్రంథాలయ శాస్త్రంలో శిక్షణ పొందిన సిబ్బంది అవసరం హెచ్చయింది ఈ పరిస్థితిని గమనించి పౌర గ్రంథాలయశాఖ గ్రంథాలయ విద్యను యితోధికంగా ప్రోత్సహిస్తూ ఉంది. గత మూడు సంవత్సరాలకాలం శిక్షణపొందిన గ్రంథపాలకుల ప్రగతి మన రాష్ట్రంలో యిలా ఉంది.

సంఖ్య	వివరాలు	1968–69	1969–70	1970–71
1	డిప్లమా లేదా డిగ్రీ కలవారు	89	95	96
2	సర్టిఫికెట్ కలవారు	317	329	362

వీలుగాక తగిన ఉద్యోగాలు సృష్టింపబడక పోవటంవలన ఏదో ఒక పోస్టులో జీవయాత్రకోసం పనిజేస్తూ గ్రంథాలయశాస్త్రంలో శిక్షణ పొందినవారు ఈ శాఖలో మరికొందరు లేకపోలేదు. పౌరగ్రంథాలయాలశాఖ ఆర్థికపరిస్థితులు మెరుగైనపుడు వీరందరికీ అవకాశం తప్పక చూపవలసి ఉంది.

భవనాలు – పరికరాలు :

మహనీయుల మేధస్సుకు ప్రతిబింబాలైన గ్రంథాలు సమాజానికి దక్కిన పవిత్రమైన ఆస్తి. ఈ ఆస్తిని భద్రపరచి నాలుగు కాలాలపాటు వినియోగించుకోడానికి ఆదర్శవంతమైన భవనాలు కావాలి. దేశంలోగల ఆర్థిక పరిస్థితులదృష్ట్యా యిప్పటికీ ఆంధ్ర దేశంలో చక్కని భవనాలు అమరలేదు. గ్రంథాలయ ఉపయోగం దృష్టిలోగల స్వంతభవనాలు వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. మిగతా వాటిలో ఏదో పనికోసం నిర్మించి అందులో గ్రంథాలయం పెట్టినవి. వాటిని స్థానిక గ్రంథాలయ సంస్థలకు అప్పగించినవి హెచ్చుగా ఉన్నవి.

భవనాల నిర్మాణ విషయంలో యీ ఏడాదిలో చెప్పుకోదగిన అభివృద్ధి కనిపిస్తుంది. భవనాల నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థలవద్ద తగిన నిధులు లేకపోయినప్పటికీ, ముందు ముందు పరిస్థితులు మెరుగు పడగలననే దృష్టితో స్థలాల సేకరణ, భవనాల నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పౌర గ్రంథాలయ శాఖ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి బ్లూప్రింట్ తయారు చేసింది. భవిష్యత్తులో అవసరానికి తగినట్లుగా మలుచుకోడానికి వీలుగా యీ నమూనా తయారు చేయబడింది.

ఈ ఏడాదిలో నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీమతి రేబాల సుజాతమ్మగారికి చెందిన రు 2,33,000 విలువగల భవనాన్ని లక్ష రూపాయలకు సంపాదించింది. కర్నూలు జిల్లా గ్రంథాలయసంస్థ

జిల్లా కేంద్ర గ్రంథాలయ నిర్మాణానికి 40 సెంట్లు విస్తీర్ణంగల స్థలాన్ని సేకరించి 1970 జూన్ లో నాటి ఆర్థికమంత్రి కె విజయ భాస్కర రెడ్డిగారిచే శంకుస్థాపన చేయబడింది. విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర భవన నిర్మాణం ప్రారంభించినట్లు తెలుస్తూంది.

కరీంనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ స్థలాన్ని సంపాదించింది. 1971 డిశంబరులో జిల్లా కేంద్ర గ్రంథాలయ గ్రంథాలయ మంత్రి ఎ మదన్ మోహన్ గారిచే శంకుస్థాపన చేయించింది. 1972 జననరిలో తూర్పు గోదావరి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి గ్రంథాలయ మంత్రి శ్రీ ఎ మదన్ మోహన్ గారిచే శంకుస్థాపన చేయబడింది.

హైదరాబాదు నగరంలో భారీఎత్తున నిర్మించబడుతున్న నగర కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణం పని పి డబ్లు డి వారికి అప్పగించబడింది. కొన్ని సాంకేతిక యిబ్బందులవలన పని చురుకుగా సాగడంలేదు.

ఇవిగాక అనేక శాఖా గ్రంథాలయాలను భవనాల నిర్మాణపు పని చురుకుగా సాగుతున్నది. అనతికాలంలో అనేక గ్రంథాలయా లకు భవనాలు ఏర్పడగల వసడంలో సందేహంలేదు. మొత్తంమీద యీ సంవత్సరాంతంలో 7 జిల్లా కేంద్ర గ్రంథాలయాలకు, 107 శాఖా గ్రంథాలయాలకు స్వంత భవనాలు కలవు. 242 గ్రంథా లయాలు అద్దెలేని భవనాలలో ఉన్నాయి. మరో 219 గ్రంథా లయాలు అద్దె చెల్లించే భవనాలలో ఉన్నాయి.

హైపవర్ కమిటీ :

జిల్లా గ్రంథాలయ సంస్థల గ్రంథాలయాలలో అవాంఛనీయ మైన పుస్తకాలు చేరకుండా ఉండేందుకు ప్రభుత్వం గ్రంథాలయ చట్టాన్ని సవరించింది. ప్రభుత్వం తయారు చేసిన పట్టిక నుంచే పుస్తకాలు కొనాలని ఆదేశించింది. పుస్తకాలను ఎన్నిక చేసేందుకు

హైపవర్ కమిటీ నియమించింది. గ్రంథాలయ మంత్రి యీ కమిటీకి అధ్యక్షులు. ఈ కమిటీ తయారుచేసిన తొలిపట్టికలో కొన్ని లోపాలున్నా, రెండవ పట్టికలో చాలవరకు ఆ లోపాలు లేకుండా ఉన్నాయి. ముందు ముందు యీ పట్టికలు మరింత నిర్దుష్టంగా ఉండగల వనడంలో సందేహంలేదు. ఇంతవరకు ప్రభుత్వం తెలుగు, హిందీ, మరాఠీ లలో సుమారు 7000 పుస్తకాలకు పట్టికలు విడుదలచేసింది.

మరొక ముఖ్య విషయం యిచట గమనించవలసి ఉంది. పుస్తకాల రిజిష్ట్రీకు కార్యాలయాన్ని పౌర గ్రంథాలయ శాఖలో విలీనం చేయాలని చాలకాలంగా ఒక ప్రతిపాదన ఆలోచనలో ఉంది. ఈ ప్రతిపాదన కార్యరూపంలోకి వస్తే హైపవర్ కమిటీ పని మరింత సులభతరం కావడానికి వీలుంది. సాధ్యమైనంత త్వరలో పట్టి లు విడుదల కావడానికి వీలుంది.

ఆర్థిక విషయాలు :

పౌర గ్రంథాలయాలపరంగా రాష్ట్రం మొత్తం మీద ఎంత ఖర్చవుతున్నదీ తేల్చిచెప్పడం అంత సులభమైన పనిగాదు ప్రభుత్వ పరంగా జిల్లా గ్రంథాలయ సంస్థల పరంగా, స్థానిక సంస్థల పరంగా జరిగే సంస్థలకు జమాఖర్చులుంటాయి. కాని ప్రయివేటు యాజమాన్యాలు నిర్వహించే గ్రంథాలయాలకు జమాఖర్చులు సరిగా వ్రాసే అలవాటులేదు. ఈ గ్రంథాలయాలకు దానాలరూపంగావచ్చే పుస్తకాలకు వస్తుసంచయానికిగూడ వివరాలు సరిగా లభించవు. వాటి నిర్వహణ అంతంత మాత్రంగా వున్నరోజులలో యీ చెక్ డొక్కా చూసే మనిషిని వారు వినియోగించడం కష్టసాధ్యమైనపని. అంచేత జమాఖర్చులు లభించిన మొదటి రెండు సంస్థల వివరాలు మాత్రమే యిచ్చట పొందుపరచబడుతున్నాయి.

రాష్ట్రం మొత్తంమీద ప్రభుత్వవరంగా జరిగే ఖర్చు గత మూడు సంవత్సరాల కాలంలో యిలా ఉంటుంది.

1968—69 రు 23.41 లక్షలలో
1969—70 రు 37.86 ,,
1970—71 రు 38.85 ,,

ఈ మొత్తాలలో పౌరగ్రంథాలయ శాఖ నిర్వహణ ఖర్చు ప్రభుత్వ గ్రంథాలయాల నిర్వహణ, జిల్లాగ్రంథాలయ సంస్థలకు శాసన పరంగా యిచ్చే గ్రాంట్లు ప్రత్యేకగ్రాంట్లు ప్రవేటు గ్రంథాలయాలకు యిచ్చే విరాళాలు చేరిఉంటాయి.

జిల్లా గ్రంథాలయ సంస్థలు :

జిల్లాలోని స్థానిక సంస్థలు తమ అధికార ప్రాంతంలో రూపాయికి 4 పైసలు వంతున గ్రంథాలయ సెస్సు వసూలుచేసి ఆ మొత్తాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థలకు జమకడతారు. దీనికి సమానమైన మొత్తాన్ని ప్రభుత్వం విరాళంగా యిస్తుంది. గ్రంథాలయ సెస్సు ప్రభుత్వ గ్రాంటు కలియగా దీనిని "గ్రంథాలయ నిధి" అంటారు. ఈ నిధినుంచి యీ సంస్థలు తమ ఆధీనంలోని గ్రంథాలయాలను నిర్వహిస్తూ వుంటాయి. ఈ వివరాలు గత మూడు సంవత్సరాల కాలంలోను పరిశీలించినట్లయితే యీ తీరుగా వుంటాయి.

సంఖ్య	వివరాలు	1968–69 (లక్షలలో)	1969–70 (లక్షలలో)	1970–71 (లక్షలలో)
1	గ్రంథాలయ సెస్సు	15.13	20.22	18 27
2	ప్రభుత్వగ్రాంటు	10.42	18.92	17.34
	మొత్తం నిధులు	25.54	39.14	35.61

జిల్లాలవారిగా యీ నిధుల వివరాలన్నీ అనుబంధంలో యివ్వబడినాయి. పైవివరాలను తులనాత్మకంగా పరిశీలించేట్లయితే స్థానిక

సంస్థలచే జరిగే సెస్సు వసూళ్ళు నానాటికి తరిగిపోతున్నవి. ఇదే యిందు గమనించ వలసిన విషయం గూడ మరొకటున్నది. అనేక పురపాలక సంఘాలు, పంచాయితీలు లైబ్రరీ సెస్సు వసూలుచేసి జిల్లా గ్రథాంలయ సంస్థకు చెల్లించక తమ ఖర్చులకు వినియోగించు కుంటున్నవి. ఇది మరీ దారుణమైన విషయం !

రోజు రోజుకు జిల్లా గ్రంధాలయ సంస్థల ఖర్చులు పెరిగి పోతూండగా యీ సెస్సు తరిగిపోతుంటే సంస్థల అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉన్నది. అందుచేత సెస్సు సక్రమంగా చెల్లించని స్థానిక సంస్థలపై కఠినచర్యలు తీసుకొన్నపుడే గ్రంథాలయసంస్థ ముందుకు పోవడానికి వీలున్నది లేకపోతే వచ్చిన ఖర్చు జీతాలకు పెచ్చించి పుస్తకాలు, పత్రికలు కొనడానికి, యితర అభివృద్ధికరమైన పనులు నిర్వహించడానికి తగినసొమ్ము లేకపోయే ప్రమాదం రావచ్చును.

మరొక విషయం యిచ్చట గమనించవలసి యుంది. ఈ సంచిక లోని అనుబంధాన్ని మీరు పరిశీలించినట్లయితే 1970 71 సం॥ లో హైదరాబాదు నగరానికి రు 4-83 లక్షలు సెస్సు వసూలయితే, హైదరాబాదు జిల్లాకు రు 11 వేలు మాత్రమె వసూలైనది. కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నల్గొండ మొ జిల్లాలకు బహుతక్కువ సెస్సు వసూలైంది. ఈ సెస్సు ప్రభుత్వం చట్టరీత్యా యిచ్చే సమాన వాటా గ్రంథాలయాల నిర్వహణకు ఆ యా జిల్లాలకు ఏమాత్రం సరిపోదు. కనీసం జిల్లా కేంద్ర గ్రంథాలయ నిర్వహణకే సరిపోదు. అంచేత ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటురూపంలో హైదరాబాద్ నగరానికి తప్ప మిగతా జిల్లా గ్రంథాలయ సంస్థలలో ఏటేటా ప్రత్యేక గ్రాంటులను యిస్తున్నది. ఈ విధమైన గ్రాంటు 1970-71 లో రు 4,42,000/- లకు అందజేసింది. ఈ గ్రాంటుల వివరం యీ తీరుగా ఉంటింది.

సంఖ్య	జిల్లా	మంజూరు చేయబడిన మొత్తం
1	ఆదిలాబాద్	రు 59,000
2	కరీంనగర్	58,000
3	ఖమ్మం	60,000
4	మహబూబ్‌నగర్	60,000
5	మెదక్	55,000
6	నల్గొండ	55,000
7	నిజామాబాద్	11,000
8	వరంగల్	14,000
9	హైదరాబాద్ జిల్లా	65,000
	మొత్తం రు	4,42,000

ఇవిగాక పైలట్ ప్రాజెక్టు పథకం క్రింద తెరువబడిన గ్రంథాలయాలకు యీ దిగువ గ్రాంట్లు యివ్వబడ్డాయి.

1	హైదరాబాద్ జిల్లా	రు 25,000
2	కడప జిల్లా	25,000
	మొత్తం	రు 50,000

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించిన శాఖా గ్రంథాలయాల నిర్వహణకు యీ దిగువ గ్రాంట్లు యివ్వబడ్డాయి.

1	హైదరాబాద్ జిల్లా	రు 12,000
2	కడప	1,600
3	శ్రీకాకుళం	16,500
4	చిత్తూరు	20, 00
5	అనంతపూరు	1,500
6	నెల్లూరు	10,000

7	ఆదిలాబాదు జిల్లా	రు 6,000
8	నల్గొండ	5,000
9	మహబూబ్‌నగర్	5,000
	మొత్తం	రు 90,000

ఇంతేగాక మెదక్ జిల్లా సిద్దిపేట, జోగిపేటలో గ్రంథాలయ భవనాలు నిర్మించడానికి రు 20,000 మంజూరు చేయబడింది.

పరిణామిక కింద గ్రాంట్లు:

పంచవర్ష ప్రణాళికల క్రింద క్రొత్త గ్రంథాలయాలు ప్రారంభించడానికి యీ దిగువ మొత్తాలు యీ ఏడాదిలో మంజూరు చేయబడ్డాయి.

సంఖ్య	జిల్లా గ్రంథాలయ సంస్థ	ప్రారంభించబడిన శాఖా గ్రం	మంజూరైన మొత్తం
1	విశాఖపట్నం	2	రు 4,000
2	గుంటూరు	2	4,000
3	కర్నూలు	1	3,000
4	చిత్తూరు	1	3,000
5	వరంగల్	1	3,000
6	నిజామాబాద్	1	3,000
			రు 20,000

1969-70 లో ప్రారంభించబడిన శాఖా గ్రంథాలయాల నిర్వహణకు మంజూరు చేయబడిన గ్రాంట్లు.

సంఖ్య	జిల్లా గ్రంథాలయ సంస్థ	మంజూరైన మొత్తం
1	కడప	రు 6,000
2	అనంతపూర్	3,000
3	మెదక్	6,000
4	ఆదిలాబాద్	3,000
	మొత్తం	రు 18,000

ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ సంస్థలచే నిర్వహింపబడు శాఖా గ్రంథాలయాలను అభివృద్ధిపరచే నిమిత్తం యీ దిగువ మొత్తాలు మంజూరు కాబడ్డాయి.

సంఖ్య	జిల్లా గ్రంథాలయ సంస్థ	మంజూరైన మొత్తం
1	(శ్రీ)కాకుళం	రు 1,500
2	నెల్లూరు	1,500
3	అనంతపూర్	1,000
4	చిత్తూరు	1,000
5	హైదరాబాద్	2,5000
6	మొహబూబ్ నగర్	2,5000
	మొత్తం	రు 10,000

ఇన్ని విధాల ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నప్పటికీ పెరుగుతూన్న ధరల దృష్ట్యా గ్రంథాలయాల నిర్వహణకు యీ డబ్బు చాలడం లేదు. మరింత హెచ్చు మొత్తాలలో సొమ్ము మంజూరు చేయవలసి ఉంది. ఇందులకు ప్రభుత్వం పూనుకుంటుందని ఆశిద్దాం.

సహాయక గ్రంథాలయాలు :

నిజం చెప్పాలంటే ఆంధ్రదేశంలో ఉన్నన్ని సహాయక గ్రంథాలయాలు (ఎయిడెడ్ లైబ్రరీస్) భారతదేశంలో మరేరాష్ట్రంలోనూ లేవంటే ఆశ్చర్యంలేదు. గ్రంథాలయశాఖవారి లెక్కలనుబట్టి యివి మొత్తం రెండువేల వరకు ఉన్నవి. అయితే జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా సహాయం పొందే గ్రంథాలయాలు యీ ఏడాదిలో సుమారు 1800 ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ గ్రంథాలయాలు వాటి స్థోమతును బట్టి రు 50 నుంచి రు 400 వరకు విరాళాన్ని ఏటేటా పొందుతున్నవి. గత మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం యిచ్చిన విరాళాలు, తీసుకున్న గ్రంథాలయాల సంఖ్య యీ తీరుగా ఉంటుంది.

సంఖ్య	వివరాలు	1968–69	1969–70	1970–71
1	గ్రంథాలయాల సంఖ్య	1580	1472	1206
1	ప్రభుత్వ విరాళం (లక్షలలో)	1.60	1 80	1.62

ఈ విరాళంతో బాటుగా హైదరాబాదు – సికిందరాబాదు నగర గ్రంథాలయ సంస్థ తమ స్వంత నిధులనుండి వేలాది రూపాయలు ఏటేటా ప్రయివేటు గ్రంథాలయాలకు విరాళంగాయిచ్చి ఆ సంస్థలను ప్రోత్సహిస్తున్నవి. గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థలుగూడ యీ తీరుగా గ్రాంటు యిస్తున్నవి. ఈ ఉదారమైన, ఆదర్శనంతమైన విధానాన్ని మిగతా జిల్లాలు అనుసరించవలసి యుంది.

ఇతర గ్రాంట్లు :

గ్రంథాలయాల నిర్వహణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున సాధారణమైన గ్రాంట్లు యివ్వడమేగాక, కొన్ని గ్రంథాలయాల అభి

వృద్ధికి ప్రత్యేకమైన గ్రాంట్లు సాధారణ నిధుల నుంచి, ప్రణాళికా నిధుల నుంచీ మంజూరు చేస్తున్నది.

1970-71 లో ప్రభుత్వం యీ క్రింది గ్రంథాలయాలకు ప్రత్యేకమైన గ్రాంట్లు మంజూరు చేసింది.

1	శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయం హైదరాబాదు	రు 5,000
2	మలక్ పేటకాలనీ రెసిడెన్ట్స్ అసోసియేషన్ లైబ్రరీ, హైదరాబాదు	రు 5,000
3	హైదరాబాద్ లిటరరీ సొసైటీ	రు 5,000
	మొత్తం	రు 15,000

ఈ విధంగా కొన్ని గ్రంథాలయాలకు ప్రత్యేకంగా ప్రభుత్వం గ్రాంటు యివ్వడం అభిలషింప దగిందే. ఇలాటి సందర్భాలలో గ్రంథాలయ రంగంలో యాభై సంవత్సరాలకు పైగా విరామమెరుగక కృషిచేసి నేటికీ ఆరని దీపాలలాగున వెలుగుతున్న అపూర్వ గ్రంథాలయాలైన వేటపాలెం, సారస్వత నికేతనం; రాజమండ్రి గౌతమీ గ్రంథాలయం; విజయవాడ, రామమోహన గ్రంథాలయం; నెల్లూరు, వర్ధమాన సమాజం మొదలైన సంస్థలనుగూడ యికముందైనా దృష్టిలో నుంచుకొనవలసి యున్నది.

ఇదిగాక భారత ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలకు యివ్వదలచిన గ్రాంటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని భారత్ గుణవర్ధక సంస్థకు, రాజమండ్రిలోని గౌతమీ గ్రంథాలయానికి సిఫారసు చేసింది.

సమాచార కేంద్రాల కృషి :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి సమాచార పౌరసంబంధాలశాఖ రాష్ట్ర, జిల్లా, సమితి స్థాయిలో నిర్వహించే సమాచార కేంద్రాలు

ప్రధానంగా ప్రభుత్వం సమాచారాన్ని ప్రజలకు అందించడానికి ఏర్పడ్డాయని తెలుసుకొన్నాము. ఇందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2 రాష్ట్ర సమాచార కేంద్రాలను, 19 జిల్లా సమాచార కేంద్రాలను, 331 పంచాయతీ సమితి సమాచార కేంద్రాలను స్థాపించింది. ఆ యా స్థాయిలనుబట్టి సమాచార ప్రచారకులను నియమించింది.

ఆచూకీ పరికరాలు :

ఆ సమాచార కేంద్రాలలో కేటాయించబడిన మొత్తాలను బట్టి ఆచూకీ పరికరాలు తెప్పించ బడుతున్నవి. పుస్తకాలు, పత్రికలతోబాటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వముల గజెట్లు, రాష్ట్ర ప్రభుత్వముల పత్రికలు ప్రభుత్వ ప్రకటనలు, పబ్లిక్ సర్వీస్ కమీషన్ల ప్రకటనలు, చిన్న చిన్న పుస్తకములు, కరపత్రములు మొదలయిన వన్ని సేకరించ బడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ కేంద్రములలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వముల వివిధ అభివృద్ధి కార్యకలాపాలను వివరించే ఛాయాచిత్ర ప్రదర్శనలు తరచుగా జరుగుతూ ఉంటాయి.

మరికొన్ని రాష్ట్రాలు :

ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ ప్రగతికి సంబంధించిన వివరాలు తెలుసుకొందాం. ఇప్పుడు తమిళనాడు, మైసూరు, కేరళ, మహారాష్ట్రాలలో గ్రంథాలయ పురోగతికి సంబంధించిన కొన్ని వివరాలు తెలుసుకుందాం. ఎంత ప్రయత్నించి నప్పటికీ యీ రాష్ట్రాల వివరాలు పూర్తిగా లభించలేదు. లభించినంతవరకు యీ దిగువ వివరించడమైనది.

తమిళనాడు :

తమిళనాడులో 1950 నుండి పౌరగ్రంథాలయ చట్టం అమలులో ఉంది. ఈ చట్టపరంగా రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం, జిల్లా కేంద్ర

గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. 1897 లో స్థాపించబడిన కన్నెమరా పౌర గ్రంథాలయం యీ చట్టం వచ్చాక రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంగా మార్చబడింది. ఈ గ్రంథాలయంలో 1970-71 సంవత్సరాంతానికి లక్ష 70 వేల పుస్తకాలు పత్రికల సంపుటాలూ ఉన్నాయి.

ఈ ఏడాదిలో డెలివరీ ఆఫ్ బుక్స్ చట్టంక్రింద 17,786 పుస్తకాలు, 4801 పత్రికలు 281 దినపత్రికలూ వచ్చాయి. దేశంలో అచ్చవుతూన్న ప్రచురణ సామాగ్రిని తెలుసు కోడానికి యిదే ప్రధాన ఆధారం.

ఈ ఏడాదిలో యీ గ్రంథాలయానికి 1,45,692 మంది చదువరులు వచ్చారు. 7,851 సభ్యులున్నారు. 5,60,753 పుస్తకాలు అరువివ్వబడ్డాయి. ఈ గ్రంథాలయం తరఫున శిక్షణాలయం గూడ నిర్వహింపబడు తూన్నది. తమిళం బోధనా భాషగా సర్టిఫికేట్ కోర్సుకు శిక్షణ యివ్వబడుతున్నది. మొత్తంమీద యీ గ్రంథాలయ నిర్వహణకు ఏడాదికి రెండున్నర లక్షల రూపాయలు ఖర్చవుతున్నవి.

తమిళనాడు రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా గ్రంథాలయ చట్టం పనిచేయడం వలన 13 జిల్లాలలో సుమారు 1,500 వరకు శాఖా గ్రంథాలయాలు, 2300 పుస్తక పంపిణీ కేంద్రాలు పని జేస్తున్నాయి. ఇవిగాక అనేక సహాయిక గ్రంథాలయాలు పనిజేస్తున్నాయి. వీటికి ప్రభుత్వం ఆర్థికసహాయం చేస్తుంది.

మైసూరు :

మైసూరు గ్రంథాలయ చట్టం 1965 లో పాస్సైంది. 1966 నవంబరు నుంచి అమల్లోకి వచ్చింది ఈ చట్టం వలన పౌర గ్రంథాలయ శాఖ ప్రత్యేకంగా ఏర్పడింది. ఈ కారణంగా అప్పటివరకు ప్రయివేటు యాజమాన్యంలోఉన్న బెంగుళూరులోని శేషాద్రి అయ్యర్ మెమోరియల్ హాల్ తాలూకు పౌర గ్రంథాలయం రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంగా మార్చబడింది. చట్టంలో నిర్దేశించిన

అంశాల మేరకు యీ గ్రంథాలయం యీ దిగువ విభాగాలను కలిగి ఉంది.

1 కాపీరైట్ సంకలనాల విభాగం
2 అంధుల విభాగం
3 గ్రంథాలయ సహకార విభాగం
4 గ్రంథసూచి విభాగం
5 సాంకేతిక సేవా విభాగం
6 గ్రంథాలయ శాఖ పరిపాలనా విభాగం

ఈ చట్టప్రకారం రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ పాలకుడు డైరెక్టరుగా ఉంటారు.

చట్టం అమలులోకి వచ్చాక బెంగుళూరులో నగర కేంద్ర గ్రంథాలయం 1969 మేలో స్థాపించబడింది. మరొకటి హుబ్లీ-ధార్వార్ లో స్థాపంచ బడింది. ఈ కేంద్రాలు శాఖా గ్రంథాలయాలను స్థాపిస్తున్నాయి. బెల్గాం, మంగుళూరు, మైసూరులలో నగర కేంద్ర గ్రంథాలయాలు స్థాపించవలసి ఉంది. ఈ ఐదు నగరాలలో నగర గ్రంథాలయ సంస్థలు ఏర్పడ్డాయి. మరో 18 జిల్లాలలో జిల్లా జిల్లా గ్రంథాలయ సంస్థలు ఏర్పడ్డాయి. మైసూరు జిల్లాలో యీ సంస్థ యింకా ఏర్పాటు చేయాల్సి ఉంది. అప్పుడు యీ రాష్ట్రంలో గ్రంథాలయ చట్టం పూర్తిగా అమల్లోకి వచ్చినట్లవుతుంది.

ఈ రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. ఇచట అధ్యక్షులకు ఎన్నిక లేదు. ఉద్యోగరీత్యా యీ పదవిలో ఉంటారు. సిబ్బంది అంతా ప్రభుత్వోద్యోగులే. ఈ నవీన విధానం ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందో, ఉవ్యమ ప్రగతికి దోహదపడుస్తుందో చూడవలసి యుంది.

కేరళ :

కేరళ రాష్ట్రంలో గ్రంథాలయ విధానం ఒక ప్రత్యేకత గలది. ఇచట గ్రంథాలయ చట్టం లేదు. ఉద్యమవ్యాప్తిలో గ్రంథాలయ సంఘం ప్రముఖపాత్ర నిర్వహిస్తుంది. రాష్ట్రంలోగల ప్రయివేటు గ్రంథాలయాలకు ప్రభుత్వం కేరళ గ్రంథాలయ సంఘం ద్వారా గ్రాంటుల నిస్తుంది. గ్రాంటు సంపాదించడానికి ప్రతి గ్రంథాలయం సంఘంలో సభ్యత్వం కలగి ఉండాలి. ప్రభుత్వం ఏటేటా 10 లక్షల రూపాయలను గ్రాంటుగా ప్రయివేటు గ్రంథాలయాలకు యిస్తుంది. ఈ గ్రాంటు ఒక్కొక్క గ్రంథాలయానికి రు 180 నుండి 1200 వరకు ఉంటుంది. 1945 లో యీ సంఘంలో 47 గ్రంథాలయాలు మాత్రం సభ్యులుగా ఉండేవి. 1970 లో యీ సంఖ్య 3,677 కు పెరిగింది. వీటిలో 1720 గ్రంథాలయాలకు స్వంత భవనాలున్నాయి ఈ గ్రంథాలయాలలో మొత్తం 6,17,562 సభ్యులున్నారు. 66,91,311 పుస్తకాలున్నాయి.

కేరళ గ్రంథాలయ సంఘం 1970 లో రజతోత్సవం జరుపుకున్నది. ఈ సందర్భంలో అనేక నూతన పథకాలు తలపెట్టింది. నయోజన విద్యావ్యాప్తికి పంచవర్ష ప్రణాళికను తలపెట్టింది. నయోజన విద్యా ప్రచారానికి 700 గ్రంథాలయాలను ఎన్నిక చేసింది. ఇదిగాక ఆటవిక ప్రదేశాలలో ప్రయోజనాత్మక రీతిలో నయోజన విద్యా ప్రచారానికి 48 లక్షల రూపాయల పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది ఇది విద్యామంత్రిత్వశాఖ పరిశీలనలో ఉంది. ఈలోగా రెండు సమితులలో 20 కేంద్రాలు ప్రారంభించడానికి గ్రాంట్లు మంజూరయ్యాయి. ఇవి త్వరలో ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

గ్రంథాలయ సంఘం తరఫున గ్రంథలోకం అనే పత్రిక కూడ ప్రచురింపబడు తున్నది. సంఘంలో ఒక భాగమైన సుహృత సమితి నెలకోసారి సమావేశమౌతుంది. దీనిలో రచయితలు, కవులు,

సంపాదకులు, ప్రచురణ కర్తలు సభ్యులు నేటికి 200 వరకు సభ్యులు పెరిగారు. సభ్యత్వం ఉచితం. ఈ సమితిలో మలయాళ సాహిత్యం వివిధ దృక్పథాలలో చర్చించబడుతుంది.

ఇంతకాలమూ హరిజన సంక్షేమశాఖచే నిర్వహించే 72 గ్రంథాలయాలను యీ సంఘం అప్పగించుకుంది. ఈ సంఘకృషితో యీ హరిజన సంక్షేమశాఖలు బాగా వృద్ధయినాయి. అంతేగాక యీ సంఘం 22 జైళ్ళనుగూడ పుస్తకాలను అందజేస్తుంది. ఈ విధంగా ఈ సంఘం భారతదేశ గ్రంథాలయ సంఘాలలోకెల్ల అపూర్వమైన కృషిచేస్తుంది. వీరి కృషి ఎల్లరకు అనుసరణీయము.

సజీవ గ్రంథాలయం :

సజీవ గ్రంథాలయం అనే పేరు ఎలా వచ్చిందో తెలుసా? వేల సంవత్సరాల క్రిందట ఇటలీ దేశంలో ఒక కోటీశ్వరుడు ఉండేవాడు. తొలిసారిగా వారికి సజీవ గ్రంథాలయం ఏర్పాటు చేయాలనే సంకల్పం కలిగింది. డబ్బున్నవాడు తలచుకుంటే కానిదేముంది. అందుకోసం వందలాది బానిసలను కొన్నాడు. ఒక్కొక్క బానిసచేత ఒక్కో గ్రంథం వల్లెవేయించాడు. ఆ గ్రంథం పేరే ఆ బానిసకు పెట్టాడు. "ఇలియడ్" అని పిలవగానే ఆ తాలూకు బానిసవచ్చి ఆ గ్రంథాన్ని ఏకరువు పెట్టేవాడు. ఇలియడ్ గ్రీకు భాషలో ప్రసిద్ధ కావ్యం. ఈ విధంగా ఆ శ్రీమంతుడు సజీవ గ్రంథాలయం మోజు తీర్చుకున్నాడు.

గ్రంథాలయ సంఘాలు : సదస్సులు

జాతీయ, రాష్ట్రీస్థాయి సంఘాలు :

సమాజానికి జనజీవాలు సమకూర్చగల వాటిలో గ్రంథాలయాలు ప్రధానమైనవి. చిరకాలంగా ఏదోరూపంలో గ్రంథాలయాలున్నవి. అయితే గ్రంథాలయ సంఘాలు లేకపోవడంవలన వాటికంత ప్రాచుర్యం లభించలేదు. వెనుకటి పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ సంఘ బలానికి ఆదరంగల ప్రజాస్వామిక దినాలలో గ్రంథాలయ సంఘాల అవసరం ఎంతో కనిపిస్తోంది. దీనిని గమనించి యీ శతాబ్దంలో రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో అనేక సంఘాలు ఏర్పడి ఉద్యమ వికాసానికి యతోధికంగా తోడ్పడు తున్నవి. కాలగమనంలో కొన్ని సంఘాలు మటుమాయంకాగా యీ దిగువ ఉదహరించిన సంఘాలు నేడు పనిచేస్తున్నవి.

వరుస సంఖ్య	సంఘం	కేంద్ర స్థానం	స్థాపన
1	ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం	విజయవాడ	1914
2	ఆంధ్రప్రదేశ్ Z G S ఉద్యోగుల సంఘం	అనంతపురం	1971
3	అకాడమీ ఆఫ్ లైబ్రరీసైన్సు అండ్ డాక్యుమెంటేషన్	హైదరాబాదు	1965
4	ఆంధ్రప్రదేశ్ కళాశాలల గ్రంథాలయ సంఘం	విజయవాడ	1965

రాష్ట్రస్థాయిలో కొన్ని సంఘాలు :

5	మహారాష్ట్ర గ్రంథాలయ సంఘం	బొంబాయి	1921
6	బెంగాల్ ,,	కలకత్తా	1925
7	మద్రాస్ ,,	మద్రాసు	1939
8	కేరళ ,,	త్రివేండ్రమ్	1945
9	ఢిల్లీ ,,	ఢిల్లీ	1953
10	ఉత్తరప్రదేశ్ ,,	వారణాసి	1956
11	మైసూరు ,,	బెంగుళూరు	1962

అఖిల భారత స్థాయిలో కొన్ని సంఘాలు :

12	భారత గ్రంథాలయ సంఘం	ఢిల్లీ	1933
13	ప్రత్యేక గ్రంథాలయాల, సమాచార కేంద్రాల సంఘం	కలకత్తా	1955
14	భారత కళాశాలల గ్రంథాలయసంఘం	హైదరాబాదు	1967
15	భారత గ్రంథాలయాల సంఘాల సమాఖ్య	వారణాసి	1967

వాస్తవానికి ఒక సంవత్సరకాలంలో అన్ని సంఘాలు చేసిన కృషిని వివరించడం స్థలాభావంచేత యీ దర్శినిలో వీలుపడలేదు. ఆంధ్రప్రదేశ్, జాతీయ స్థాయిలలోని సంఘాలు, యీ ఉద్యమానికి చేయూత నిస్తున్న, యితర అధికార సంస్థలకు సంబంధించిన వివరాలకు మాత్రం యీ అధ్యాయంలో అవకాశం యివ్వడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం :

తెలుగునాట గ్రంథాలయోద్యమానికి పెన్నెముకగా నిలచిన సంస్థలలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ప్రధానమైనది. గత యాభై సంవత్సరాల కాలంలో యీ సంఘం ఆంధ్రదేశంలో వెలసిన అనేక ఉద్యమాలకు బాసటగా నిలచి ఆంధ్రుల సర్వతోముఖ

వికాసానికి కృషి చేస్తూ వచ్చింది. అనేక కార్యక్రమాలతో బాటు ప్రజల్లో గ్రంథాలయాభిమానాన్ని పెంపొందించడానికి తోడ్పడింది. గ్రంథాలయ చట్టం వచ్చాక యీ సంఘం నిర్వహించే కార్యక్రమాలు బాగా తగ్గిపోయాయి. గత రెండు దశాబ్దాల కాలంలో సంఘం సాధించిన ప్రత్యేక కార్యక్రమం అంటూ ఏమీలేదు. కాగా అప్పుడప్పుడు రాష్ట్రస్థాయిలో గ్రంథాలయ మహాసభలు జరుపుతుంది. అందుఅనేక తీర్మానాలు చేయబడుతుంటాయి. ఈ తీర్మానాలపై జరిగే పని ఏమీ ఉండదు. అది రాష్ట్ర సంఘ స్థితి.

జిల్లాశాఖల కృషి :

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి నామమాత్రంగా అన్ని జిల్లాలలో సభ్యులున్నారు. జిల్లా శాఖలు ఉన్నవి. వీటిలో అధిక భాగం జిల్లా గ్రంథాలయ సంస్థలలో సభ్యత్వం కోసం ఏర్పడినవే. ఆ పని పూర్తికాగానే వీటి కార్యక్రమం కనిపించదు. గ్రంథాలయాలకు, గ్రంథపాలకులకు యీ సంఘాలు దూరంగా ఉండటం ఒక విశేషం. పనిజేసే వాటిలో గుంటూరు, తూర్పు గోదావరి, కరీంనగర్ జిల్లాలు ముఖ్యమైనవి. గుంటూరుజిల్లా సంఘం 1971 మే 8, 9 తేదీలలో గుంటూరు స్థానిక రెడ్‌క్రాస్ హాల్‌లో గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘం తరఫున గ్రంథాలయ సదస్సు జరిగినది. గ్రంథాల కార్యదర్శి శ్రీ గారపాటి రామారావు స్వాగతం పలికారు. గుంటూరు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వర రావు అధ్యక్షత వహించారు. సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుడివాడ పుల్లారావు స్వాగతోపన్యాసం చేశారు. జిల్లాసంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త సందేశాలను చదివారు. సంఘం అధ్యక్షులు శ్రీ చిర్రావూరు నాగభూషణాచార్యులు చర్చా పత్రాన్ని సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల డైరెక్టరు శ్రీ కె వి వి సుబ్బరాజు సదస్సును ప్రారంభిస్తూ గ్రంథాలయ సంఘాలు లోన్ని

చోట్ల మాత్రమే పనిచేస్తున్నాయని, ఈ సంఘాలు చాల అవసరమనీ, సంఘాలు సలహాలను ఇస్తుంటే మెచ్చుస్థాయిలో గ్రంథాలయాలను నడపడానికి అవకాశం వుంటుందని, గ్రంథాలయ సంస్థలకు అంచనాల ప్రకారం ఆదాయం రాపడంలేదని, ఇవి ఆర్థిక చిక్కు-లలో వున్నా యని, సెస్సును ససూలుచేసే విషయంలో మునిసిపాలిటీలు, పంచా యతీ ఆఫీసర్లు సహాయపడంలెనని, గంథాలయాలను ఎక్కు-వ చేయ వలసిన బాధ్యత గ్రంథాలయ సంస్థలమీద, అందులో పనిచేసే వ్యక్తులమీద ఆధారపడి వున్నదని అభిభాషించారు.

శ్రీయుతులు శరణు రామస్వామిచౌదరి, వావిలాల గోపాల కృష్ణయ్య, ఎం వి వెంకటరెడ్డి, టి వి రమణయ్య, ఆళ్ళ రాఘవయ్య సభలో ప్రసంగించారు. జిల్లా సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ రాచ పూడి లక్ష్మీనరసింహారావు వందన సమర్పణ చేశారు.

సాయంత్రం గ్రంథాలయ కార్యకర్తల గోష్ఠి జరిగినది. ఆం ప్ర గ్రం సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం, ఆం ప్ర పౌర గ్రంథాలయాల డైరెక్టరు కె వి వి సుబ్బరాజు ప్రసంగించారు. సదస్యులు వివిధ సమస్యలను చర్చించి తీర్మానాలు చేశారు.

గ్రామ గ్రామానికి పంచాయతీ యాజమాన్యాన గాని, జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫునకాని గ్రంథాలయాన్ని స్థాపించవలెనని విజ్ఞప్తిచేస్తూ వీరు తీర్మానించారు.

ఎయిడెడ్ లైబ్రరీలకు ప్రస్తుతం ఇస్తున్న గ్రాంటులను పెంచే అవకాశాన్ని పరిశీలించ వలసినదిగా గ్రంథాలయాల డైరెక్టరుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారికి వీరు విజ్ఞప్తి చేశారు.

పెద్ద జనాభాగల పట్టణాలలో, కళాశాలలు, స్కూళ్ళు పెద్దగా వున్న పట్టణాలలో పాఠ్య పుస్తక గ్రంథాలయాలను స్థాపించ వలెనని, గ్రంథాలయాలు వయోజనవిద్యా కార్యక్రమా

లను నిర్వహించడానికి ప్రణాళికను తయారు చేయవలెనని వీరు సూచించారు.

పౌర గ్రంథాలయాలకు పుస్తకాల సరఫరాలో ఎట్టి ఆలస్యం జరగకుండా చూడవలెనని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులను కేటాయించవలెనని కోరుతూ తీర్మానం చేశారు.

విద్యార్థులసంఖ్య అయిదు వందలకు మించివున్న ప్రతివిద్యా సంస్థలలోను సుశిక్షితుడయిన గ్రంథపాలకుని నిర్వహణలో గ్రంథాలయం పనిచేసేటట్లు చూడవలెని విద్యాశాఖవారిని ఈ సదస్సువారు ప్రార్థించారు.

రిజిస్ట్రార్ ఆఫ్ బుక్స్ కార్యాలయానికి వస్తున్న పుస్తకాల వివరాలను ఆంధ్రప్రదేశ్ గజెట్టులో మూడు నెలల కొక పర్యాయం ప్రకటించవలెనని విజ్ఞప్తిచేస్తూ కూడా వీరు తీర్మానించారు.

రచయితల సదస్సు :

రెండవ రోజు ఉదయం తెలుగు రచయితల సదస్సు జరిగినది. శ్రీ రాచపూడి లక్ష్మీనరసింహారావు స్వాగతం పలికారు. సదస్సును ఏర్పాటుచేసిన ఉద్దేశాన్ని శ్రీ గుడివాడ పుల్లారావు వివరించారు. సదస్సుకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ చిర్రావూరు నాగభూషణాచార్యులు స్వాగతోపన్యాసం చేశారు.

పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కొత్త సచ్చిదానందమూర్తి ప్రారంభోపన్యాసంచేస్తూ, తెలుగు దేశంలో పుస్తక ప్రచురణ, సాహిత్య విమర్శ చాల తక్కువ స్థాయిలో ఉన్నాయని, రచయితలకు అవకాశాలు చాల తక్కువగా ఉంటున్నాయని, రచయితలు రకరకాల సర్కిలవారితో ఎంతగా కలసి మెలసి తిరిగితే వారు అంత బాగా రచనలు చేయగలరని, అనుభవాన్ని, పాండి

త్యాన్ని పెంపొందింప చేసికొని రచనలను కొనసాగించవలెనని వక్కాణించారు.

డాక్టరు కె వి కె సంస్కృత కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ యేలూరి పాటి అనంతరామయ్య యీ సందర్భమున వెలువరించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త సందేశాలను చదివారు సాయంత్రం రచయితల గోష్ఠి జరిగినది.

తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయ మహాసభ :

తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయ మహాసభ ది 24-1-71 ఆదివారం ఉదయం 10-30 గంటలకు రాజమండ్రి శ్రీ గౌతమీ గ్రంథాలయములో శ్రీ పాతూరి నాగభూషణం (కార్యదర్శి, అం ప్ర గ్రంథాలయ సంఘం) గారి అధ్యక్షతను జరిగింది. ప్రార్థనానంతరం ఆంధ్ర పురాణకర్తలు శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి గారు సభను ప్రారంభించారు. మహాసభకు వివిధ తాలూకాల నుంచి సుమారు 60 మంది ప్రతినిధులు విచ్చేసిరి. సుప్రసిద్ధ గాంధేయవాదులు, దేశభక్తులు ఐన శ్రీ దశిక సూర్యప్రకాశరావుగారు, శ్రీ ముదిగంటి జగ్గన్నశాస్త్రిగారు నేటి దేశపరిస్థితులలో గ్రంథాలయముల పాత్ర చాల ప్రధానమైనదని సోపపత్తికంగా ప్రసంగించారు.

తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీ మహీధర జగన్మోహనరావుగారు పైవేటు గ్రంథాలయాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలనుగుర్తించి, జాతీయ పునర్నిర్మాణంలో ప్రతి పదికకృషిని గావించుటకై ప్రతి గ్రామానికి ఒక గ్రంథాలయం ఉండాలనీ, యీ పని ఒక్క జిల్లా గ్రంథాలయసంస్థ వల్ల పూర్తి గాదనీ, పైవేటు గ్రంథాలయాలు, పంచాయతీ లైబ్రరీలు చురుకుగా పనిచేయాలనీ, యిందులకై గ్రంథాలయ సెస్సులో కొంతైనా వాటికి విరాళంగా అందజేయాలనీ, పాట్టుకైమ్ లైబ్రేరియన్సుతో

గ్రామాలలో గ్రంథాలయసేవ చేయాలనీ, ప్రస్తుతం జరుగుతున్న గ్రంథాలయసేవ చాలదనీ విపులంగా ప్రసంగించారు.

సభవారి తీర్మానాలు :

1 తూర్పు గోదావరిజిల్లాలోని ప్రాచీన ప్రసిద్ధ గ్రంథాలయములకు, ప్రైవేటు గ్రంథాలయములకు జిల్లా గ్రంథాలయ సంస్థ నిధుల నుంచి కనీసం 10% వరకైనను ఉదారంగా ధన సహాయమొసర్పనీ సభవారు కోరుచున్నారు.

2 ఆంధ్ర ప్రభుత్వంవారు ప్రైవేటు గ్రంథాలయాలకు యిప్పటి కంటె హెచ్చు గ్రాంట్లు నివ్వనలెననీన్నీ వాటిని సంవత్సరారంభంలోనే యిచ్చి మురిగిపోకుండ చేయునలసినదనీన్నీ కోరుచున్నారు.

3 ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, పటమటకు ఏటేట పదివేల రూపాయలకు తక్కువగాని విరాళాన్ని యివ్వనలసినదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని యీ సభవారు కోరుచున్నారు.

4 జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగ పరిగణించి, వారికి ప్రావిడెంటుఫండు, పెన్షను నగైరా సౌకర్యముల నీయనలసినదిగా కోరుచున్నారు.

5 తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయ సంస్థవారు 'గ్రంథాలయ సర్వస్వము' పత్రికను తమ శాఖలన్నింటికీ తెప్పించనలెనని కోరుచున్నారు.

6 జిల్లాలోని ప్రైవేటు గ్రంథాలయములు, పంచాయతీలు' సహకార సంస్థలు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘములో సభ్యులుగచేరి, సంఘమును బలపరచ గోరుచున్నారు.

7 ప్రభుత్వం తయారు చేయించిన తెలుగు పుస్తకముల జాబితా ఎన్నో అనకతనకలతో గూడి, నిరుపయోగముగా నున్నది. పుస్తకములను ఎన్నుకొను హక్కు ఆ యా గ్రంథాలయములకే ఉండవలెను గాని ఎవరికో యీయరాదని యీ సభవారు కోరుచున్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం :

ఆంధ్రప్రదేశ్ లోకల్ లైబ్రరీ అథారిటీ ఉద్యోగుల సంఘం పేరు రాష్ట్ర స్థాయిలో ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేసేందుకు యీ సంఘం 1964 లో ఏర్పడింది. దీని కార్యస్థానం కడపలో ఉండేది. ఈ సంఘం ఉద్యోగుల జీతాలు పెంపుదల విషయంలో చెప్పుకోదగిన కృషిచేసింది. ఐతే గత మూడు నాలుగు సంవత్సరాలుగా యీ సంఘ కార్యకలాపాలలో స్తబ్దత ఏర్పడింది.

గ్రంథాలయాలలో పనిజేసే సిబ్బందికి యిప్పటికీ అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వీటి పరిష్కారానికి మార్గాలను అన్వేషించడం కోసం 1970 లో రాష్ట్రంలోని గ్రంథాలయోద్యోగులు వరంగల్‌లో అచటి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పనిజేస్తున్న హనుమంతరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమయ్యారు.

శాసనమండలి సభ్యులు జె మత్తారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. కనీ్వనరు టి గూబెన్‌గారు జిల్లా గ్రంథాలయసంస్థల ఉద్యోగ ప్రతినిధులకు స్వాగతం పలికారు.

(శ్రీ) మత్తారెడ్డి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రజలలో విజ్ఞాన వినోదవికాసాలు వ్యాప్తి చేయుటకు గ్రంథాలయములు మూలకేంద్రములని, అట్టి గ్రంథాలయ ఉద్యోగులు ప్రభుత్వోద్యోగులుగా గుర్తింపబడి వాటి నిర్వహణకు ప్రభుత్వ నిధులు సమృద్ధిగా చేకూర్చుట ప్రభుత్వ ధర్మమని, అందులకు తనశక్తి వంచనలేని కృషి సల్పుదునని హామీయిచ్చారు.

అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘాధ్యక్షులు ఎ గోపీనాథ్‌గారు ప్రసంగిస్తూ, దాదాపు రెండు దశాబ్దాలు తమ ఉనికిని తామే తెలుసుకొనలేని నిరాశా నిస్పృహస్థితిలోయున్న వారలు మేలొకని రాష్ట్ర స్థాయిలో ఉద్యోగుల సంఘమును ఏర్పాటు చేసుకోవడము గర్వకారణమన్నారు. భారతదేశంలో ప్రప్రథమంగా

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ మేర్పడినను గ్రంథాలయోద్యోగుల స్థితిగతులు బాగుపడక పోవడము మిగుల దారుణమన్నారు. ప్రతినెలా జీతాలు సకాలంలో తీసుకోలేని దుస్థితిలో వున్నారన్నారు. ప్రభుత్వ స్థానిక సంస్థలకు చెందని ఉద్యోగులగుటచే పెన్షన్, ప్రావిడెంటుఫండు, గ్రాట్యుటీ, విద్య, వైద్య సౌకర్యాలు లేక కాలం గడుపుచున్నారని పొరుగురాష్ట్రాలు మైసూరు, మహారాష్ట్ర గ్రంథాలయ శాసనాలు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించినదనియు, తమిళనాడు గ్రంథాలయోద్యోగుల జీతములు ఆకర్షణీయంగా పెంచినదని చెప్పారు. ఇవన్నియు ప్రభుత్వ దృష్టికి తీసికొని రాగలిగి ఆంధ్రప్రదేశ్ అకారాది సూచికలోనేగాక గ్రంథాలయ శాసనాన్ని రూపొందించుటలోనేగాక గ్రంథాలయోద్యమ వ్యాప్తికి గ్రంథాలయోద్యోగుల స్థితిగతులను బాగుపరచుటలో కూడా అగ్రస్థానము వహించుటకు రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘము దీక్ష బూనగలదని పేర్కొన్నారు.

ఆ తరువాత కె రోశయ్య, కర్నూలు; ఎం రాజగోపాల్ కడప; రమాపతిరాజు కడప; కె వెంకటరాయుడు మహబూబ్‌నగర్; శ్రీమాణిక్ చంద్ ఖమ్మం గారలు ప్రసంగించారు.

ఈ సందర్భంలో కొత్తగా ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం ఏర్పడింది. అనంతపురానికి చెందిన ఎ గోపీనాథ్‌గారు అధ్యక్షులుగాను, కృష్ణా జిల్లాకు చెందిన వై వెంకటేశ్వరరావు కార్యదర్శిగా ఎన్నికైనారు.

ఆ తర్వాత యీ సంఘం తాలూకు రెండవ సమావేశం హైదరాబాదులో నవంబరు 8, 1971 తేదీన జరిగింది. ఈ సభకు ఎ గోపీనాథ్‌గారు అధ్యక్షత వహించారు. ఈ సభలో యీ దిగువన తీర్మానాలు చేయబడ్డాయి.

1 ఆంధ్రప్రదేశ్ పౌరగ్రంథాలయాలకు మంత్రివర్గంనందు ప్రత్యేక శాఖను కేటాయించి అందుకు గౌరవనీయులు శ్రీ మదన్ మోహన్‌గారిని మంత్రిగా నియమించిన ముఖ్యమంత్రిగారిని అభినందించడమైనవి.

2 ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘ అధ్యక్షులుగా జరిపిన కార్యక్రమాన్ని సమీక్షచేస్తూ వారిచర్యను (అధ్యక్షులవారి లేఖ సంఖ్య 41/71 తేది 13-9-71 ఆమోదించడమైనది.

3 వరంగల్లు సమావేశములో (సర్వసభ్య సమావేశములో) ఎన్నికయిన జనరల్ సెక్రటరీ, వై వెంకటేశ్వరరావుగారు సంఘ కార్యకలాపములను నిర్లక్ష్యముచేసి సమావేశమును ఏర్పాటు చేయక పోవడము ప్రస్తుత సమావేశానికి హాజరుకాకపోవడంతో వారిపై అవిశ్వాసమును ప్రకటిస్తూ వారిస్థానే మరొకరిని ఎన్నిక చేయుటను గురించి అందుకు తగినట్లుగా నియమావళిలోపేలును కల్పించుటకు తీర్మానించడమైనది

4 కార్యనర్గములో ఖాళీ అయిన కార్యదర్శి పదవికి హైదరాబాదు నగరానికి చెందిన జె కృష్ణాజీగారిని ఏకగ్రీనముగా ఎన్నుకోడమైసది.

5 సంఘ లక్ష్యసాధనకు ప్రతి జిల్లా సంఘం తమ ప్రధమ వాటాగా వందరూపాయలు 5-12-1971 వ తేదీలోగా రాష్ట్ర సంఘ కోశాధికారికి సంపుతూ అవసరమైన లక్ష్యసాధనలో అనసరమగు ఖర్చులను కార్యదర్శిగారివద్ద ఐదు వంద రూపాయలుంచుటకు ఆమోదిస్తూ ఆపైన అవసరమైన ఖర్చులకు అధ్యక్షులగారి ఆమోదంతో కోశాధికారినుండి తెప్పించుటకు తీర్మానించడ మైనది.

6 1964 వ సంవత్సరంలో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ లోకల్ లైబ్రరీ ఆథారిటీ ఎంప్లాయీస్ అసోసియేషన్ చాలా కాలముగా

పనిచేయక పోవడముతో వెనుకటి పైసంఘ అధ్యక్షులు, కార్యదర్శి గారిని వెనుకటి రిజిస్ట్రేషన్ రికార్డులు ప్రస్తుత కార్యవర్గమునకు అప్పగించుటకు వారిని కోరుతూ, డిశంబరు 31 లోగా వారినుండి రికార్డులు తీసుకొని అవసరమైన మార్పులతో దానిని పునర్నిర్మాణము చేయుటకునూ, అవసరమైనచో క్రొత్తగా రిజిష్టరు చేస్తూ కార్య క్రమమును నిర్వహించుటలో సత్వర చర్యలు తీసుకొనుటకు, కార్య దర్శిగారికే అధికార మీయడ మైనది.

రెండు నెలలులోగా (డిసెంబరు 31 వేరలోగా వెనుకటి సంఘమును స్వాధీనము చేసుకొని మార్పులు చేసుకొని అమలులోకి తెచ్చుటకు లేదా కొత్తగా రిజిష్టరు చేయుటకు సత్వర చర్యలు తీసికొనుటకు కార్యదర్శిగారికి పూర్తిగా అధికార మివ్వడమైనది.

7 రాష్ట్ర కార్యనిర్వ సమావేశమునకు, ఇతర సమావేశములకు రాష్ట్ర సంఘము నుండి కార్యవర్గ సభ్యులకు కాగల ఖర్చును భరించుటకు తీర్మానించడ మైనది.

8 ఇంతవరకు రాష్ట్రస్థాయి కార్యకలాపాలకు ప్రసిడెంటు ఖర్చు చేసిన వందరూపాయలు మంజూరు చేయుటకు ఆమోదించడ మైనది.

G O M S No. 8 E D N 2-1-1969 ప్రకారము మినహా యింపబడిన ఉద్యోగులెల్లరికి వారు ఉద్యోగములో చేరిన వారికి యింక్రీమెంట్లు చెల్లించునట్లు డైరెక్టరుగారు ఉత్తర్వులు సంపుటకు అభ్యర్థించడమైనది.

ఇదే సంఘం నవంబరు 9, 1971 తేదీన కూడిన కార్యవర్గ సమావేశంలోని తీర్మానాలు :

1 ప్రతి జిల్లా సంఘాల కార్యవర్గాలు ఏప్రిల్ 1వ తేదీ నుండి మార్చి 31 వ తేదీ వరకు ఒక సంవత్సరము పదవిలో యుందును. కావున ఈ లోగా జిల్లా సంఘముల కార్యవర్గ పదవీకాలమును 31-3-72 వఱకు పొడిగించుటకు తీర్మానించడమైనది. రాబోవు

కార్యవర్గమును 31-3-72 న తేదీలోగా ఎన్నికచేసి ఏప్రెల్ మొనటి వారములో రాష్ట్ర సంఘమునకు అధ్యక్ష్య కార్యదర్శిగారలకు పంపు నట్లు తీర్మానించడమైనది.

2 జిల్లా గ్రంథాలయ సంస్థలలో పనిచేయు ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా పరిగణించ వలసినదిగా డైరెక్టరుగారిని, ప్రభుత్వాన్ని అభ్యర్థించుటకు ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

3 ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం సత్వరమే గుర్తించ వలసినదిగా ఏకగ్రీవముగా అభ్యర్థించడ మైనది.

4 ప్రతి జిల్లాలోని పురపాలక ప్రాంతములోని శాఖా గ్రంథాలయములకు ప్రధమ శ్రేణి గ్రంథాలయములుగా పరిగణించి ప్రధమ శ్రేణి గ్రంథాలయాధికారులను నియమించుటకునూ, పి యు సి ఉత్తీర్ణులైన గ్రంథాలయాధికారులకు పోస్టుతో నిమిత్తంలేకుండా రెండవ గ్రేడు గ్రంథాలయాధికారులుగా ప్రమోటు చేయుటకు డైరెక్టరుగారు ఉత్తర్వులు పంపునట్లు అభ్యర్థించడమైనది.

5 విద్యార్హతలను బట్టి కాక సర్వీసులను ఆధారంగా జిల్లా గ్రంథాలయ సంస్థలలో పనిచేయు ఉద్యోగులను పైస్థాయికి ప్రమోటు చేయుటకు తగు రూల్సు జారీ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించడ మైనది.

6 జిల్లా గ్రంథాలయసంస్థ ఉద్యోగులలో ప్రమోషన్లు అవకాశములు చాలా తక్కువగా యున్నందున అర్హతలు కలిగిన ఉద్యోగులను అర్హతకు తగిన గ్రేడులో ప్రమోటు చేయుటకు తగిన రూల్సును జారీచేయుటకు ప్రభుత్వమును అభ్యర్థిస్తూ డైరెక్టరుగారిని పై విధముగా సిఫార్సు చేయుటకు విజ్ఞప్తి చేయడమైనది.

7 అర్హతలు కలిగిన జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులను ఎప్పటికప్పుడు సర్టిఫికేటు శిక్షణకు బి యల్ యస్ సి కోర్సుకు ఆయా

జిల్లా గ్రంథాలయ సంస్థలు తమ నిధులతో నిధిగా డెపుప్యూటీ చేస్తూ ఉద్యోగులను ప్రోత్సహించ వలసినదిగాను అందుకు తగినట్లు డైరెక్టరు జిల్లా గ్రంథాలయ సంస్థలకు స్పష్టమైన ఉత్తర్వులు పంపుటకు అభ్యర్థించడమైనది.

8 పౌర గ్రంథాలయములలో పోయిన గ్రంథాల ఖరీదును వసూలు చేయడంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను G O Ms 2420 D/ 23-10-1969 జిల్లా గ్రంథాలయ సంస్థలు, అలక్ష్యము చేయడమునకు నిరసిస్తూ పైఉత్తర్వును అమలు చేయునట్లు జిల్లా జిల్లా గ్రంథాలయ సంస్థలను కోరడమైనది.

అపూర్వ కృషి :

ఈ సంఘం ఏర్పడిన కొద్దికాలంలోనే అపూర్వమైన కృషి చేసింది.

1 రెండు పర్యాయాలు సర్వసభ్య సమావేశాలు జరిపింది.

2 శాసన సభ్యుల దృష్టికి ఉద్యోగుల సమస్యలు తీసుకొని వచ్చింది.

3 ముఖ్య మంత్రిగారికి, గ్రంథాలయ మంత్రిగారికీ విజ్ఞప్తుల నిచ్చి ఉద్యోగులందరినీ ప్రభుత్వోద్యోగులుగా పరిగణించాలని కోరింది. సంతృప్తి కరమైన సమాధానం పొందింది.

4 రక్షణనిధికి విరాళాల నిచ్చింది.

5 రాష్ట్ర మంతటా శాఖలు ఏర్పాటు చేస్తున్నది.

6 త్వరలో విజయవాడలో మహాసభల నిర్వహణకుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నది. ఈ సంఘం త్వరలో అపూర్వమైన విజయాలను సాధించ గలదనడంలో ఆశ్చర్యంలేదు. ఈ సందర్భంలో యీ సంఘం కోసం అహరహమూ కృషి చేస్తున్న ఎ గోపీనాథ్ గారినీ, తదితర కార్యక రలను ప్రత్యేకంగా అభినందించ వలసి ఉంది.

పౌర గ్రథాలయ పదస్సు :

పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో 1971 ఫిబ్రవరి 13, 14 తేదీలలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పౌర గ్రంథాలయ సదస్సు జరిగింది. జిల్లాలో గ్రంథాలయ సేవ ప్రతి గ్రామానికి అందజేసేందుకు అవసరమైన విషయాలిచట విపులంగా చర్చించబడినవి.

ఈ సదస్సుకు పౌర గ్రంథాలయశాఖ డైరెక్టరు కె వి వి సుబ్బ రాజుగారు అధ్యక్షత నహించారు. డైరెక్టరు సుబ్బరాజుగారికి జిల్లా గ్రంథాలయసంస్థ తరపున ఛైర్మన్ వేగుంట దశరథరామయ్యగారు, సిబ్బంది తరపున కె మల్లిఖార్జునరావుగారు స్వాగత సుమాంజలి సమర్పించారు. ఆంధ్ర గ్రంథాలయోద్యమ నాయకులు శరణు రామ స్వామి చౌదరిగారు సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంలో ప్రచురింపబడిన "పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ దర్శిని" గ్రం థాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు వేమూరి గోపాలకృష్ణ మూర్తిగారు ఆవిష్కరించారు. ఈ సభలో గుంటూరు జిల్లా గ్రంథా లయ సంఘ కార్యదర్శి త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త, సమాజన విద్యా ప్రచారకులు కార్యంపూడి నాగేంద్రుడుగారు ప్రసంగించారు.

తొలిరోజు ఉదయం నుంచి ప్రత్యేక విషయాల మీద చర్చలు ప్రారంభమైనాయి. మొదటి సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు నంగులూరి రామమోహనరావుగారు అధ్యక్షత నహించారు. గ్రంథాలయ పాలనలో ఎదురౌతున్న సమస్యలు యిందు చర్చింప బడినవి. గ్రంథాలయ నిర్వహణ విషయాలపై రెండవ సమావేశం జరిగింది. దీనికి జిల్లా గ్రంథాలయసంస్థ సభ్యులు డాక్టరు ఎస్ వి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. మూడవ సమావేశం గుంటూరులోని ప్రభుత్వ ప్రాంతీయ గంథాలయ పాలకుడు టి వి రమణయ్యగారి అధ్యక్షతన జరిగింది. నాలుగవ సమావేశం ప్రయి వేటు గ్రంథాలయాల అభివృద్ధిని గురించి చర్చించింది. జిల్లా గ్రంథా

లయ సంస్థ సభ్యులు టి వి ఎస్ నమ్మాళ్వారుగారు అధ్యక్షత వహించారు. ఐదవ సమావేశం గ్రంథాలయ ప్రచార విషయాలపై జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు ముక్కా వెంకటరమణ గారు అధ్యక్షత వహించారు.

ఈ సదస్సు సందర్భంలో గ్రంథాలయ సేవలో తమ అనుభవాలను గురించి ఆం ప్ర గ్రం సంఘ ఉపాధ్యక్షులు హరి ఆదిశేషువు గారు ప్రత్యేక ఉపన్యాసంలో వివరించారు. స్వతంత్ర భారతదేశంలో గ్రంథపాలకుల పాత్రను గురించి ప్రజాసేవకులు చుండి జగన్నాథం గారు ప్రత్యేక ఉపన్యాసంలో వివరించారు. రెండవరోజు సాయంత్రం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వేగుంట దశరథరామయ్యగారి అధ్యక్షతన తుది సమావేశం జరిగింది. గత ఐదు సమావేశాలలో గావించిన తీర్మానాలను టి వి ఎస్ నమ్మాళ్వారుగారు ప్రతిపాదించారు. ఇవి ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి. వీటి పూర్తి పాఠం యీ దిగువ పొందు పరచ బడుతున్నది.

తీర్మానాలు : గ్రంథాలయపాలన :

1 స్థానిక ప్రజల అవసరాలను తీర్చు నిమిత్తం పుస్తకాలు, పత్రికలు ఎన్నిక చేయుటకు గ్రంథపాలకుని సూచనలకు ప్రాముఖ్యమిచ్చుటకు కోరడమైనది.

2 గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయాలలోని యితర సిబ్బందికి గ్రంథపాలకుడే క్యాజువల్ సెలవులు మంజూరు చేయుటకు కోరడమైనది.

3 సంవత్సరానికి కనీసం మూడు పర్యాయాలు కొత్త పుస్తకాలను గ్రంథాలయాలకు అందజేయుటకు కోరడమైనది.

4 ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంపే ఉత్తర్వులలో అవసరమైన వానిని శాఖా గ్రంథాలయాలకు పంపుటకు కోరడమైనది.

5 విద్యుత్ రేటును 45 పైసలనుండి 33 పైసలకు తగ్గించ వలసినదిగా ప్రభుత్వాన్ని కోరుటకు, గ్రంథాలయాల వాడకపు విద్యుత్ బిల్లులను సకాలములో చెల్లించుటకు వీలును కల్పిస్తూ పర్మనెంట్ అడ్వాన్సును రు 30/- లకు పెంచుటకు కోరడమైనది.

6 పుస్తకాలు అరువిచ్చునప్పుడు సకాలములో తిరిగిరాని సంర్భాలలో తీసుకోనలసిన చర్యలకు గ్రంథపాలకులనుండి అభిప్రాయాలు సేకరించి జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్యసమావేశం నందుంచుటకు కార్యదర్శిని కోరడమైనది.

7 శాఖాగ్రంథాలయాల పనిగంటల ప్రతి ఆదివారం 8 గంటలకు పెంచుటకు కోరడమైనది.

8 పబ్లిక్ సెలవుల్లో గ్రంథాలయ సిబ్బంది పనిచేసి నప్పుడు తగిన స్థాయిలో వారికి కంపెన్సేటరీ సెలవులను మంజూరుచేయుటకు కోరడమైనది.

9 గ్రంథాలయాలలో పోయిన పుస్తకాలకు సమిష్టి బాధ్యత నేర్పరచుటకు విధానమును నిర్ణయించుటకు గ్రంథపాలకుల అభిప్రాయాలను సేకరించి జిల్లా గ్రంథాలయసంస్థ ముందుంచుటకు కార్యదర్శిని కోరడమైనది.

10 బైండుచేయుటకు వీలుకాని చిసిగిపోయిన పుస్తకాలను ఏయేటికాయేడు రద్దుచేయుటకు కోరడమైనది.

11 పుస్తక పంపిణీకేంద్రాలు పనిగంటల ననుసరించి పని చేయుట, సభ్యత్వపు కనీస పరిమితిని నిర్ణయించుట అవుసరమని నిర్ణయించుట అనసరమని నిర్ణయించడమైనది.

ఒకటి, రెండు గ్రంథాలయాలలో పుస్తకపంపిణీ కేంద్రాలను రద్దుచేసి, ఒక ప్రత్యేక ఉద్యోగిద్వారా పుస్తకాలను చదువరుల ఇండ్లకు అందజేసే పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలుపరచి పరిశీలించుటకు కోరడమైనది.

గ్రంథాలయ నిర్వహణ :

12 గ్రేడ్ 1 శాఖాగ్రంథాలయాలలో పాఠ్యగ్రంథాలయ విభాగాలను ఏర్పరచుటకు స్వచ్ఛంద సేవాసంస్థల తోడ్పాటును తీసుకొనుటకు ప్రోత్సహిస్తూ తీర్మానించడమైనది.

13 సాంస్కృతిక కార్యకలాపాలను నిర్వహించుటకు ఒక్కొక్క గ్రంథాలయానికి నెలకు రూ 8/-లు మంజూరు చేయుట అనసరమని తీర్మానించడమైనది.

14 గ్రామీణుల సహకారంతో ప్రతి గ్రంథాలయానికి రేడియోను సేకరించుటకు గ్రంథపాలకులు కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేయడమైనది.

15 నాలుగవ తరగతి సిబ్బందికి యూనిఫారం, బెల్టు, బాడ్జీలు యేర్పరచుటకు కోరడమైనది.

16 అర్హతలుగల నైట్ వాచర్లను ప్యూన్‌పోస్టులకు ప్రమోట్ చేయుటకు అవకాశం కలుగజేయవలసినదిగా పౌర గ్రంథాలయాల డైరెక్టరుగారిని కోరడమైనది.

17 గ్రంథాలయ సిబ్బందిని ప్రభుత్వోద్యోగులుగా పరిగణించి వారికి గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండు పథకము, పెన్షను మొదలగు సౌకర్యములను కల్పించవలసినదిగా డైరెక్టరుగారిని కోరడమైనది.

18 గ్రంథాలయ సంస్థల సిబ్బంది పిల్లలకు ఉచితవిద్య వైద్య సౌకర్యాలు కల్పించుటకు అందుకవసరమైనసొమ్ము గ్రంథాలయ నిధులనుండి కేటాయించుటకు కోరడమైనది.

19 ప్రత్యేక శ్రద్ధతో విశిష్టంగా పనిచేసిన గ్రంథపాలకులను మద్రాసు హైదరాబాదులలోగల ప్రసిద్ధ గ్రంథాలయాలను చూచి వచ్చుటకు పంపుటకు లేదా అదనపు యింక్రిమెంటు మంజూరు చేయుటకు అవకాశం కల్పించవలసినదిగా కోరడమైనది.

సాంకేతిక విషయాలు :

20 దశాంశ నర్గీకరణ విధాన విస్తృతీకరణ ననుసరించుటలో పరిమితులను నిర్ణయించుకోవలసినదిగా ఆ యా గ్రంథపాలకులను కోరడమైనది.

21 సూచీకరణలో భారతీయ నామాలకు అనుసరించవలసిన నియమాలు ప్రత్యేక సదస్సులో చర్చించుటకు నిర్ణయించడమైనది.

22 విషయపు కార్డులు తయారుచేయుటకు అవసరమైన శీర్షికలను తయారుచేయుటకు కార్యదర్శిని కోరడమైనది.

23 అవసరమైన విషయాలపై ప్రత్యేక సూచీలు తయారుచేసి ప్రకటించుటకు కోరడమైనది.

ప్రయివేటు గ్రంథాలయాల అభివృద్ధి :

24 ప్రయివేటు పౌర గ్రంథాలయాలకు గ్రాంటుయిన్-ఎయిడ్ కోడ్‌ను అమలుపరచవలసినదిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

25 సమీప శాఖాగ్రంథాలయాలనుండి పుస్తకాలను ధరావతు పద్ధతి మీద అరువుగాను, పాత పత్రికలను ఉచితంగాను ప్రయివేటు గ్రంథాలయాలకు యిప్పించ వలసినదిగా కోరడమైనది.

26 జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రయివేటు గ్రంథాలయాల కవసరమైన పట్టికలను అచ్చువేసి వాటిని ఉచితముగా అందజేయుటకు కోరడమైనది.

27 జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులనుండి వార్షికంగా ప్రయివేటు గ్రంథాలయాలకు గ్రాంట్లు మంజూరు చేయుటకు అవకాశం కల్పించవలసినదిగా కోరడమైనది.

28 ఇతర గ్రామాలకు సేవలను అందజేయునప్పుడు తగిన గ్రాంట్లను ప్రయివేటు గ్రంథాలయాలకు యిచ్చుటకు కోరడమైనది.

29 ప్రభుత్వగ్రాంట్లు, బిల్లురూపంలోగాని, జిల్లా గ్రంథాలయ సంస్థనుండి డ్రాఫురూపంలోగాని, మనియార్డరు రూపంలోగాని పంపుటకు కోరడమైనది.

30 నర్దీకరణ, సూచీకరణ పనులలో తగిన సూచనలు చేయుటకు జిల్లా గ్రంథాలయ సంస్థ తమ ఖర్చుతో సిబ్బందిని పంపవలసినదిగా కోరడమెనది.

గ్రంథాలయాభివృద్ధి :

31 గ్రంథాలయాలకు భవనాలను నిర్మించడంలో పౌరుల తోడ్పాటును కోరుటకు తీర్మానించడమెనది. తోడ్పాటు లభించిన చోట గ్రంథాలయ భవనాల నిర్మాణం ప్రారంభించవలసినదిగా కోరడమెనది.

32 కళాశాలలో, హైస్కూళ్ళలో గ్రంథాలయాలతో సన్నిహిత సంబంధాలను శాఖాగ్రంథాలయాల గ్రంథపాలకులు పెంపొందించు కోవలసినదిగా కోరడమైనది.

33 ఏలూరు, తణుకు తాలూకాలలో సంచార గ్రంథాలయ పథకాలను ప్రయోగాత్మకంగా అమలుపరచవలసినదిగా కోరడమెనది.

34 ఈ జిల్లాలో గ్రంథాలయ భవనాలనివిధంగా "భవన నిర్మాణ నిధి"ని ప్రత్యేకముగా కేటాయించుటకు తగుజూరు యిప్పించ వలసినదిగా డైరెక్టరుగారిని కోరడమైనది.

35 గ్రంథాలయ భీష్ముల శతజయంతి ఉత్సవాలను నిర్వహించవలసినదిగా జిల్లా గ్రంథాలయ సంస్థవారిని కోరడమెనది.

36 గ్రంథాలయాలలో సభ్యులవద్ద చిరకాలంగా పుస్తకాలు నిలువవున్న కారణాన్ని గురించి పరిశోధన ఏర్పాటుచేసి తగిన పరిష్కారమార్గం సూచించేందుకు ఒక ఉద్యోగిని నియమించవలసినదిగా కోరడమెనది.

V.R. NARLA MEMORIAL LIBRARY
(V.R.NARLA
DPRI
Acc No

37 శాఖాగ్రంథాలయాలలో సుమారు 10 సంవత్సరముల నుండి అటెండర్లుగా పనిచేస్తూ, యస్ యస్ యల్ సి పూర్తి చేయనివారిని గ్రేడ్ 3 గ్రంథపాలకులుగా గుర్తించ వలసినదిగా ప్రభుత్వం వారిని కోరడమైనది.

38 శాఖా గ్రంథాలయాలలో గ్రంథపాలకులుగా పనిచేయు చున్న అటెండర్లకు అదనపుభత్యం మంజూరు చేయవలసినదిగా కోరడమైనది.

39 నచ్చే సంవత్సరం సమాచార సేవపై ప్రత్యేక సదస్సును నిర్వహించవలసిదిగా కోగడమైనది.

40 అనారోగ్యం మూలంగా సదస్సుకు హాజరు కాలేక పోయిన, పశ్చిమగోదావరిజిల్లాలో గ్రంథాలయోద్యమ వ్యాప్తికి అవిరళ కృషిచేసిన గ్రంథాలయ పితామహా అయ్యంకి వెంకట రమణయ్యగారికి త్వరగా సంపూర్ణ ఆరోగ్యము చేకూర్చవలసినదిగా యీ సదస్సువారు భగవంతుని ప్రార్థిస్తున్నారు.

ఈ సదస్సు ఏర్పాటు చేసినందుకు జిల్లాగ్రంథాలయ సంస్థను అభినందించారు.

ఈ సదస్సు సందర్భంలో సుప్రసిద్ధ యువ చిత్రకారులు మొక్కపాటి రామకృష్ణగారి చిత్రకళా ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను పురప్రముఖులు పైండా వెంకటరత్నంగారు ప్రారంభించారు. ఆ నాడు జరిగినసభకు ప్రసిద్ధకవి ముత్తేవి లక్ష్మణదాసుగారు ఆధ్యక్షత నహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, (శ్రీ) వెలగా వెంకటప్పయ్యగారు వందన సమర్పణ చేశారు.

లైబ్రరీ సైన్సు అకాడమీ :

గ్రంథాలయాల నిర్వహణలో నిత్యం ఎదురౌతున్న సమస్యలను చర్చించి పరిష్కరించు కొనేందుకు, వివిధ సంస్థలలోపనిచేస్తున్న

గ్రంథపాలకుల అనుభవాలను తరవిడి చేసికొనేందుకు, నూతన అనుభవాలను పంచుకొనేందుకు, హైదరాబాదులో అకాడమీ ఆఫ్ లైబ్రరీ సైన్స అండ్ డాక్యు మెంటేషన్ అనే సంస్థ స్థాపించబడింది ఈ సంస్థలోనే 140 మంది సభ్యులున్నారు.

1971 లో యీ సంస్థ యీ దిగువ వివరించిన వారి ఉపన్యాసాలను ఏర్పాటుచేసింది.

1 డాక్టర్ యస్ సి సుట్టన్, ఇండియా ఆఫీస్ గ్రంథాలయం, లండన్.

2 డాక్టర్ జాన్ హార్వే, ఇరానియన్ డాక్యుమెంటేషను సెంటర్, టెహరాన్.

3 ప్రొఫెసర్ జార్జి, యస్ జాన్, ఢిల్లీ విశ్వవిద్యాలయం.

4 శ్రీమతి సుశీలాకుమార్, బ్రిటీషు కౌన్సిల్ గ్రంథాలయం, మద్రాసు.

5 శ్రీమతి కేసరి, అమెరికన్ బుక్ ప్రొక్యూర్ మెంట్ సెంటర్, న్యూ ఢిల్లీ.

6 డాక్టర్ ఎన్ ఎం కేట్కర్, డైరెక్టరు, డాక్యుమెంటేషన్ సెంటర్, న్యూ ఢిల్లీ.

7 శ్రీమతి మాలతి ఎన్ కాన్‌బర్, బర్మింగ్‌హామ్ యూనివర్సిటీ, ఇంగ్లండ్.

8 ప్రొఫెసర్ ఏ నీలమేఘన్, డి ఆర్ టి సి బెంగుళూరు

ఈ ఉపన్యాస కార్యక్రమాలతో బాటు యీ సంవత్సరంలో యీ సంస్థ ఆకాడమీ చర్చలను, పత్రికలలోని రచనల సమీక్షలను వివిధ గ్రంథాలయాల సందర్శనను, వివిధ సదస్సునులోని సరాంశ వివరణను ఏర్పాటుచేసింది. అక్టోబరు 1970 లో గ్రంథాలయాలలో పుస్తకాలు సేకరణ సమస్యలపై సదస్సును నిర్వహించింది. అంతే

గాక సమాచారాన్ని నిల్వచేయడం, అందించడంపై యే 1971లో ఒక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ అకాడమీ పక్షానే "న్యూస్ లెటర్" కూడ ప్రచురితమౌతున్నది. త్వరలో యీ సంస్థ కళాశాల గ్రంథాలయాల నిర్వహణపై సదస్సును ఏర్పాటు చేయ పూనుకున్నది. ఇంకా అనేక కార్యక్రమాల నిర్వహించ పూనుకున్నది అతి తక్కువకాలంలో యీ ఆకాడమీ గ్రంథాలయశాస్త్ర అభివృద్ధి విషయంలో గణనీయమైన కృషిచేసింది. ఈ సంస్థ అభివృద్ధి కోసం నిర్వరామంగా కృషి చేస్తున్న హైదరాబాద్ నగరంలోని గ్రంథాలయ కార్యకర్తలందరినీ ప్రత్యేకంగా అభినందించవలసియుంది.

కళాశాలల గ్రంథాలయ సంఘం :

ఆంధ్రప్రదేశ్ లో గ్రంథాలయ కళాశాలల గ్రంథాలయ సంఘం 1965 లో ఏర్పడింది. ముఖ్యంగా గ్రంథపాలకుల యోగ క్షేమాల విషయంలో యీ సంఘం బాగా కృషిచేస్తున్నది. ఈ సంఘం తరఫున యిటీవల విజయవాడలో హబీబుల్లాఖాన్ గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. అందు యీ దిగువ నిర్ణయాలు చేయబడ్డాయి.

కాలేజి లైబ్రేరియన్ల సమావేశం :

ప్రభుత్వంవారు విడుదలచేసిన జీ నో 358 లో గ్రాడ్యుయేట్ లైబ్రేరియన్లకు ఆ స్కేలును వర్తింపచేయడానికి విధించిన అయిదు సంవత్సరాల సర్వీసు నిబంధన రు 200-500 స్కేల్లో వున్నవారికి మాత్రం అనే క్లాజులను వెంటనే తొలగించి ది 1-4-66 నాటికి పని చేస్తూవున్న అందరికి ఎట్టి నిబంధన లేకుండా వర్తింప చేయవలసి నదిగా ప్రభుత్వంవారిని కోరుతూ వీరు తీర్మానించారు.

ప్రభుత్వ కళాశాలలో 22-7-65 నాటికి పనిచేస్తూవున్న అందరు లైబ్రేరియన్లకు రు 200-500 స్కేల్‌ను వర్తింపచేయడానికి జీ వో 2031 లకు సవరించ వలసినదిగాకూడా వీరు ప్రభుత్వంవారిని కోరారు.

అన్ని కళాశాలలోను అసిస్టెంటు లైబ్రేరియన్లను నియమించుతు, వారికి వెంటనే అసిస్టెంటు ఫిజికల్ డైరెక్టరు స్కేలును నిర్ణయించవలసినదిగా వీరు సూచించారు.

సీనియర్ లెక్చరర్ స్కేల్ రు 400-800 వెంటనే లైబ్రేరియన్లకు కూడ వర్తింపచేయవలెనని వీరు అభ్యర్థించారు.

కార్యదర్శి శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు నేడు కాలేజీల లైబ్రేరియన్‌లు ఎదుర్కొంటున్న ఇక్కట్లు వివరించి, ప్రభుత్వంవారు వారిపట్ల అనుసరిస్తున్న దమననీతి గురించి విమర్శించారు.

లైబ్రేరియన్లకు చతుర్థ ప్రణాళికలో యు జి సి స్కేళ్ళను వర్తింప చేయటానికి ప్రభుత్వం వారు విడుదల చేసిన జీ వో 258 అంతా ఒక బూటకమని, వాస్తవానికి అది ప్రస్తుతం పనిచేస్తూవున్న వారిలో నూటికి 80 మందికి వర్తించదని, ఇది కేవలం కన్నీళ్ళను తుడవడానికి ప్రభుత్వంవారు చేసిన కుట్ర మాత్రమేనని, ఆ జీ వో లో విధించిన నిబంధనలు ఆచరణయోగ్యంకానని ఆయన స్పష్టీకరించారు.

భారత గ్రంథాలయ సంఘం

జాతీయ స్థాయిలో గ్రంథాలయోద్యమ వ్యాప్తిచేసే ఉద్దేశంలో యీ సంఘం 1933 లో వర్ధిల్లింది. దీనికి రాష్ట్రస్థాయిలో శాఖలు లేవు. ఆ యా రాష్ట్రాలలోని విశేషాలు నివేదించడానికి ప్రతినిధులున్నారు. ఈ సంఘ కేంద్రస్థానం ఢిల్లీలో ఉన్నది. ఈ సంఘం ముఖ్యంగా ప్రతిరాష్ట్రంలో గ్రంథాలయ శాసనాలు రూపొందించ

డానికి కృషి చేస్తుంది. పంచవర్ష ప్రణాళికలకు కేటాయించిన మొత్తాలలో గ్రంథాలయాలకు నీళ్లైనంత పెంచ్చు సొమ్మ వేరుచేయడానికి ప్రయత్నాలు జరుపుతూంది. నాలుగవ పంచవర్ష ప్రణాళికలో గ్రంథాలయాభివృద్ధికి 20 కోట్ల రూపాయలు కేటాయించబడటానికి యీ సంఘకృషి ప్రధానకారణమని చెప్పాలి. ఆ ప్రణాళిక అమలులోకి వచ్చినపుడుగాని ఈ సంఘకృషి పలుపురకూ తెలియదు. ఈ సంఘం కనీసం 2 సం॥కు ఒక పర్యాయం జాతీయస్థాయిలో మహా సభలు జరుపుతున్నది. ఆ సందర్భంలో దేశవ్యాప్తంగాగల సమస్యల మీద సదస్సులు జరిపి, ఆ సదస్సులోని నిర్ణయాలను అమలు పరచడానికి ప్రయత్నాలు చేస్తూంది.

యీ సంఘ కార్యాలయం ఢిల్లీలో ఉంది. దీని తరఫున ఇ ఎల్ ఎ బులెటెన్ అనే త్రైమాసిక పత్రిక ప్రచురింప బడుతూ ఉంది.

గ్రంథాలయ విజ్ఞానంలో నూతన గ్రంథాలు

రచన : వెలగా వెంకటప్పయ్య

1	గ్రంథాలయ చట్టం	రు 2-00
2	గ్రంథకర్త గుర్తులు	రు 2-00
3	వర్గీకరణ నియమాలు	రు 2-00
4	పుస్తకాల భద్రత	రు 2-25

ప్రతులకు

పంచలన సాహితి, ఏలూరు-2

గ్రంథాలయ శిక్షణ - సాహిత్యం

ఏ ఉద్యమమైనా నాలుగు కాలాలపాటు నిలబడి ప్రజాసేవ చేయాలంటే దానికి సుశిక్షితులైన సిబ్బంది ఉండాలి. గ్రంథాలయాలను క్రమబద్ధంగా నడిపించడానికి సిబ్బందిని తయారు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ లో యీ దిగువ సంస్థలు పనిచేస్తున్నాయి.

సంఖ్య	సంస్థ పేరు	శిక్షణ
1	ఆంధ్ర విశ్వవిద్యాలయం వాల్తేరు	డిగ్రీ కోర్సు
2	ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు	,,
3	ఇన్స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ హైదరాబాదు	సర్టిఫికెట్ కోర్సు (ఆంగ్లంలో)
4	గ్రంథాలయ శిక్షణాలయం విజయవాడ	సర్టిఫికెట్ కోర్సు (తెలుగులో)
5	కాలేజ్ ఆఫ్ లాంగ్వేజెస్ హైదరాబాదు	సర్టిఫికెట్ కోర్సు (ఆంగ్లంలో)
6	వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి	,,

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ శాస్త్రంలో యిద్దరు పరిశోధన చేస్తున్నారు.

శిక్షణ పొందినవారు :

ఆంధ్రలో చిరకాలంగా గ్రంథాలయ శిక్షణకు మంచి ప్రోత్సాహం లభిస్తోంది. గ్రంథాలయ సంస్థలు ఏర్పడినప్పటినుంచీ సిబ్బందిని నియమించి వారికి గ్రంథాలయ శాస్త్రంలో శిక్షణ యిప్పిస్తోంది. అందుచేత సర్టిఫికెట్ స్థాయిలోను, డిగ్రీస్థాయిలోను ఉద్యోగులు వందలసంఖ్యలో పెరిగిపోయారు. ఈ క్రింది వివరాలను బట్టి చూస్తే మనకీ విషయం స్పష్టమౌతుంది.

సంఖ్య	వివరాలు	1968–69	1969–70	1970–71
1	సర్టిఫికెట్ కలవారు	317	329	362
2	డిప్లమా లేదా డిగ్రీకలవారు	89	97	96

వీరందరూ పౌరగ్రంథాలయాల ఆధ్వర్యంలోని గ్రంథాలయాలలో పనిజేస్తున్నారు. ఇంత హెచ్చు సంఖ్యలో శిక్షణ పొందినవారు పౌరగ్రంథాలయాలలో పనిచేయడం మరెచ్చటా లేదని చెప్పనెచ్చు వీరుగాక ఉద్యోగాలు రానలసినవారు కళాశాలలో, పాఠశాలలో యితర సంస్థలలో గ్రంథపాలకులుగా పనిజేస్తున్నవారు వందల సంఖ్యలో లేకపోలేదు.

గ్రంథాలయ సాహిత్యం :

గ్రంథాలయ సాహిత్య క్షేత్రంలో భారతీయులు పసిడిపంటలు పండించారు. భారతీయులు గ్రంథాలయ శాస్త్రంలో చేస్తున్న పరిశోధనలు యీనాడు పాశ్చాత్యదేశాలకు అనేక విషయాలలో కనువిప్పు కలిగిస్తున్నాయి. ఇందు ముఖ్యంగా అఖండ ప్రజ్ఞాశాలి డాక్టరు రంగనాథన్ రచనలు, ప్రయోగాలు, పరిశోధనలు, యీవత్సపంచాన్ని ఉద్భూతలుగాగిస్తున్నవి. ఈ పనంతా ఆంగ్లభాషలోనే జరుగుతున్నది. భారతీయ భాషలలో హిందీ, తెలుగు, బెంగాలి మొదలైన మూడు నాలుగు భాషలలో తప్ప గ్రంథాలయ సాహిత్యం అభివృద్ధి

చెందలేదు. వీటిలో ముఖ్యంగా తెలుగులోనే గ్రంథాలయ సాహిత్యం హెచ్చుగా వచ్చినట్లు తెలుస్తున్నది. పుస్తకాలు, పత్రికలు, సివేదికలు, కరపత్రాలు, ప్రత్యేక సంచికలు యింత హెచ్చు సంఖ్యలో మరేభాషలో ప్రచురింపబడటం లేదంచే ఆశ్చర్యంలేదు. ఈ పరంగా తెలుగులో యీ సంగతిలో ప్రచురింపపడిన పత్రికల, పుస్తకాల వివరాలు యీ దిగున యివ్వబడుతున్నవి.

గ్రంథాలయ సర్వస్వము:

దాదాపు అర్ధశతాబ్దంనుంచీ యీ పత్రిక ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘమువారి ఆధ్వర్యంలో నడుపబడుతున్నది. మధ్య మధ్య అనేక అవాంతరాలు, అనివార్య పరిస్థితులవలన స్వల్పకాలం ఆగిపోయినా యిటీవలి కాలంలో మాసపత్రికగా కొనసాగుతూ ఉంది. ఈ పత్రికలో ముఖ్యంగా గ్రంథాలయశాస్త్ర సంబంధమైన వ్యాసాలు, సాహిత్య సంబంధ రచనలు ఉంటాయి. వీటికితోడు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము, జిల్లాశాఖల కార్యక్రమాలు, భారతదేశంలోనూ, వివిధ దేశాలలోనూ గ్రంథాలయలోకంలోని విశేషాలు ఉచిత గ్రంథాల వివరాలు ఉంటాయి. యీ సంవత్సరకాలంలో యీ పత్రికకు 8 సంచికలు మాత్రం వచ్చాయి. దీని సంపాదకుడు పాతూరి నాగభూషణంగారు.

పుస్తక ప్రపంచం :

ఇది "ఇంటింటా స్వంత గ్రంథాలయ" ప్రణాళిక పుస్తకాల అభిమానుల పత్రిక. కేవలం వ్యాపారమే ప్రధానంగా ఈ పత్రికా ప్రచురణను యం శేషాచలం అండ్ కంపెనీవారు ప్రారంభించినా తెలుగునాట పుస్తకాల ప్రచారానికి ఈ పత్రిక ఎంతో దోహదం చేస్తున్నది. గ్రంథాలయ ఉద్యమం చేయవలసిన పనికి ఈ పత్రిక పునాదులను వేస్తున్నది ఈ పత్రికలో ముఖ్యంగా సామాన్యమానవుడు సులభంగా అర్థంచేసుకోగల సాహిత్య వ్యాసాలు, సుగమ

శాస్త్ర రచనలు, కథలు, గాథలు, కల్పనలు, ప్రత్యేకించి పుస్తకాల పరిచయాలు, సమీక్షలు ఉంటాయి. స్వీయ గ్రంథాలయాలు పెట్టుకోవాలనుకొనేవారికి ఈ పత్రిక దర్పణంలాగా ఉపయోగిస్తుంది. మార్గదర్శకంగా ఉంటుంది. ఎట్టి ఒడుదుడుకులు లేకుండా యీ పత్రిక క్రమబద్ధంగా నడుస్తున్నది. ఈ సంగీలో దీనికి 12 సంచికలు ప్రచురింప బడ్డాయి. దీని సంపాదకుడు : ఎం ఎన్ రావు

సమాచార లేఖ :

జిల్లా స్థాయిలో నిర్వహించే సంఘాలలో గుంటూరు జిల్లాకు అగ్ర తాంబూలం యివ్వవలసి యుంటుంది. ఈ జిల్లాలోని గ్రంథాలయ చైతన్యం అటువంటిది. ఈ జిల్లా గ్రంథాలయ సంఘంచే 1970 నుంచీ కనీసం రెండు మాసాల కొకసారి సమాచార లేఖ ప్రచురింపబడు తున్నది. ఇందు జిల్లాలోని గ్రంథాలయ కార్యకలాపాలు ఎంతో వివరంగా తెలుపబడ్డాయి. దీన్ని ఎంతో వ్యయప్రయాసలతో నిర్వహిస్తున్న సంఘ అధ్యక్షులు చిర్రావూరి నాగభూషణాచార్యులుగారు, దీని సంకలనకర్త ఆళ్ళ రాఘవయ్యగారు అభినందనీయులు.

సాహిత్య అవసరం :

ప్రాంతీయ భాషలలో గ్రంథాలయ శాస్త్రంపై రచనలు చాల తక్కువ వచ్చాయి. హెచ్చుభాగం మహాసభల నివేదికలు, ఉపన్యాసాలు వచ్చాయి. గ్రంథాలయాల క్రమబద్ధ నిర్వహణకు శాస్త్రీయ రచనల అవసరం ఎంతో వుంది. ఈ లోటు తీర్చడం కోసం కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

తెలుగులో గ్రంథాలయ శాస్త్రం :

ప్రాంతీయ భాషలలో గ్రంథాలయ శాస్త్రంపై రచనలు చాల తక్కువ వచ్చాయి. హెచ్చు భాగం మహాసభల నివేదికలు,

ఉపన్యాసాలు, వార్షిక సంచికలు వచ్చాయి. గ్రంథాలయాల క్రమ బద్ధమైన నిర్వహణకు సుగమ శాస్త్రీయ రచనలు హెచ్చుగా రావలసి ఉంది. ఈ లోటును తీర్చడం కోసం కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని యీ ఏడాది కాలంలో గ్రంథాలయ శాస్త్రానికి సంబంధించిన పుస్తకాలేవీ అచ్చు కాలేదు. ఉద్యమానికి సంబంధించిన కొన్ని అచ్చయినాయి. వాటి వివరాలు తెలుసుకుందాం. ఈ సందర్భంలో వార్షికంగా వెలువడుతున్న గ్రంథాలయ దర్శిని 1971 ని గురించి ప్రత్యేకంగా వివరించ నవసరం లేదు.

పశ్చిమ గోదావరి గ్రంథాలయ దర్శిని :

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థలు పనిజేస్తున్నప్పటికీ ఆ యా జిల్లాలలో గ్రంథాలయాల వివరాలు తెలిపే సమాచార గ్రంథాలను ప్రచురించే ప్రయత్నం యింతవరకు ఎవరూ చేయలేదు. ఈ అవసరాన్ని తొలిసారిగా పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ గుర్తించింది. జిల్లాలో గల అన్ని తరగతుల పౌర గ్రంథాలయాల సమాచారాన్ని తయారు చేయించి 1971 ఫిబ్రవరిలో జరిగిన సదస్సు సందర్భంలో ప్రకటించింది. ఇందు మొత్త 174 గ్రంథాలయాల వివరాలున్నాయి.

సంస్మరణ సంచిక :

గ్రంథాలయ భీష్మ భూపతిరాజు తిరుపతిరాజు, కాళ్ళకూరి నరసింహం పంతులుగారలు ఈ శతాబ్ది తొలిపాదంలో భీమవరం తాలూకాలో గ్రంథాలయ రంగంలో అపూర్వమైన కృషి చేశారు. వారి కృషిని మరొక్కమారు సంస్మరించి, యువ కార్యకర్తలకు ఉత్తేజాన్ని కలిగించవలెననే ఉద్దేశంతో పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఈ ఇరువురి శతజయంతి ఉత్సవాలను తలపెట్టింది. ఈ సందర్భంలో ఒక సంస్మరణ సంచికను శతజయంతి ఉత్సవ సంచిక పేరుతో కుముదవల్లిలోని శ్రీ వీరేశలింగకవి సమాజ

గ్రంథాలయంచారు జిల్లా గ్రంథాలయ సంస్థ వారి సహకారంతో ప్రకటించింది. దీని సంపాదకుడు శ్రీ వెలగా వెంకటప్పయ్య.

శ్రీ భూపతిరాజు తిరుపతిరాజు :

పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ చరిత్రలో గ్రంథాలయ తపస్వి భూపతిరాజు తిరుపతిరాజు గారికి ఒక సమున్నతమైన స్థానమున్నది. వారి సేవా ప్రభావం ముఖ్యంగా భీమవరం పరిసర ప్రాంతాలలో స్పష్టంగా కనిపిస్తుంది. వివిధ రంగాలలో వారి సేవలను ప్రశంసిస్తూ హరి ఆది శేషువుగారు చక్కని గ్రంథాన్ని రచించారు. గ్రంథాలయోద్యమ కార్యకర్తలు దీనిని తప్పక చదువవలసి ఉంది. దీనిని ప్రచురించి తమ కృతజ్ఞతాభావాన్ని వెల్లడించుకున్న కుముదవల్లి, వీరేశలింగకవి సమాజ గ్రంథాలయం పాలకవర్గం అభినందనీయులు.

గుంటూరు తాలూకా గ్రంథాలయ ప్రగతి :

రాష్ట్ర గ్రంథాలయోద్యమంలో గుంటూరు జిల్లాకు ఒక ప్రత్యేకత ఉంది. ఇచట సమర్థవంతమైన జిల్లా సంఘం తోబాటు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, బాపట్లలలో తాలూకా సంఘాలు కూడ పనిజేస్తూ ఉద్యమవ్యాప్తికి తోడ్పడుతున్నాయి. ఇందు గుంటూరు తాలూకా సంఘం తాము సాధించిన ప్రగతిని ఒక పుస్తక రూపంలో ప్రకటించి ఎల్లరకు మార్గదర్శకమైంది. ఇందు గుంటూరు తాలూకాలోని గ్రంథాలయాల, గ్రంథాలయ కార్యకర్తల పూర్తి వివరాలున్నాయి. గ్రంథాలయ కార్యకర్తలు దీనిన్నీ ముఖ్యంగా పరిశీలించాలి. కరదీపికగా ఉంచుకోవాలి ఈ సంపుటిని తయారీలో కృషి చేసిన వారందరు అభినందనీయులు.

ఇవిగాక నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఒక సంచికను, నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ "గ్రంథాలయ గేయాలు" అనే పుస్తకాన్ని ప్రచురించినట్లు తెలుస్తూంది. వాటి వివరాలు యింకా అందలేదు.

పుస్తకాల ప్రచురణ

తెలుగులో పుస్తకాల ప్రచురణ :

భారత ముద్రణ చరిత్రలో తెలుగు గ్రంథాల ముద్రణకు ప్రత్యేక ప్రాముఖ్యం ఉంది. తెలుగులో తొలిసారిగా క్రైస్తవ మిషనరీల సహాయంతో 1746, 1747 లలో క్రైస్తవ ప్రార్థనా గీతాలను ముద్రించారు. ఆతర్వాత కదిలే అచ్చులతో తొలిసారిగా బైబిల్ కొత్తనిబంధన 1812 లో అచ్చయింది. 1816 లో క్యాంబెల్ తెలుగు వ్యాకరణం, ఆతర్వాత 1827 లో శబ్దమంజరి, 1860 లో చిన్నయసూరి బాల వ్యాకరణం అచ్చయినాయి దీనితో కదిలే అచ్చులతో అచ్చు విరివిగా సాగి నేటికీ ప్రచారంలో ఉంది. గ్రంథ ప్రచురణకు తొలిదశలో ప్రోత్సహించిన వారిలో క్రైస్తవ మిషనరీలు, పరవస్తు రంగాచారి, బహుజనపల్లి సీతారామాచార్యులు, ప్రచురణ కర్తలలో వావిళ్ళ రామస్వాశాస్త్రులు, ఆనందా ప్రెస్సుకు చెందిన త్యాగరాయచెట్టి ముఖ్యులు.

నవభారతానికి నాంది :

19 వ శతాబ్ది తుదిభాగం, 20 వ శతాబ్ది మొదటి భాగంలో భారత జాతీయ పునరుజ్జీవనానికి పునాదులు వేయబడ్డాయి. ఈ కాలంలోనే తెలుగు బోధనాభాషగా పాఠశాలలో ప్రవేశపెట్టడం వలన, ప్రజానీకాన్ని జాగృతపరచే ప్రజా ఉద్యమాలవలన, ప్రపంచంలో జరిగే సంగతులు, విజ్ఞానశాస్త్ర విషయాలు అందరికీ అందజేయాలనే ఉత్కంఠ కొందరు యువకులలో బయలుదేరటం వలన తెలుగులో

పుస్తకాల ప్రచురణ అధికమైంది. ఈ సమయంలోనే విజ్ఞానచంద్రికా మండలి, వేంకటేశ్వర గ్రంథమాల మొదలయిన సంస్థలు బయలుదేరి తెలుగులో సులభ గ్రాంథికంలో కథలు, నాటకాలతో బాటు విజ్ఞాన దాయక గ్రంథాలను ప్రచురించినవి. దాదాపు యిదే కాలంలో బయలుదేరిన గ్రంథాలయోద్యమం యీ పుస్తకాలకు మంచి ఆదరాన్ని యిచ్చి ప్రోత్సహించింది. ఆ తర్వాత బయలుదేరిన వ్యావహారిక భాషా ఉద్యమం పుస్తకాల ప్రచురణకు కొండంత బలాన్నిచ్చింది. చౌకధరలో సచిత్ర మాసపత్రికలు, వారపత్రికలూ రావడంచేతనూ, ఈ పత్రికలూ, యితర సంస్థలు ఏటేటా పోటీలు నిర్వహించడం చేతనూ అనేక మంది నూతన యువ రచయితలు, ముఖ్యంగా స్త్రీలు రచనా వ్యాసంగంలోకి దిగారు. సాధారణ విద్యాభ్యాసం గల చదువరి సులభంగా అర్థంజేసుకొని ఆనందించే రీతిలో కుప్పలు తెప్పలుగా కథలు, కథలు – మొదలయిన రచనలు అనేక నూతన ప్రక్రియలలో వచ్చాయి. వీటికి మంచి ఆదరంగూడ లభించింది.

వినిమయ అవకాశాలు :

తెలుగునాట గ్రంథాలయ చట్టం అమలులోకి వచ్చాక నందల సంఖ్యలో భారీ ఎత్తున గ్రంథాలయాలు స్థాపించబడినాయి. పంచాయతీలు, ప్రయివేటు సంస్థల పరంగా వేలసంఖ్యలో గ్రంథాలయాలను స్థాపించడానికి ప్రభుత్వం ప్రోత్సహించింది. పుస్తకాలు హెచ్చుగా చెల్లుతాయనే నమ్మకం కలిగింది. అంచేత పందలసంఖ్యలో ప్రచురణ కర్తలు ఈ ఉద్యమంలోకి ఉపక్రమించారు. లాభాపేక్ష లేని మరి కొన్ని స్వచ్ఛంద సేవక సంస్థలుకూడ ఈ పనిలోకి ఉపక్రమించాయి. ఏటేటా వేలసంఖ్యలో పుస్తకాల ప్రచురణ కొనసాగిస్తున్నాయి.

ప్రభుత్వ సహాయం :

పుస్తకాల విషయంలో ప్రభుత్వం అమ్మకపు పన్నును మినహాయించి ఎంతో ఉదారంగా వ్యవహరించిందిగాని యితర విధాలుగా

అట్టే సహాయం చేయడం లేదు. కనీసం దీనినొక పరిశ్రమగానైనా గుర్తించడం లేదు. ఇతర వృత్తులకు, పరిశ్రమలకూ చేసే సహాయం దీనికి చేయడం లేదు. పుస్తకాలు జాతి భవితవ్య పోషకాలని ప్రభుత్వం గమనించి - ప్రచురణకు అనుసరమైన కాగితమూ, ముద్రణా యంత్రాలను సరసమైన ధరలకు అందజేసే అవకాశం కల్పించడంలోనూ. ప్రచురించిన పిదప పుస్తకాలను దేశ విదేశాలలో అమ్మకమునకు వసతులు కల్పించడంలోనూ, ప్రభుత్వం చొరవ చూపవలసియుంది, ఇన్ని తీరులుగా ప్రోత్సహించినపుడే పుస్తకాల ప్రచురణ ఒకి పరిశ్రమగా దేశంలో నిలువ గలుగుతుంది. మిగతా పరిశ్రమలన్నిటికీ దోహదకారిగా నుండగలుగుతుంది. నిర్ణీతమైన ఫలితాలను ఇస్తుంది.

ప్రచురణ సంస్థలు :

తెలుగులో పుస్తకాలు ప్రచురించేవారు వ్యక్తులుగాని, వ్యాపార సంస్థలుగాని, స్వచ్ఛందసేవక సంస్థలుగాని కనీసం రెండు వేలయినా వుంటాయి. వ్యక్తులలో చాలభాగం రచయితలే. చాల మంది రచయితలు తమ పుస్తకాలు తానే ప్రచురించుకొని అమ్మ్ కుంటారు. పుస్తకాల ప్రచారానికి యిది మంచిమార్గం కాదు. ఇహ ప్రచురణ కర్తల విషయం ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. కేవలం లాభాపేక్షతో ఈ పని చేస్తుంటారు. వీరిలో ప్రజల్ని బాగుపరచాలనే సదాశయంతో పుస్తకాలను ప్రచురించేవారు కూడ లేకపోలేదు. అయితే వీరిసంఖ్య ప్రత్యేకమీద లెక్కపెట్టినచ్చు. పోతే పుస్తకాలు ప్రచురించే స్వచ్ఛంద సంస్థలు బహు తక్కువగా వున్నాయి. ఐతే యీ సంస్థ చాల భాగం సాధారణ ప్రచురణకర్తలు ప్రచురించలేని అనేక ప్రామాణిక గ్రంథాలను ప్రచురిస్తున్నాయి. అసలు వీటి ఆశయంకూడ యిదే. వీటిని సత్వరం ప్రోత్సహించవలసిన అవసరం వుంది. వీటిని గురించి కొన్ని విషయాలు యిప్పుడు తెలుసుకొందాం.

కేంద్ర సాహిత్య అకాడమీ :

భారతదేశంలో సాహిత్యం అభివృద్ధి చేయడానికి, సాహిత్యంలో ఉన్నత ప్రమాణాలను ఏర్పరచడానికి, వివిధ భాషలలో సాహిత్య కార్యకలాపాలను సమన్వయ పరచడానికి భారత ప్రభుత్వం 1954 మార్చి 12 వ తేదీన సాహిత్య అకాడమీని స్థాపించింది. సాహితీ పరులు, సాహిత్యాభిమానులు యిందు సభ్యులుగా ఉంటారు. యీ అకాడమీ ప్రతి సం అంతకుముందు మూడు సం కాలంలో ప్రచురించిన రచనలను పరిశీలించి ఒక్కొక్క భాషలో ఒక ఉత్తమ రచయితకు రు 5000 బహుమతి యిస్తుంది. రాజ్యాంగంలో వివరింపబడిన 14 ప్రధాన భాషలతో బాటుగా సాహిత్య అకాడమీ యింగ్లీషు, సింధి, మైథిలి మొదలయిన భాషలనుగూడ గుర్తించింది. ఈ భాషలన్నిటిలో పుస్తకాలను ప్రచురణ చేస్తూఉంది.

జాతీయ పుస్తక సంస్థ :

ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించుటకు, అందుబాటులో ఉండే ధరలలో అనేక విషయాలపై అన్ని భాషలలో పుస్తకాలను ప్రచురించుటకు; పుస్తక ప్రదర్శనలను, సదస్సులను నిర్వహించుటకు, పుస్తకాల తయారీలో ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించేందుకు సామాన్య ప్రజానీకానికి పుస్తకాలంటే అభిమానం కలుగజేసేందుకు ఈ సంస్థ భారత విద్యామంత్రిత్వ శాఖవారి సహకారంతో స్వతంత్ర సంస్థగా జాతీయ పుస్తక సంస్థ (నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా) 1957 లో ఏర్పడింది.

ఈ సంస్థ యిప్పటికి భారతీయ భాషలలో 700 పుస్తకాలను వైగా ప్రచురించింది. పుస్తక ప్రచురణకు సంబంధించిన వివిధ విషయాలపై సభలు, సదస్సులు నిర్వహించింది. ప్రస్తుతం ఇండియా - ది లాండ్ అండ్ పీపుల్ జాతీయ నాయకుల జీవితాలు అనే రెండు విషయాలపై రచనలు తయారు చేయించడంలో నిమగ్నమైయున్నది.

దీనితో బాటు నెహ్రూ బాలల గ్రంథాలయం పేరుతో అన్ని భాషలలో పిల్లల పుస్తకాల తయారీకి పూనుకొన్నది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి :

తెలుగు సాహిత్యాన్ని సర్వవిధాలా అభివృద్ధి చేయడానికి, రచయితలను ప్రోత్సహించడానికి ప్రజలలో వాజ్మయాభిరుచి కలుగ జేయడానికి, ఆంధ్ర పదేశ్ సాహిత్య ఆకాడమి 1956 నవంబరు 1 వ తేదీన పర్వడింది.

ఈ సంస్థ తెలుగు సాహిత్య వికాసాలకు జీవితాలను అంకితం చేసి సంస్మరనీయమైన కృషిచేసిన క్షేత్రయ్య, చిన్నయసూరి, గిడుగు వెంకట రామమూర్తి, వేదం వెంకటరాయశాస్త్రి మొదలైనవారి వర్ధంతులను, గురజాడ, రాగూరు మొదలైన మహనీయుల శత వార్షిక ఉత్సవాలను, నిర్వహించడంతో బాటుగా సాహిత్యాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఏటేటా వివిధ విషయాలపై పోటీలు నిర్వహించి బహుమతులను యిస్తోంది.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రివర్యులు యం ఆర్ అప్పారావుగారి సూచనను అనుసరించి తెలుగు భాషలో ప్రాచీన సాహిత్యం అందరికీ అందుబాటులో ఉండేటట్లుగా వెలువరించడానికి నిర్ణయించింది. ఇందుకు తొలిజట్టుగా తెలుగు సాహిత్యంలో మణిపూసలలాటి 27 ప్రబంధాలను అందించింది. ఆ విషయాలపై ప్రత్యేకంగా పరిశోధన చేసిన పండితులచే రాదాపు 40 పుటల పీఠిక యీ పుస్తకాలకు ప్రత్యేకమైన అలంకారం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేసిన పనులలో అందరికీ అందుబాటైన వెలలో ఉదాత్తమైన యీ గ్రంథాల ప్రచురణ ఎన్నదగింది. అకాడమీ యీ ఏడాది మహాభారత ప్రచురణను చేపట్టింది.

ఆంధ్ర సారస్వత పరిషత్తు :

ఆంధ్ర సారస్వత సంస్కృతుల అభివృద్ధి, అక్షరాస్యతావ్యాప్తి ఆశయాలతో ఆంధ్ర సారస్వత పరిషత్ హైదరాబాదులో 1943 మే 30 వ తేదీన ఏర్పడింది. ఈ సంస్థకు మొదటినుండీ ఆంధ్రపితామహా మాడపాటి హనుమంతరావుగారి అండదండలు లభించాయి. ఈ సంస్థ ఏటేటా సభలు, కవిసమ్మేళనాలు నిర్వహిస్తూ, తెలుగులో పరీక్షలు నిర్వహిస్తూ - పుస్తక ప్రచురణగూడ సాగిస్తోంది. ఇప్పటికి ఈ సంస్థ 100 పుస్తకాలదాకా ప్రచురించింది. ఇందు ముఖ్యంగా సురవరం ప్రతాపరెడ్డిగారి ఆంధ్రుల సాంఘిక చరిత్ర సర్వదా ఎన్న దగినది. వీరి భారత, భాగవత ఉపన్యాసాలు, స్త్రీలపాటలు ప్రశస్థ ప్రచురణలు

తెలుగు భాషా సమితి :

తెలుగులో సమగ్ర విజ్ఞానసర్వస్వము తయారుచేసే ఉద్దేశంతో దాదాపు 15 సం క్రితం తెలుగు భాషా సమితి మద్రాసులో ఏర్పడింది. ఇటీవల ఈ సమితికి హైదరాబాదులో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో దివ్యమైన స్వంత భవనాలు సమకూర్చబడినవి. ఇప్పటికీ ఈ సంస్థ తరఫున విజ్ఞాన సరస్వము 12 సంపుటములు వెలువడలయినవి. జీవ, సాంకేతిక విజ్ఞానం మరో రెండు సంపుటాల తయారి ముగింపు దశలో ఉన్నది. తుది రెండు సంపుటాలు త్వరలో పూర్తి అవుతాయని సమితి పాలకవర్గం అభిప్రాయపడుతున్నది.

సైన్స అకాడమి :

ఆంధ్రప్రదేశ్‌లో విజ్ఞానశాస్త్ర ప్రచారంచేసే నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్‌కు మాజీ విద్యామంత్రివర్యులు పి వి జి రాజుగారి ప్రోత్సాహంతో ఈ సంస్థ నాలుగు సం క్రితం ప్రారంభింపబడింది. ఈ సంస్థ తరఫున విజ్ఞానశాస్త్రము అభివృద్ధి చేయడానికి విద్యాసంస్థలలోనూ,

సామాన్య ప్రజానీకంలోనూ విజ్ఞానం వ్యాప్తిచేయడానికి వైజ్ఞానిక సాహిత్యాన్ని ప్రచురించడానికే పథకాలు రూపొందించ బడినవి. తెలుగులో విజ్ఞానశాస్త్రం ప్రచారం చేసేందుకు కొన్ని పుస్తకాలను ప్రచురించింది. మరికొన్ని పుస్తకాలు ప్రచురణకు సిద్ధంగా ఉన్నాయి. అంతేగాక తెలుగులో ధారావాహికంగా సుగమశాస్త్ర గ్రంథాలు ప్రచురించడానికి, ఒక వైజ్ఞానిక పత్రికను ప్రచురించడానికి ప్రయత్నాలు తీవ్రంగా సాగుతున్నాయి.

ఇంటింటా గ్రంథాలయం :

దాదాపు ఒక అర్ధశతాబ్దానికి పూర్వం మచిలీపట్నంలో యం శేషాచలం అండ్ కో పేరుతో వ్యాపారపద్ధతిలో స్థాపించబడిన సంస్థ యిటీవలి కాలంలో "ఇంటింట గ్రంథాలయం" అను నూతన పథకం స్థాపించి పుస్తక పరిశ్రమలో విప్లవకరమైన మార్పుతో పుస్తక ప్రచారంలో ఏ అధికార, అనధికార సంస్థ చేయని కృషిని ఒక్క చేతివీడుగా చేసింది. ఫోర్డ్ ధర్మసంస్థ సలహాదారు శ్రీ ఆర్థర్ ఒసెన్‌బర్గ్ సూచనపై యీ ప్రణాళిక మే నెల 1969 లో స్థాపించ బడింది. ఈ ప్రణాళికలో యిప్పటికి 26,000 చందాదారులున్నారు. దీనినిబట్టి యీ ప్రణాళిక ఎంత బాగా ప్రజలచే ఆదరించబడిందో బోధపడుతుంది. ఈ ప్రణాళికలో చందాదారులు ప్రతినెల కొంతడబ్బు వసూలుగా కొన్ని నెలలతర్వాత చెల్లించి తాము చెల్లించిన డబ్బుకంటె పెలగల హెచ్చు పుస్తకాలను సరాసరి యింటికి తెప్పించుకోగలుగు తారు. పైగా వారికి "పుస్తక ప్రపంచం" అనే మాసపత్రిక ఉచితంగా లభిస్తుంది. స్వంత గ్రంథాలయం పెంపొందించుకోవాలనే వారికి యీ ప్రణాళిక కల్పవృక్షంలా తోడ్పడుతుంది. పుస్తకాలను ఆకర్షణీయంగా ముద్రించడంలో ఈ సంస్థకు పెట్టింది పేరు.

ఎమెస్కో పుస్తకాలు :

సుప్రసిద్ధ క్రైంచి విమర్శకుడు, సారస్వత పరిశీలనా నిపుణుడు రాబర్ట ఎస్పార్క్ ఆమధ్య మద్రాసులో ప్రసంగిస్తూ "పలుచటి అట్ట

పుస్తకాల ప్రచురణ బహుశ యిరవయ్యవ శతాబ్ది ద్వితీయార్ధంలో సంభవించిన ప్రముఖ సంస్కృతి పరిణామం" అని చెప్పిన మాటలలో ఎంతో వాస్తవికత కనిపిస్తోంది. ముఖ్యంగా గత దశాబ్దికాంలో వెలువడిన పాకెట్ పుస్తకాలు ప్రజానీకంలో చదివే అలవాటును విశేషంగా పెంపొందించినవి. ఐతే ఈ పాకెట్ పుస్తకాలలో ఉత్తమగ్రంథాలు తక్కువగా వచ్చాయి. ఈ లోటు తీర్చడానికి యం శేషాచలం కంపెనివారు ఎమెస్కో సీరీస్ పేరున పలుచటి అట్ట పాకెట్ పుస్తకాల ప్రచురణను 1967 అక్టోబరునుంచి ప్రారంభించి అప్పటినుంచి ప్రతినెల 4 పుస్తకాలనంతున ప్రచురిస్తున్నాను. ప్రసిద్ధ రచయితల నవలలు, కథలు యింకు ప్రచురించబడుతున్నవి. ఈపథకం వలన దాదాపు 200 పుటల పుస్తకం ముచ్చటైనరీతిలో చవునరికి రెండు రూపాయలకే లభిస్తోంది. మొత్తంమీద ఈ పుస్తకాల ప్రచురణ పుస్తకవ్యాపారంలో ఒక సంచలనం కలిగించింది. ఇటీవలే యీ సంస్థ సంప్రదాయ సాహిత్య పేరున పంచకావ్యాలను ప్రచురించింది. మరికొన్ని ప్రసిద్ధ కావ్యాలను ప్రచురిస్తుంది.

గాంధి సాహిత్య ప్రచురణాలయం :

ఆంధ్రప్రదేశ్‌లో గాంధీజీ భావ పరంపరను ప్రచారంచేసేందుకు ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గాంధిస్మారకనిధి ఆధ్వర్యంలో యీ ప్రచురణాలయం 1959 సం॥ నుండి పనిజేస్తుంది. గాంధి సాహిత్యాన్ని సమగ్రంగా తెలుగులో ప్రామాణికమైన అనువాదాలతో ప్రచురించడం ఈ సంస్థ లక్ష్యం. ఇప్పటికి ఈ సంస్థ గాంధిజీ రచనలు, గాంధీజీపై యితరుల రచనలను సుమారు 100 ప్రచురించింది. గాంధీజీ శతజయంతిలోగా గాంధిజీ రచనలలో ముఖ్యమయిన వాటన్నిటిని ప్రచురించాలనే సత్సంకల్పంతో ఈ ప్రచురణాలయం నిరంతరం శ్రమిస్తోంది.

మరికొన్ని సంస్థలు :

పైన వివరించిన సంస్థలుగాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్ర, ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలు, దక్షిణ భారత హిందీ ప్రచారసభ, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి, ఆంధ్ర రచయితల సంఘం, రామకృష్ణ మిషన్, సాహితీ సమితి, సర్వోదయ సాహిత్య ప్రచారసమితి, ఆంధ్ర భాలానంద సంఘం, శాస్త్ర విజ్ఞానం చరిత్ర తెలుగు ఉద్గ్ర అకాడమీ మొదలైన అనేక సంస్థలు తమ యితర కార్యకలాపాలతోపాటు పుస్తకాల ప్రచురణను సాగిస్తున్నవి.

ప్రచురణల సంఖ్య :

దేశం మొత్తంమీద అన్ని భాషలలో అన్ని విషయాలపై ప్రచురింపబడే పుస్తకాలు కలకత్తాలోని జాతీయ గ్రంథాలయానికి చట్టరీత్యా పంపవలసియున్నది. ఈ ప్రచురణల సహాయంతో భారత జాతీయ గ్రంథసూచి (ఇండియన్ నేషనల్ బిబ్లియోగ్రఫి) రూపొందించబడుతుంది. ఈ అపూర్వ ప్రయోజనాన్ని యిప్పటికీ కొందరు ప్రచురణకర్తలు గుర్తించకపోవడం దురదృష్టకరం. తెలుగులో ప్రతి ఏడు సుమారు వెయ్యికిపైగా కొత్త పుస్తకాలు అచ్చవుతున్నాయి. ఈ పుస్తకాలు పూర్తిగా జాతీయ గ్రంథాలయానికి చేరడంలేదు. ఈ సూచీ ఉపయోగాన్ని ప్రచురణకర్తలకు వివరించి, అచ్చయిన ప్రతి పుస్తకమూ విధిగా ఈ జాతీయ సంస్థకు చేరే పని చూడవలసి యుంది. కలకత్తాలోని జాతీయ గ్రంథాలయానికి గత మూడు సంవత్సరాల కాలంలో చేరిన పుస్తకాల వివరాలు యిలా వుంటాయి.

భాషల వారీగా వివరాలు :

సంఖ్య	భాష	1968–69	1969–70	1970–71
1	తెలుగు	1109	1003	1253
2	మొత్తం భాషలు	20,978	19,302	18,305

రాష్ట్రాల వారీగా వివరాలు :

సంఖ్య	రాష్ట్రం	1968–69	1969–70	1970–71
1	ఆంధ్రప్రదేశ్	1150	1108	1328
2	తమిళనాడు	1458	1470	1482
3	మొత్తం రాష్ట్రాలు	20,978	19,302	18,305

ఈ సంబంధమైన పూర్తి వివరాలు అనుబంధంలో యివ్వబడ్డాయి.

ప్రచురణ కర్తల సంఘం :

మనరాష్ట్రంలో యిటీవల పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్ అసోసియేషన్ ఏర్పడింది. బహుకొద్ది కాలంలో యీ సంఘం గణనీయమైన కృషి చేసింది. పుస్తకాల ప్రచురణలో, అమ్మకంలో ఎదురౌతున్న అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళింది. ఈ సంఘ ద్వితీయ మహాసభ 1971 మే 23 తేదీన తిరుపతిలో జరిగింది. అందలి తీర్మానాలు యీ దిగువ పొందుపరుస్తున్నాము.

1 పుస్తక ప్రచురణకర్తలు తమ ప్రచురణలను సాధ్యమైనంత వరకు ఆయా ప్రాంతాలలో వున్న పుస్తక విక్రేతల ద్వారా సప్లయి చేయుటకు ప్రోత్సహించగలరని కోరడమైనది.

2 మన అసోసియేషన్ వార్షిక సమావేశములు, కార్యవర్గ సమావేశములు సాధ్యమైనంతవరకు ఒకేచోట గాకుండ, ఒకొక్కక్క సారి ఒకొక్కక్క జిల్లాలో ఏర్పాటు చేయునలసినదిగా కోరడమైనది.

3 స్టేషనరీ (నోట్ పుస్తకములు) పై సేల్స్ మినహాయింపు చేసేందుకు ప్రభుత్వముతో రాయబారాలు జరపాలి. ఇందుకు ఉదాహరణగా మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో స్టేషనరీపై టాక్సు లేదని ప్రభుత్వానికి నచ్చచెప్పాలి.

4 రెండవ పద్ధతిని గ్రంథాలయములు అనుసరించరాదనీ ప్రభుత్వమువారు అందుకు వీలుగా ఒక నిర్ణయము చేయవలెనని కోరుతూ తీర్మానించడమైనది.

5 పుస్తకాలపై ప్రొయిట్‌ను సగం రేటు చొప్పున మాత్రమే వసూలు చేయాలని రైల్వే, లారీ కంపెనీల అధికారులను కోరాలి.

6 తెలుగు అకాడమీలాంటి సెమీ గవర్నమెంటు సంస్థలు వారి సంస్థలకు కావలసిన పుస్తకములు సేకరించే సందర్భంలో పుస్తక విక్రేతలతో సమానంగా పబ్లిషర్లనుండి డిస్కౌంటును కోరుతోంది. దీనివలన స్థానిక పుస్తక విక్రేతలకు న్యాయం జరగటంలేదని, ఈ విధమైన చర్యలు యెంతమాత్రం సమంజసం కాదని తీర్మానించడమైనది.

7 పత్రికలకు యిస్తున్నట్లుగానే, పుస్తకములకుకూడా పోస్టల్ కన్సెషన్ యివ్వాలనీ, ఈ సమస్యపై ఫెడరేషన్ వారు కేంద్ర ప్రభుత్వంతో రాయబారం జరపాలనీ కోరుతూ తీర్మానించడమయినది.

8 ప్రచురణ సంస్థలు యిచ్చే ప్రకటనలకు కన్సెషన్ యివ్వవలసినదిగా కోరుతూ పత్రికాధిపతులతోనూ, సంపాదకులతోనూ రాయబారాలు జరపాలని కోరడమైనది.

9 సభ్యులైన ప్రచురణ కర్తలందరి ప్రచురణలు కనీసం సంవత్సరమున కొకసారి ఒక కేటలాగుగా ప్రచురించి దాని కయిన ఖర్చులు ఆయా ప్రచురణకర్తలనుండి దామాషా పద్ధతిని వసూలు చేసి, ఆ కేటలాగులు రాష్ట్రములోని గ్రంథాలయము లన్నిటికీ పంపవలెనని యీ సభవారు కార్యనిర్వహణను కోరుతున్నారు.

10 జాతీయసంస్థ అయిన నేషనల్ బుక్ ట్రస్టు దేశంలోని పుస్తక విక్రేతలకు యిచ్చే కమిషన్ 25% అయినా లైబ్రరీలకు 50% అంతకంటె యెక్కువ యిస్తున్నది. పుస్తకాలు అనగానే అవి అమ్మడుగాని సరుకు అనిపించేలా ప్రభుత్వ సహాయసంస్థలే ప్రవర్తించ

డం అవమానకరం. ఇందుకు నిరసనగా అసోసియేషన్ తరఫునుంచి జాబు వ్రాయాలి. హెచ్చు కమిషన్ ఇచ్చేకంటే పుస్తకంధర తగ్గించి అమ్మటం సబబు అని ఈ సభ అభిప్రాయపడుతోంది.

11 ఇంటర్మీడియేట్, డిగ్రీ తరగతులకు ప్రిస్క్రైబ్ చేసిన ప్రైవేట్ ప్రచురణకర్తల ప్రచురణల వివరాలు సభ్యులకు ప్రతి సంవత్సరము జూన్ నెల మొదటివారంలో సర్కులర్ ద్వారా అసోసియేషన్ తెలియజేయాలి.

12 1971 వ సంవత్సరం అసోసియేషన్ అకౌంట్స్‌ను ఆడిట్ చేయటానికి రావ్ అండ్ మూర్తి విజయవాడ వారిని నియమించడానికి తీర్మానించడమైనది.

13 'హైదరాబాదు, సికింద్రాబాద్ పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్ అసోసియేషన్'ను ది పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు అఫిలియేషన్ యిచ్చుటకు తీర్మానించబడినది. ఇకముందు ముఖ్య కార్యక్రమాలన్నీ జాయింట్‌గా ఆలోచించి కలిసి పనిచేయవలసినదిగా కోరడమైనది.

అలాగే కడప అర్బన్ పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్ అసోసియేషనువారిచే కూడా తమను అఫిలియేట్ చేయవలసిందిగా ఒక తీర్మానం ప్రవేశ పెట్టబడింది.

అఫిలియేషన్ చేసుకొనే అవకాశము మన నిబంధనావళిలో లేదు. నిబంధనావళిని తదనుగుణంగా మార్చిన తదుపరి పై రెండు తీర్మానాలు మన అసోసియేషన్‌లనుండి అలా కోరుతూ తీర్మానములు మన అసోసియేషనుకు పంపమని కోరడమయినది.

అభినందనలు

పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య

గ్రంథాలయోద్యమంలో పనిజేసేవారికి గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకటరమణయ్యగారిని గురించి తెలియజెయ్యడం చంద్రుని వెన్నలతో పరిచయం చెయ్యడం అవుతుంది. అయ్యంకి వారు గత ఆరు దశాబ్దాలుగా వివిధ ప్రజా ఉద్యమాలతో నిరంతరం నిస్వార్థంగా కృషిచేశారు. అన్నిటికంటె మించి గ్రంథాలయోద్యమంలో వారి కృషి నిరుపమానం. భారతదేశంలో మరేవ్యక్తి యీ ఉద్యమాన్ని వాడవాడలా ప్రచారం చేయడంలో యింతటి కృషిని, త్యాగాన్ని చేయలేదంటే ఆశ్చర్యంలేదు. సహజంగా ఉన్న ఉత్సాహంతో ఒక సామాన్య కార్యకర్తగా యీ ఉద్యమంలో ప్రవేశించి గ్రంథాలయ శిక్షణ, గ్రంథాలయ నిర్వహణ, గ్రంథాలయ యాత్రలు, వర్గీకరణ మొ అన్ని రంగాల్లో పనిజేశారు. తెలుగునాటగల ప్రతి గ్రామం వారు పర్యటించారు. గ్రంథాలయాలు పనిజేయడానికి, కొత్త గ్రంథాలయాలు స్థాపించడానికి విశేషంగా కృషిచేశారు

గ్రంథాలయసేవలోనే జీవితాన్ని గడుపుతూ ప్రతి నిముషమూ గ్రంథాలయాల ప్రగతిని గురించి ఆలోచిస్తున్న వెంకటరమణయ్యగారికి ప్రభుత్వం యిటీవల పద్మశ్రీ గౌరవంతో సత్కరించింది.

వారు స్థాపించిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, వారి ప్రోత్సాహంమీద స్థాపించబడిన మద్రాసు గ్రంథాలయ సంఘం, బెంగాల్ గ్రంథాలయ సంఘం, పంజాబ్ గ్రంథాలయ సంఘం యీనాడు జయప్రదంగా పనిజేస్తున్నవి. వారు స్థాపించిన అఖిలభారత

పౌర గ్రంథాలయ సంఘం యీనాడు మరొక రూపుదాల్చింది. వారు స్థాపించిన సంస్థే విశేషంగా అభివృద్ధిపొంది ప్రజాసేన చేస్తుండగా చూచి ఆనందించే అదృష్టం వారికి కలిగింది. ఇంతటి అపూర్వమైన అదృష్టం కలిగినవారు భాగ్యవంతులలో బహు అరుదు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ :

కళాప్రపూర్ణ, కవిసామ్రాట్, పద్మవిభూషణ విశ్వనాథ సత్యనారాయణగారికి భారత సాహితీ జగత్తులో సమున్నతమైన జ్ఞానపీఠ్ ఆవార్డు శ్రీమద్రామాయణ కల్పవృక్ష మహా కావ్యానికి రావడం, వారిని ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా నియమించడం యీ సంవత్సర కాలంలోనే జరిగాయి. అందులకు వారు యావద్భారతంలోనే గాక, నాలుగుకోట్ల తెలుగువారికి అభివందనీయులు.

మార్గ కవిత నుండి దేశి కవిత దాకా, జటిలమైన దీర్ఘ సమాసరచన నుండి లలితమైన అలతి అలతి పదాలదాకా రచనను మలచి, కావ్యం, నవల, నాటకం, విమర్శ మొ. అనేక ప్రక్రియలలో ఒక విశిష్టస్థానాన్ని, ఒక విస్పష్టమైన ముద్రను సంతరించుకున్న విశ్వనాథ వారు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలచే వ్యక్తి. వారికివే మా అభిందనలు.

శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రి

ఆంధ్ర విశ్వవిద్యాలయం యీ సంవత్సరం దువ్వూరి వెంకట రమణశాస్త్రిగారికి కళాప్రపూర్ణ బిరుదునిచ్చి సత్కరించింది. వెంకట రమణయ్యగారి పేరు వినగానే వెంటనే స్ఫురించేది బాల వ్యాకరణం. రమణీయం పేరుతో వారు చిన్నయసూరి బాల వ్యాకరణానికి అపూర్వమైన రీతిలో సమగ్రమైన సమీక్ష చేశారు. ఈ సమీక్ష

తెలుగు భాషకు అమూల్యమైన అలంకారం. సజీవమైన తెలుగు రచనకు బాలవ్యాకరణ అనసరం ఉందో లేదో స్పష్టంగా చెప్పలేం. కాని బాల వ్యాకరణం సరిగ్గా అర్థం చేసుకోడానికి శాస్త్రిగారి సమీక్షను పరిశీలించక మాత్రం తప్పదు. వ్యాకరణ విషయాలను సులభతరంచేసిన శాస్త్రి గారి కివే మా అభినందనలు.

శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

ధర్మనాచార్య కొండూరి వీరరాఘవాచార్యులుగారిని ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. కవిగా, నాటకకర్తగా, సాహితీ విమర్శకులుగా, శిల్పాగమ శాస్త్రవేత్తగా వారు బహుముఖ ప్రతిభ ప్రాభవాలలో తెలుగుసాహితీ రంగంలో కీర్తి ప్రతిష్టల నార్జించారు. వారి ఆత్మదర్శనం, శిల్పదర్శనం, శిల్ప కళాక్షేత్రాలు, అమరావతీ మొదలైన రచనలు ఆంధ్ర సరస్వతికి అపూర్వమైన అలంకారాలు. శిల్పకళలో వారునిధి. వారిసన్నిధి ఒక సాహిత్యారాధన. సజ్జన సాంగత్యం. నిగర్వి నిరాడంబరులు. వారు వినయశీలురు. విశుద్ధ జీవనులు. వారికివే మా అభినందలు.

మీ అభిమాన రచయిత్రి
వాచస్పతి సారి

అంతస్తులూ - (స్టీరియో)
అంతఃకరణలూ 5.00
మారినకాలం -
మారనిమనుషులు 4.00
జీవని 4.00
స్వీకారం 3.50
కొగితంపూలు 3.00
జ్ఞాననేత్రం 2.50

శ్రీమతి ముప్పాళ్ళ రంగనాయకమ్మగారి

నాప్లేరీలో ఒంకపేజీ 1.50

అరుంధతీ గారి

నేటి ఆనందం
రెండవముద్రణ 5.00

కవిసమ్రాట్: విశ్వనాథ సత్యనారాయణ గారి

విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు 4.00
గంగూలి ప్రేమకథ .. 4.00

ప్రసిద్ధరచయిత్రి
శ్రీమతి ఆరేకపూడి (కోడూరి)
కౌసల్యాదేవి గారి

పెళ్ళిఎవరికి 5.00
తీయనిశాపం 5.00
అనిర్వచనీయం 4.00
కల్పన 4.00
చక్రభ్రమణం 5.00
రూ5.00లకు మించి కొను
వారు ముందుగా డబ్బు M.O
ద్వారా పంపిన పోస్టేజీ ఉచితం
వి.పి. పద్ధతిలేదు

సర్వోదయ పబ్లిషర్స్
విజయవాడ 2 ఫోన్ 4645

మీ అభిమాన రచయిత
వారికిషన్ గారి

చూడొచ్చినకోరికలు 5.00
హృదయకుసుమాలు 5.00
పసిడిమనసులు... 6.00
లోకంపోకడ 5.00
మనసులుమారాయి
గగనకుసుమాలు.... 3.50
ఆంధ్రలో అత్తలు... 3.50
పన్నెటి జిల్లు..... 3.00
సుమంగళి ... 1.50
మల్లెపూలు-మంచిగంధం 5.00
వారికిషన్ట్ నంబూరు సుబ్బారావు
మనసీనయ్య సంసారం 3.00
A.I.R నండూరు వారి హాస్య కథలు

గొల్లపూడి మారుతీరావు గారి

రోమన్ హాలీడే ... 3.50
సుక్రోకర్ గారి రామశాస్త్రి 1.25

శ్రద్ధాంజలి

శత జయంతి ఉత్సవాలు :

భీమవరం తాలూకాలోని కుముదవల్లి వీరేశలింగకవి సమాజ గ్రంథాలయం, కోపల్లెలోని వివేకానంద గ్రంథాలయం వారి సహకారంతో పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అక్టోబరు 1971 లో గ్రంథాలయ భీష్మభూపతిరాజు తిరుపతిరాజు, కాళ్ళకూరి నరసింహం పంతులుగార్ల శత జయంతి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహింప బడ్డాయి.



శ్రీ తిరుపతిరాజు



శ్రీ నరసింహం

ఈ యిరువురు ప్రముఖులు యీ శతాబ్దంలో భీమవరం తాలూకాలో గ్రంథాలయోద్యమ వ్యాప్తికి కృషిచేశారు వీరిలో

ముఖ్యంగా తిరుపతిరాజుగారు గ్రంథాలయ యాత్రలద్వారా, యింకా అనేక కార్యక్రమాలద్వారా అపూర్వమైన రీతిలో చిత్త శుద్ధితో, నిస్వార్థతతో కృషి చేశారు. గ్రంథాలయసేవకే జీవితాన్ని అంకితం చేశారు.

గుర్రం జాషువా :

నవయుగ కవిచక్రవర్తి, కవికోకిల, పద్మభూషణ గుర్రం జాషుగాగారు యిటీవల కీర్తి శేషులయ్యారు. తెలుగు సాహితీ మధురిమను తెలుగునాటి నలుచెరగులా తన కవితా మధువుతో చవిచూపిన సుప్రసిద్ధులు. వారి ఖండ కావ్యాలు, గబ్బిలం, మంటాజ మహాల్ తెలుగు సాహిత్యం ఉన్నంత కాలం నిలచిఉంటాయి. సరస కవితా రచనకు నికషోపలంగా నిలచియింటాయి. తెలుగు పలుకు బడులకు తరగని సంపదగా ఉంటాయి. వారు చెళ్ళపిళ్ళ వెంకటకవిగారిచే స్వర్ణకంకణాన్ని అందుకున్నారు. వారి కీర్తి చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. గత నాలుగు దశాబ్దాలు సాటిలేని మేటి కవిగా ప్రతికారు. జీవితపు చెల్లలు చవిచూచారు. నవయుగకవి చక్రవర్తిలా కవితా సీమను పాలించారు. వారికిదే మా శ్రద్ధాంజలి.

శ్రీ పింగళి లక్ష్మీకాంతం :

ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు 1972 జనవరి తేదీన కన్నుమూశారు. ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో ఆచార్యులుగా పనిజేసి వేలాది శిష్యగణాన్ని, సాహిత్య పిపాసువులను తయారు చేశారు. సాహిత్యశిల్ప సమీక్ష, కుమార వ్యాకరణం, గౌతమ వ్యాసాలు, గౌతమ నిఘంటువు మొదలైనవి వారి రచనలు

అచ్చయిన పుస్తకాలు వారివి చాల తక్కువగానే ఉండవచ్చు. కాని వారి ప్రతి రచన వేలాది చదువరులను ఆకర్షిస్తుంది. ఒక ప్రయోజనాన్ని సాధిస్తుంది. ఆంధ్ర సాహిత్య చరిత్ర రచనా కాలంలో వారు కన్నుమూయడం తెలుగు సాహిత్యానికి తీరని లోటు కాగలదు. వారికివే మా శ్రద్ధాంజలి.

శ్రీ నార్ల చిరంజీవి :

ప్రముఖ అభ్యుదయకవి, కథకుడు, నాటకకర్త నార్ల చిరంజీవిగా 1971 అక్టోబరు 16 తేదీన అమరజీవిగా కన్నుమూశారు. వారి కర్రా చెప్పులు, మర్రిచెట్టు, మల్లెనీడ కథలు పోటీలలో బహుమతుల నందుకున్నాయి. భాగ్యనగర్, పాంధశాల విశేష ఆదరాభిమానాలను అందుకున్నాయి. తెలుగుపూలలో చిరంజీవిగారి కవితా సౌరభం గుభాళిస్తుంది. భౌతికంగా వారు లేకపోయినా మిత్రుల స్మృతి పథంలో, తెలుగు సాహితీ వనంలో వారు చిరంజీవిగానే ఉంటారు.

శాస్త్రీయ సాహిత్యం :

"ఈనాడు శాస్త్రకారునకు ప్రపంచములో 35000 కు పైగా శాస్త్రీయ సాంకేతిక పత్రికలు లభ్యమవుతున్నాయి. వీనిలో 7,50,000 కు పైగా రచయితలు వారి వారి అనుభవములనుగూర్చి ముచ్చటించుచున్నారు. వీటన్నిటికి ఆంగ్లభాష ఒక ద్వారముగా ఉన్నది. ఇప్పటి శాస్త్రీయ సంపద వేగమును గత 250 సంవత్సరముల అభివృద్ధిని బట్టి పరిశీలించిన ఇంకొక 50 సంవత్సరములలో శాస్త్రకారుడు 8 మిలియన్ల శాస్త్రజ్ఞులతో పరిచయము చేసికొనగలడు. 3,50,000 శాస్త్రపరిశోధన పత్రికలు ఆతనికి లభ్యము కాగలవు. ఈ అనంతమైన అపారమైన శాస్త్రజ్ఞానము ఇతరులకు ఎటుల లభ్యము చేయవలయును అనెడి విషయమై ఇప్పుడు ప్రతివారును కృషి చేయవలయును."

—యునెస్కో ఫీచర్

తెలుగు సాహిత్యంలో మేలిముత్యాలు

యద్దనపూడి సులోచనారాణిగారి రచనలు

1131/90	జీవన తరంగాలు	– మొదటి భాగం నవల	7-50
,,	,,	– రెండవ భాగం ,,	7-50
1064/354	మీనా	– మొదటి భాగం ,,	7-50
,,	,,	– రెండవ భాగం ,,	7-50
1066/356	సెక్రటరీ	,,	6-00
1065/355	విజేత	,,	6-00
1062/352	ఆహుతి	,,	6 00
1063/353	నేను రచయిత్రిని గాను	కథలు	5-00
1920/1214	సంయుక్త		5-00
1925/1219	జ్యోతి		5-00
1926/1220	బహుమతి		5-00
1101/391	సులోచనారాణి కథలు రెండు భాగాలు		20-00
	* ఆశల శిఖరాలు	నవల	6-00

ప్రతులకు

నవభారత్ బుక్ హౌస్

ఏలూరు రోడ్, విజయవాడ-2

ఆంధ్ర గ్రంథాలయోద్యమంలో కొన్ని ముఖ్యాంశాలు

1881

గుంటూరులో థియోసాఫికల్ లాడ్జి గ్రంథాలయం స్థాపించ బడింది.

1886

విశాఖపట్నంలో మంథన ఆదినారాయణమూర్తి గారిచే సరస్వతీ గ్రంథాలయ స్థాపన.

1901

హైదరాబాదులో రావిచెట్టు రంగారావు, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు గార్లచే శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానియ స్థాపన.

1914

ప్రథమ ఆంధ్రదేశ గ్రంథ భాండాగారుల మహాసభ నిర్వహణ. ఆంధ్రదేశ గ్రంథ భాండాగార సంఘం (నేటి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం) స్థాపన. మోచర్ల రామచంద్రరావుగారు అధ్యక్షులుగానూ, అయ్యంకి వెంకటరమణయ్య, నాళం కృష్ణరావుగార్లు కార్యదర్శులుగా ఎన్నిక. ఆంధ్రదేశం (తెలంగాణాతో సహా) పౌర గ్రంథాలయాల పట్టిక ప్రచురణ.

1915

గ్రంథాలయ సర్వస్వము త్రైమాస పత్రికగా ప్రారంభం. పిదప మాసపత్రికగా మార్పు.

1920

విజయవాడలో తొలిసారిగా గ్రంథాలయ శిక్షణ తరగతుల ప్రారంభం. దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి కృషివలన తొలి సారిగా 20 వేల రూపాయలు పౌర గ్రంథాలయాలకు ప్రభుత్వం నుండి గ్రాంటు లభ్యం.

1924

యాతగిరి లక్ష్మీవెంకటరమణగారు 'ధర్మగ్రంథాలయ పత్రిక'ను మాసపత్రికగా ప్రారంభం. ఇది 3 సం పాటు నిర్వహణ.

1925

వయోజనవిద్యా ప్రచార కార్యక్రమాన్ని ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం చేపట్టింది.

1926

ఖమ్మంజిల్లా మధిరలో నిజాంరాష్ట్ర ప్రథమాంధ్ర గ్రంథాలయ మహాసభ ఆంధ్రజన కేంద్రసంఘ సమావేశంతో బాటు నిర్వహణ.

1933

విజయవాడలో ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘానికి రజతోత్సవాల నిర్వహణ.

1934

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకాలో అయ్యంకి వెంకట రమణయ్యగారిచే 46 గ్రామాలలో గ్రంథాలయ యాత్రలు నిర్వహణ.

1936

సుప్రసిద్ధ ప్రజాసేవకులు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘానికి అధ్యక్షులుగా ఎన్నిక.

1938

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శిగా పాతూరి నాగభూషణంగారి ఎన్నిక. గ్రంథాలయ సంఘ భవన నిర్మాణానికి స్థిరాస్థి కొనుగోలు.

1939

ఆంధ్రాంగ్ల భాషలలో "ఆంధ్ర గ్రంథాలయము" పేరున ద్వైమాసిక పత్రిక ప్రచురణ. మూడు సంవత్సరాలు నడిచాక యీ పత్రిక నిలిపివేత.

1944

గ్రంథాలయాలకు మంచి పుస్తకాలు సరఫరాచేసే ఉద్దేశంతో గ్రంథాలయ పుస్తకశాల స్థాపన.

1946

పటమట వాస్తవ్యులు కొమ్మా సీతారామయ్యగారి సహకారంతో ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు స్థాపన.

1948

మద్రాసు పౌర గ్రంథాలయాల చట్టం శాసనసభలో ఆమోదం.

1949

ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమానికి కార్యస్థానమైన విజయవాడ (పటమట) లో శ్రీ సర్వోత్తమ భవన నిర్మాణం సమాప్తి.

1950

మద్రాసు పౌర గ్రంథాలయ చట్టం ఏప్రిల్ 1 తేదీ నుంచి అమలులోకి వచ్చింది. జిల్లాలలో లోకల్ లైబ్రరీ అథారిటీలు స్థాపించి జిల్లా కేంద్ర గ్రంథాలయాలు, శాఖా గ్రంథాలయాలు స్థాపించడానికి ప్రయత్నాలు జరిగాయి.

1955

హైదరాబాదు పౌర గ్రంథాలయ శాసనం తెలంగాణా జిల్లాలలో అమలుపరచే నిమిత్తం ఆమోదింపబడింది.

పనిజేస్తున్న గ్రంథపాలకులకు పునశ్చరణ తరగతులను ఖమ్మం జిల్లా మధిరలో, విశాఖజిల్లా జగ్గాపురంలో నిర్వహణ.

పదవ అఖిల భారత గ్రంథాలయ మహాసభలు హైదరాబాదులో నిర్వహణ.

1958

శ్రీ సర్వోత్తమ భవనంపై బాపూజీ మందిర నిర్మాణం సమాప్తి.

1960

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ చట్టం ఆమోదింపబడింది. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతంలోగల రెండు చట్టాలను విలీనం చేసుకున్నది. 20 జిల్లాలలో అమలులోకి వచ్చింది.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులైన గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి నిర్యాణం. కోదాటి నారాయణరావుగారు సంఘాధ్యక్షులుగా ఎన్నిక. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘంగా మార్పు.

1961

గ్రంథాలయాల నిర్వహణ నిమిత్తం ప్రత్యేకంగా పౌర గ్రంథాలయ శాఖ సృష్టింపబడింది.

1964

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి విజయవాడలో భారీ ఎత్తున స్వర్ణోత్సవాలు జరిగాయి. గ్రంథాలయ చట్టంలో తొలి సవరణలు జరిగాయి.

1966

విజయవాడలో సంఘపరంగా ప్రభుత్వం గుర్తింపుతో సర్టిఫికెట్ స్థాయిలో గ్రంథాలయ శిక్షణ తరగతుల నిర్వహణ. ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘ సహకారంతో హైదరాబాదులో ప్రత్యేక గ్రంథాలయాల, సమాచార కేంద్రాల సంఘ సదస్సు నిర్వహణ.

1967

పౌర గ్రంథాలయ శాఖ నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా డైరెక్టరు పదవి సృష్టించి అందు కె రాఘవరెడ్డి గారిని డైరెక్టరుగా నియామకం.

1968

దేశవ్యాప్తంగా జరిగిన గ్రంథాలయ జాతీయ వారోత్సవాలను ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా విజయవంతంగా నిర్వహణ.

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ చట్టానికి రెండవ పర్యాయం సవరణ.

1969

డైరెక్టరుగా కె రాఘవరెడ్డిగారు పదవీ విరమణ జేశారు. ఎం వి రాజగోపాల్‌గారు డైరెక్టరు పదవిని అదనపు బాధ్యతగా స్వీకరణ. వారి తర్వాత జూన్ మాసం నుంచీ అబ్దుల్ మహమూద్ గారు డైరెక్టరుగా పదవీ బాధ్యతలను స్వీకరణ.

తిరుపతిలో భారత గ్రంథాలయ మహాసభల నిర్వహణ.

1970

మహమూద్‌గారు పదవీ విరమణ. కొంతకాలం ఎం వి రాజగోపాల్‌గారు డైరెక్టరుగా అదనపు బాధ్యతలు నిర్వహించాక కె వి వి సుబ్బరాజుగారు డైరెక్టరుగా నియామకం.

1971

పశ్చిమ గోదావరి జిల్లా కుముదవల్లి, కోపల్లెలలో భూపతిరాజు తిరుపతిరాజు, కాళ్ళకూరి నరసింహం పంతులుగార్ల శత జయంతి ఉత్సవాల నిర్వహణ.

1972

గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకటరమణయ్యగారికి పద్మశ్రీ ప్రదానం.

ఇంటిల్లిపాది చదుకొని ఆనందించడానికి

స్వాతి

సచిత్ర మాసపత్రిక

సాలు చందా	రు 12-00
విడి పత్రి	రు 1-00
సంక్రాంతి సంచిక	రు 3-00

వివరములకు

స్వాతి - సచిత్ర మాసపత్రిక

రాంకోటి, హైదరాబాదు-1

ఉద్యోగులు : ఉద్యోగాలు

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ గ్రంథాలయాలు, గ్రంథ పాలకులు, గ్రంథాలయ సంస్థలు, గ్రంథాలయ శిక్షణాలయలు, పుస్తక ప్రచురణకు తోడ్పడు స్వచ్ఛంద సంస్థలు, గ్రంథాలయాల, సమాచార కేంద్రాల ప్రగతి వివరాలు యీ దిగువ యివ్వబడినవి. ఇందు ఉద్యోగులు ఉద్యోగాలకు సంబంధించినంతవరకు 1971 జనవరిలో గల వివరాలు యివ్వబడినవి.

పౌర గ్రంథాలయ శాఖ :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయశాఖ డైరెక్టరు కార్యాలయం, హైదరాబాద్ - 12

డైరెక్టరు : శ్రీ కె వి వి సుబ్బరాజు

ప్రభుత్వ గ్రంథాలయాలు :

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం, అఫ్జల్ గంజ్,
హైదరాబాద్ - 12

గ్రంథపాలకుడు:(ఇన్ చార్జి) శ్రీ దేశ్ ముఖ్ ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం, గుంటూరు-4

గ్రంథపాలకుడు : శ్రీ టి వి రమణయ్య

ప్రాంతీయ గ్రంథాలయం, నిజామాబాదు

గ్రంథపాలకుడు : రామిరెడ్డి

ప్రాంతీయ గ్రంథాలయం, వరంగల్

గ్రంథపాలకుడు : శ్రీ అబ్దుల్ ఖాదర్

ప్రాంతీయ గ్రంథాలయం, తిరుపతి

గ్రంథపాలకుడు : శ్రీ కె యస్ ప్రకాశం

ప్రాంతీయ గ్రంథాలయం, విశాఖపట్నం

గ్రంథపాలకుడు : శ్రీ దేవదాసం

సంచార గ్రంథాలయం, ఏలూరు

గ్రంథపాలకుడు : శ్రీ వై కోటీశ్వరరావు

జవహర్ బాలభవన్, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాదు

గ్రంథపాలకుడు : శ్రీ శ్యామ్‌సుందర్

జిల్లా గ్రంథాలయ సంస్థల గ్రంథాలయాలు :

జిల్లా కేంద్ర గ్రంథాలయం, అనంతపురం

గ్రంథపాలకుడు : శ్రీ ఎం శ్రీహరిరావు

జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఆదిలాబాద్

గ్రంథపాలకుడు : శ్రీ పి సుదర్సన్

జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప

గ్రంథపాలకుడు : శ్రీ జి వెంకటసుబ్బయ్య

జిల్లా కేంద్ర గ్రంథాలయం, కరీంనగరం

గ్రంథపాలకుడు : శ్రీ ఎస్ పాండురంగారెడ్డి

జిల్లా కేంద్ర గ్రంథాలయం, కర్నూలు

గ్రంథపాలకుడు : శ్రీ పి లక్ష్మీరెడ్డి

జిల్లా కేంద్ర గ్రంథాలయం, మచిలీపట్నం

గ్రంథపాలకుడు : కె వి రమణమూర్తి

జిల్లా కేంద్ర గ్రంథాలయం, గుంటూరు
గ్రంథపాలకుడు : శ్రీ యస్ వెంకటరామిరెడ్డి

జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఖమ్మం
గ్రంథపాలకుడు : శ్రీ కె రామారావు

జిల్లా కేంద్ర గ్రంథాలయం, చిత్తూరు
గ్రంథపాలకుడు : శ్రీ సి పురుషోత్తం

జిల్లా కేంద్ర గ్రంథాలయం, కాకినాడ-1 (తూర్పు గోదావరి)
గ్రంథపాలకుడు : శ్రీ వి చంద్రశేఖరరావు

జిల్లా కేంద్ర గ్రంథాలయం, నల్లగొండ
గ్రంథపాలకుడు : శ్రీ కె నాగేశ్వరరావు

జిల్లా కేంద్ర గ్రంథాలయం, నిజామాబాదు
గ్రంథపాలకుడు : శ్రీ ఆర్ సుదర్శన్

జిల్లా కేంద్ర గ్రంథాలయం, నెల్లూరు
గ్రంథపాలకుడు : శ్రీ బి వెంకటేశ్వర్లు

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఏలూరు, (పశ్చిమ గోదావరి)
గ్రంథపాలకుడు : శ్రీ వెలగా వెంకటప్పయ్య

జిల్లా కేంద్ర గ్రంథాలయం, మహబూబ్ నగర్
గ్రంథపాలకుడు : శ్రీ బాలకృష్ణారెడ్డి

జిల్లా కేంద్ర గ్రంథాలయం, సంగారెడ్డి (మెదక్)
గ్రంథపాలకుడు : శ్రీ కె దామోదరరావు

జిల్లా కేంద్ర గ్రంథాలయం, వరంగల్
గ్రంథపాలకుడు : శ్రీ ఇక్బాల్ ముజఫర్ అహమ్మద్

జిల్లా కేంద్ర గ్రంథాలయం, విశాఖపట్నం
గ్రంథపాలకుడు : శ్రీ సి గోవిందరావు

జిల్లా కేంద్ర గ్రంథాలయం, శ్రీకాకుళం

గ్రంథపాలకుడు : శ్రీ సి హెచ్ గోపాలకృష్ణమూర్తి

నగర కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు-39

గ్రంథపాలకుడు : శ్రీ ఎస్ జనార్దనరెడ్డి

జిల్లా కేంద్ర గ్రంథాలయం, పికారాబాద్ (హైదరాబాద్)

గ్రంథపాలకుడు : శ్రీ ఆనందం

గమనిక : జిల్లా కేంద్ర గ్రంథాలయపాలకుడు ఉద్యోగరీత్యా జిల్లా గ్రంథాలయ సంస్థకు కార్యదర్శిగా ఉంటాడు. ఈ సంస్థకు అధ్యక్షులు ఎన్నికద్వారా వస్తారు.

జిల్లా గ్రంథాలయాల సంస్థల అధ్యక్షులు :

అనంతపురం	:	శ్రీ ఎం ఎల్ నరసింహం
ఆదిలాబాద్	:	శ్రీ బి సురేందర్ రావు
కడప	:	శ్రీ ఆర్ రంగనాథం
కరీంనగర్	:	శ్రీ కె విద్యాసాగర్ రావు
కర్నూలు	:	శ్రీ బి సుబ్బారెడ్డి
గుంటూరు	:	శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు
ఖమ్మం	:	శ్రీ హీరాలాల్ మోరియా
చిత్తూరు	:	శ్రీ డి చెంచుకృష్ణారెడ్డి
తూర్పుగోదావరి	:	శ్రీ కె వి కొండలరావు
నల్గొండ	:	శ్రీ జి అప్పయ్య
నిజామాబాదు	:	శ్రీ బి ఎల్ గంగారామ్
నెల్లూరు	:	శ్రీ యస్ హరిశ్చంద్రారెడ్డి
పశ్చిమగోదావరి	:	శ్రీ వి దశరథరామయ్య
మహబూబ్‌నగర్	:	శ్రీ రంగారావు

మెదక్ : శ్రీ గోపాలరెడ్డి
వరంగల్ : శ్రీ వాసుదేవరావు
విశాఖపట్నం : శ్రీ జి ఎ భూపతిరాజు
శ్రీకాకుళం : శ్రీ జి మల్లికార్జునస్వామి
హైదరాబాదు నగరం : శ్రీ దేవులపల్లి రామానుజరావు
హైదరాబాదు జిల్లా : శ్రీ ఎస్ చెన్నారెడ్డి

మరికొన్ని సుప్రసిద్ధ గ్రంథాలయాలు :

సారస్వత నికేతనం, వేటపాలెం, గుంటూరుజిల్లా
గౌతమి గ్రంథాలయం, రాజమండ్రి
శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, హైదరాబాదు
శారదా గ్రంథాలయం, అనకాపల్లి
గౌరీ గ్రంథాలయం, అనకాపల్లి
రాళ్ళబండి సుబ్బారావు ప్రభుత్వ యితిహాస పరిశోధక మండలి
గ్రంథాలయం, రాజమండ్రి
రామమోహన పుస్తక భాండాగారం, విజయవాడ-2
వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం, విజయవాడ-8
భ్రమరాంబ మల్లీశ్వరీ గ్రంథాలయం, విజయవాడ-1
వర్ధమాన సమాజం, నెల్లూరు
ఆంధ్ర గ్రంథాలయం, కర్నూలు
ఆంధ్ర విజ్ఞాన ప్రకాశిక గ్రంథనిలయం, సూర్యాపేట, నల్గొండజిల్లా
విజ్ఞాన నికేతనం, ఖమ్మం
హిందూపథన మందిరం, విశాఖపట్నం
కె ఆర్ వి కె గ్రంథాలయం, కాకినాడ
సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం, పిఠాపురం
పురపాలకసంఘ గ్రంథాలయం, అమలాపురం
శ్రీరామ బాలభక్త పుస్తక భాండాగారం, రాజమండ్రి

శ్రీరామచంద్ర గ్రంథాలయం, పోడూరు
వాసవీ గ్రంథాలయం, జగ్గయ్యపేట
కన్యకాపరమేశ్వరీ గ్రంథాలయం, తెనాలి
రాజరాజనరేంద్ర గ్రంథాలయం, గోవాడ
కో-ఆపరేటివ్ గ్రంథాలయం, రామచంద్రపురం
వీరేశలింగకవి సమాజ గ్రంథాలయం, కుముదపల్లి

గ్రంథాలయ విద్యాలయాలు :

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు
ప్రధానాధ్యాపకులు : శ్రీ కె శివారెడ్డి
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్సు, హైదరాబాదు-4
ప్రధానాధ్యాపకులు : శ్రీ ఆర్ ఎస్ శాస్త్రి
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు-7
కాలేజ్ ఆఫ్ లాంగ్వేజెస్, హైదరాబాదు-1
ప్రధానాధ్యాపకులు : శ్రీ సైఫుద్దీన్
గ్రంథాలయ శిక్షణాలయం, విజయవాడ-6
ప్రధానాధ్యాపకులు : శ్రీ పాతూరి నాగభూషణం
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి
ప్రధానాధ్యాపకులు : శ్రీ కె రాఘవరెడ్డి

గ్రంథాలయ సంఘాలు :

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, విజయవాడ-6
గౌరవ అధ్యక్షులు : శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య
అధ్యక్షులు : శ్రీ కోదాటి నారాయణరావు
కార్యదర్శి : శ్రీ పాతూరి నాగభూషణం

కృష్ణాజిల్లాశాఖ, విజయవాడ-6

అధ్యక్షులు : శ్రీ టి బి గోపేశ్వరరావు

నిజామాబాదు జిల్లా, ఎల్లారెడ్డి

అధ్యక్షులు : శ్రీ ఎ కృష్ణమయ్య

కార్యదర్శి : శ్రీ పి లింగారెడ్డి

గుంటూరు జిల్లా, తెనాలి

అధ్యక్షులు : శ్రీ అడ్డునమల్లి శ్రీనివాసరావు

కార్యదర్శి : శ్రీ గరికపాటి రామారావు

నిర్వాహక కార్యదర్శి : శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త

చిత్తూరు జిల్లాశాఖ, చిత్తూరు

అధ్యక్షులు : డాక్టరు కె వి నాయుడు

కార్యదర్శి : శ్రీ డి చెంచు కృష్ణారెడ్డి

పశ్చిమ గోదావరి జిల్లా, మానవిల్లూరు

అధ్యక్షులు : శ్రీ వేగుంట దశరథరామయ్య

కార్యదర్శి : శ్రీ పెమ్మరాజు బాపిరాజు

తూర్పుగోదావరి జిల్లా

అధ్యక్షులు : శ్రీ కె వి కొండలరావు

కార్యదర్శి : శ్రీ మహీధర జగన్మోహనరావు

నెల్లూరుజిల్లా శాఖ, నెల్లూరు

అధ్యక్షులు : శ్రీ ఎన్ హరిశ్చంద్రారెడ్డి

కార్యదర్శి : శ్రీ కె తిరుపతిరెడ్డి

ఆదిలాబాద్ జిల్లాశాఖ, ఆదిలాబాదు

అధ్యక్షులు : శ్రీ కె వి రమణయ్య

కార్యదర్శి : శ్రీ ఆర్ సత్యనారాయణరావు

విశాఖపట్నం జిల్లా, జగ్గాపురం

అధ్యక్షులు : శ్రీ పుటపండా అప్పలస్వామి

కార్యదర్శి : శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి

ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం, అనంతపూర్

గౌరవాధ్యక్షులు : శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు

అధ్యక్షులు : శ్రీ ఎ గోపీనాథ్

కార్యదర్శి : శ్రీ జె కృష్ణాజీ

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ సంఘం, హైదరాబాదు

అధ్యక్షులు : శ్రీ వెంకటచలం

కార్యదర్శి : శ్రీ ఎం వి భారతి

ఆంధ్రప్రదేశ్ కళాశాలల ఉద్యోగుల సంఘం, విజయవాడ-1

కార్యదర్శి : శ్రీ వి వెంకటేశ్వరరావు

గ్రంథ ప్రచురణచేయు సాహిత్య సంస్థలు :

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవన్, హైదరాబాదు-4

అధ్యక్షులు : డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి

కార్యదర్శి : శ్రీ దేవులపల్లి రామానుజరావు

ఆంధ్ర సాహిత్య పరిషత్తు, కాకినాడ

కార్యదర్శి : శ్రీ దంటు భాస్కరరావు

ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్డు, హైదరాబాదు

అధ్యక్షులు : శ్రీ నూకల నరోత్తమరెడ్డి

కార్యదర్శి : శ్రీ గడియారం రామకృష్ణశర్మ;

ఆంధ్ర రచయితల సంఘం, హైదరాబాదు

అధ్యక్షులు : శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం

కార్యదర్శి : శ్రీ మామిడిపూడి ఆనందం

సాహితీ సమితి, రేపల్లె

సభాపతి : స్వామి శివశంకరస్వామి

కార్యదర్శి : శ్రీ నోరి నరసింహశాస్త్రి

ఆంధ్ర విశ్వసాహితి, సికింద్రాబాద్

అధ్యక్షులు : శ్రీ పోతుకూచి సాంబశివరావు

కార్యదర్శి : శ్రీ కప్పగంతుల మల్లిఖార్జునరావు

తెలుగు భాషాసమితి, హైదరాబాదు-7

అధ్యక్షులు : డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి

కార్యదర్శులు : డాక్టరు డి వి సుబ్బారెడ్డి

శ్రీ మోటూరు సత్యనారాయణ

సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ సమితి, హైదరాబాదు-7

అధ్యక్షులు : డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి

కార్యదర్శి : శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం

సారస్వత జ్యోతి మిత్రమండలి, కరీంనగరం

కార్యదర్శి : శ్రీ బోయినపల్లి వెంకటరామారావు

ఇతర సంస్థలు :

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి, కళాభవన్, హైదరాబాదు-4

అధ్యక్షులు : శ్రీ పసల సూర్యచంద్రరావు

కార్యదర్శి : శ్రీ ఎం ఎస్ ప్రసాదరావు

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమి, కళాభవన్, హైదరాబాదు

అధ్యక్షులు : శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి

కార్యదర్శి : శ్రీ ఎల్ ఎన్ గుప్త

ఆంధ్రప్రదేశ్ సైన్సు అకాడమి, హైదరాబాదు-7

అధ్యక్షులు : డాక్టరు కె ఎల్ రావు

కార్యదర్శి : డాక్టరు సక్సేనా

శాస్త్రవిజ్ఞానము, చరిత్ర తెలుగు-ఉర్దూ అకాడమీ, విద్యానగర్, హైదరాబాదు-7

అధ్యక్షులు : ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య

కార్యదర్శి : శ్రీ ఖండవల్లి బాలేందుశేఖరం

ఆంధ్రప్రదేశ్ పంచాయత్ రాజ్ పరిషత్, హైదర్‌గూడ, హైదరాబాదు

అధ్యక్షులు : శ్రీ అల్లూరి బాపినీడు

ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు, విజయవాడ-6

అధ్యక్షులు : శ్రీ నాగినేని వెంకయ్య

కార్యదర్శి : శ్రీ పాతూరి నాగభూషణం

అఖిల భారత సంస్థలు :

సాహిత్య అకాడమీ, రవీంద్ర భవన్, న్యూఢిల్లీ

అధ్యక్షులు : డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్

నేషనల్ బుక్ ట్రస్టు, న్యూఢిల్లీ-13

అధ్యక్షులు : డాక్టర్ బి వి కేస్కర్

దక్షిణ భాషాపుస్తక సంస్థ, మద్రాసు-10

అధ్యక్షులు : శ్రీ సుందర వడివేలు

గ్రంథాలయ సమాచారం

పౌరగ్రంథాలయాలు : సమాచార కేంద్రాలు (మార్చి 1971 వరకు)

సంఖ్య	గ్రంథాలయ వివరాలు	మొత్తం
1	ప్రభుత్వ గ్రంథాలయాలు	7
2	జిల్లా గ్రంథాలయ సంస్థల ఆధ్వర్యంలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయాలు	20
3	నగర గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గల నగర కేంద్ర గ్రంథాలయం	1
4	జిల్లా, నగర గ్రంథాలయ సంస్థల ఆధ్వర్యంలో గల శాఖా గ్రంథాలయాలు	552
5	జిల్లా గ్రంథాలయ సంస్థల ఆధ్వర్యంలో గల పుస్తక పంపిణీ కేంద్రాలు	504
6	ప్రయివేటు యాజమాన్యంలో ప్రభుత్వం నుండి సహాయం పొందు గ్రంథాలయాలు	1850
7	ప్రయివేటు యాజమాన్యంలో ప్రభుత్వం నుండి సహాయంపొందని గ్రంథాలయాలు (సుమారు)	4000
8	జవహర్ బాలభవన్	1
9	రాష్ట్ర సమాచార కేంద్రాలు	2
10	జిల్లా సమాచార కేంద్రాలు	19
11	సమితి సమాచార కేంద్రాలు	321

జిల్లా గ్రంథాలయ సంస్థల అధీనంలోగల గ్రంథాలయాలు
(మార్చి 1971 వరకు)

సంఖ్య	జిల్లా	కేంద్ర గ్రంథాలయాలు	శాఖా గ్రంథాలయాలు	పుస్తక పంపిణీ కేంద్రాలు	మొత్తం
1	అసంతపురం	1	26	—	27
2	అదిలాబాదు	1	13	19	33
3	కడప	1	28	54	83
4	కరీంనగర్	1	11	24	36
5	కర్నూలు	1	29	16	46
6	కృష్ణా	1	87	9	97
7	గుంటూరు	1	66	61	128
8	ఖమ్మం	1	10	14	25
9	చిత్తూరు	1	23	25	48
10	తూర్పుగోదావరి	1	55	45	101
11	నల్గొండ	1	9	12	22
12	నిజామాబాదు	1	16	—	17
13	నెల్లూరు	1	22	17	40
14	పశ్చిమగోదావరి	1	27	100	128
15	మహబూబ్‌నగర్	1	9	13	23
16	మెదక్	1	10	—	11
17	వరంగల్	1	11	20	32
18	విశాఖపట్నం	1	40	50	91
19	శ్రీకాకుళం	1	16	—	17
20	హైదరాబాదుజిల్లా	1	19	25	45
21	హైదరాబాదునగరం	1	27	—	28
	మొత్తం :	21	552	504	1077

జిల్లాలవారీగా సమాచార పౌరసంబంధాల, యాత్రాశాఖ ఆధీనంలోగల సమాచార కేంద్రాలు

సంఖ్య	జిల్లా	రాష్ట్ర సమాచార కేంద్రం	జిల్లా సమాచార కేంద్రం	సమితి సమాచార కేంద్రాలు	మొత్తం
1	అనంతపురం		1	16	17
2	ఆదిలాబాదు		1	11	12
3	కడప		1	12	13
4	కరీంనగర్		1	14	15
5	కర్నూలు		1	17	18
6	కృష్ణా	1	1	17	19
7	గుంటూరు		1	25	26
8	ఖమ్మం		1	13	14
9	చిత్తూరు		1	19	20
10	తూర్పుగోదావరి		1	20	21
11	నల్లగొండ		1	15	16
12	నిజామాబాదు		1	19	20
13	నెల్లూరు		1	21	22
14	పశ్చిమ గోదావరి		1	16	17
15	మహబూబ్ నగర్		1	16	17
16	మెదక్		1	10	11
17	వరంగల్		1	14	15
18	విశాఖపట్టణం		1	24	25
19	శ్రీకాకుళం		1	24	25
20	హైదరాబాద్	1	1	8	10
	మొత్తం:	2	20	331	353

ప్రభుత్వ, గ్రంథాలయ సంస్థలలో పనిచేయు సిబ్బంది
(మార్చి 1971 వరకు)

సంఖ్య		డిప్లమా లేదా డిగ్రీకలవారు	సర్టిఫికెట్ కలవారు	మొత్తం
1	అనంతపురం	3	19	23
2	ఆదిలాబాదు	1	6	7
3	కడప	2	17	19
4	కరీంనగర్	1	9	10
5	కర్నూలు	1	23	24
6	కృష్ణా	5	52	57
7	గుంటూరు	13	42	55
8	ఖమ్మం	1	3	4
9	చిత్తూరు	7	16	23
10	తూర్పుగోదావరి	5	25	30
11	నల్లగొండ	2	7	9
12	నిజామాబాదు	3	12	15
13	నెల్లూరు	3	16	19
14	పశ్చిమగోదావరి	7	19	26
15	మహబూబ్ నగర్	1	3	4
16	మెదక్	1	8	9
17	వరంగల్	3	6	9
18	విశాఖపట్నం	10	33	43
19	శ్రీకాకుళం	1	4	5
20	హైదరాబాద్ నగరం	25	37	62
21	హైదరాబాద్ జిల్లా	1	5	6
	మొత్తం :	96	362	458

జిల్లాలవారీగా సహాయక గ్రంథాలయాలు, వాటి కివ్వబడిన ప్రభుత్వ విరాళం (1970-1971)

గ్రంథాలయాల సంఖ్య	జిల్లా	గ్రాంటు చేయబడిన సంఖ్య	మొత్తం రు
1	అనంతపురం	25	2,805
2	ఆదిలాబాదు	26	1,835
3	కడప	59	4,350
4	కరీంనగర్	38	5,905
5	కర్నూలు	72	6,790
6	కృష్ణా	244	28,310
7	గుంటూరు	58	9,200
8	ఖమ్మం	75	8,815
9	చిత్తూరు	60	6,040
10	తూర్పు గోదావరి	149	17,060
11	నల్లగొండ	34	6,185
12	నిజామాబాదు	20	1,920
13	నెల్లూరు	42	4,490
14	పశ్చిమగోదావరి	133	14,115
15	మహబూబ్ నగర్	21	6,170
16	మెదక్	18	2,730
17	వరంగల్	22	4,075
18	విశాఖపట్నం	20	3,775
19	శ్రీకాకుళం	7	1,025
20	హైదరాబాద్ నగరం	71	24,855
21	హైదరాబాద్ జిల్లా	16	1,150
	మొత్తం	1206	1,63,410

జిల్లాలవారీగా 1969-70 లో వసూలయిన గ్రంథాలయ సెస్సు 1970-71లో ప్రభుత్వం యిచ్చిన విరాళం

సంఖ్య	జిల్లా	గ్రంథాలయ సెస్సు (లక్షలలో)	ప్రభుత్వ విరాళం (లక్షలలో)	మొత్తం (లక్షలలో)
1	అనంతపురం	0.66	0.66	1.32
2	ఆదిలాబాదు	0.19	0.01	0.20
3	కడప	0.49	0 49	0.98
4	కరీంనగర్	0.11	—	0.11
3	కర్నూలు	0.73	0.73	1.46
6	కృష్ణా	2.13	2.13	4.26
7	గుంటూరు	1.16	1,16	2.32
8	ఖమ్మం	0.29	0.14	0.43
9	చిత్తూరు	0.78	0.78	1.56
10	తూర్పు గోదావరి	1.5i	1.56	3 12
11	నల్గొండ	0.12	—	0.12
12	నిజామాబాదు	0.72	0.72	1.44
13	నెల్లూరు	0.78	0 78	1.56
14	పశ్చిమగోదావరి	1.11	1.11	2.22
15	మహబూబ్ నగర్	0.28	0.12	0.40
16	మెదక్	0.09	—	0.09
17	వరంగల్	0.26	0.26	0.52
18	విశాఖపట్నం	1.59	1.59	3.18
19	శ్రీకాకుళం	0.28	0.28	0.56
20	హైదరాబాద్ జిల్లా	0.11	—	0.11
21	హైదరాబాద్ నగరం	4.83	4.83	9.6i
	మొత్తం :	18.27	17,34	35.61

గ్రంథాలయాభివృద్ధికి యివ్వబడిన ప్రత్యేక గ్రాంట్లు

సంఖ్య	జిల్లా గ్రంథాలయ సంస్థ	మొత్తం
1	ఆదిలాబాదు	రు. 59,000
2	కరీంనగర్	58,000
3	ఖమ్మం	60,000
4	మహబూబ్ నగర్	60,000
5	మెదక్	55,000
6	నల్గొండ	60,000
7	నిజామాబాద్	11,000
8	వరంగల్	14,000
9	హైదరాబాద్ జిల్లా	65 000
	మొత్తం రు.	4,42,000

పైలట్ ప్రాజెక్టుక్రింద స్థాపించిన గ్రంథాలయాల నిర్వహణకు గ్రాంట్లు

10	కడప	25 000
11	హైదరాబాద్ జిల్లా	25,000
	మొత్తం రు.	50,000

మూడవ పంచవర్ష ప్రణాళిక క్రింద స్థాపించబడిన గ్రంథాలయాల నిర్వహణకు గ్రాంట్లు

12	అనంతపూర్	1,500
13	ఆదిలాబాద్	6,000

14	కడప	12,000
15	చిత్తూరు	20,400
16	నల్గొండ	5,000
17	నెల్లూరు	10,000
18	మహబూబ్ నగర్	5,000
19	మెదక్	1,600
20	శ్రీకాకుళం	16,500
21	హైదరాబాద్ జిల్లా	12,000
	మొత్తం రు.	90,000

మెదక్ జిల్లాలో సిద్ధిపేట, జోగిపేటలలో శాఖా గ్రంథాలయ భవనాల నిర్మాణానికి ఒక్కొక్కదానికి రూ. 10,000

ప్రణాళికా వ్యయంక్రింద నూతనశాఖా గ్రంథాలయాలు స్థాపించడానికి గ్రాంట్లు.

1	విశాఖపట్నం	రు. 4,000
2	గుంటూరు	4,000
3	కర్నూలు	3,000
4	చిత్తూరు	3,000
5	వరంగల్	3,000
6	నిజామాబాద్	3,000
	మొత్తం రు.	20,000

1969-70 లో స్థాపించబడిన గ్రంథాలయాల అభివృద్ధికి గ్రాంట్లు

1	కడప	రు.	6,000
2	అనంతపూర్		3,000
3	మెదక్		6,000
4	అదిలాబాద్		3,000
	మొత్తం రు.		18,000

ప్రస్తుతంగల శాఖా గ్రంథాలయాల అభివృద్ధికి గ్రాంట్లు

1	శ్రీకాకుళం	రు.	15,000
2	నెల్లూరు		15,000
3	అనంతపూర్		1,000
4	చిత్తూరు		1,000
5	హైదరాబాద్ జిల్లా		2,500
6	మహబూబ్ నగర్		2,500
	మొత్తం రు.		10,000

జిల్లాలవారీగా జనాభా, విద్యావంతులు - 1971

సంఖ్య	జిల్లా	జనాభా (లక్షలలో)	విద్యా శాతము
1	ఆంధ్రప్రదేశ్	433.94	24.56
2	అనంతపురం	21.15	23.68
3	ఆదిలాబాదు	12.85	14.14
4	ఒంగోలు	19.16	23.55
5	కడప	15.75	24.90
6	కరీంనగర్	19.56	15.34
7	కర్నూలు	19.80	23.80
8	కృష్ణా	24.86	34.94
9	గుంటూరు	28.39	30.38
10	ఖమ్మం	13.69	18.45
11	చిత్తూరు	22.81	25.31
12	తూర్పుగోదావరి	30.77	31.02
13	నల్గొండ	18.08	17.02
14	నిజామాబాదు	13.13	17.08
15	నెల్లూరు	16.08	26.44
16	పశ్చిమ గోదావరి	23.64	34.94
17	మహబూబ్ నగర్	19.29	15.56
18	మెదక్	14.60	16.11
19	వరంగల్	18.60	18.31
20	విశాఖపట్నం	27.90	31.13
21	శ్రీకాకుళం	25.86	18.37
22	హైదరాబాద్	27.87	39.91

మన దేశంలో భాషలవారీగా అచ్చయిన పుస్తకాలు

	భాష	1968-69	1969-70	1970-71
1	అస్సామీ	510	271	304
2	ఇంగ్లీషు	6,332	7,170	6,210
3	ఉర్దూ	480	393	255
4	ఒరియా	578	259	205
5	కన్నడం	1,060	947	1,170
6	కాశ్మీర్	7	—	—
7	గుజరాతీ	1,217	1,165	829
8	పంజాబీ	465	393	402
9	బెంగాలీ	1,654	1,372	1,361
10	మలయాళం	899	1,001	953
11	మరాఠీ	1,326	1,440	1,552
12	తమిళం	958	841	944
13	తెలుగు	1,109	1,003	1253
14	సంస్కృతం	261	164	205
15	సింధి	29	—	—
16	హిందీ	40,053	2,864	2,642
17	ఇతర భాషలు	21	20	20
	మొత్తం	20,978	19,303	18,305

కలకత్తాలోని నేషనల్ లైబ్రరీకి డెలీవరి ఆఫ్ బుక్స్ చట్టం క్రింద చేరిన పుస్తకాలు పైసమాచారానికి ఆధారం.)

శ్రీ కె. హేమాంబరధరరావు

సమర్పించు

కినిమా

(ఆధునిక సినిమా పక్షి పత్రిక)

46, III మెయిన్‌రోడ్, సి ఐ టి నగర్, మద్రాసు - 35

తొలి సంచిక రిపబ్లిక్ డే ప్రత్యేక సంచికగా జనవరి 26 అవతరణ

1/2 డెమ్మీ 16 పేజీలు 50 పై

ఇందులో

శ్రీ బి యస్ రెడ్డి * శ్రీ కె ప్రత్యగాత్మ * శ్రీ తాతినేని రామారావు * శ్రీ శ్రీ * జయలలితగార్ల వ్యాసాలు * శ్రీ టి ప్రకాశరావుతో ఇంటర్వ్యూ * నిర్మాణంలోనున్న చిత్రాలనుండి పెక్కు స్టిల్స్ * కినిమా పదావళి పజిల్ రూ 116/- బహుమతి (ప్రవేశ రుసుం లేదు) — ప్రత్యేక ఆకర్షణతో.

రాష్ట్రాలవారీగా అచ్చయిన పుస్తకాలు

సంఖ్య	రాష్ట్రం	1968-69	1969-70	1970-71
1	అండమాన్ నికోబార్	2	3	3
2	ఆంధ్రప్రదేశ్	1,125	1,108	1,328
3	అస్సాం	588	330	368
